
31-12-71
50పైసలు





విక్స్ వేపొరబ్ జలుబు భారాన్ని వెంటనే తొలగిస్తుంది ముక్కుదిబ్బడ పోగొడుతుంది. తేలిగ్గా ఊపిరి తీసుకోనిస్తుంది. పాపహాయిగా, చక్కగా నిద్రపోతుంది.

విక్స్ వేపొరబ్ ప్రత్యేకత ఏమిటంటే జలుబు బాధలు తీర్చ డానికి అది రెండు విధాల పనిచేస్తుంది.

1 

బయట-చర్మం మీద

2 

లోపల-ఊపిరి ద్వారా

1. బయట-చర్మం మీద: విక్స్ వేపొరబ్ వెచ్చదనం జలుబు వల్ల కలిగే వంటి నొప్పుల్ని తగ్గిస్తుంది.
2. లోపల-ఊపిరి ద్వారా: విక్స్ వేపొరబ్ మందు ఆవిరిగా మారుతుంది. ఊపిరి పీల్చినప్పుడల్లా మందు ఆవిరి వంట్లో ప్రవేశించి, ముక్కుదను పోగొడుతుంది. గొంతు నొప్పిని, ల్లో బరువుని తగ్గిస్తుంది. ఈ విధంగా మీ భారాన్ని మాయం చేస్తుంది.

ప్రత్యేక గమనిక: సత్వరం. మంచి ఫలితం కోసం, తగినంత విక్స్ వేపొరబ్ రాయండి....అంటే స్టాండర్డ్ సైజ్ (19 గ్రా. సీసా) పిల్లలకు 7, 8 సార్లు వస్తుంది. పెద్దలకు 3, 4 సార్లు.



బాగా గుణం కనబడ్డానికి ముక్కు మీద, గొంతు దగ్గర విక్స్ వేపొరబ్ రాయండి. గుండెమీద, వీపు మీద విక్స్ వేపొరబ్ బాగా రుద్దండి. జలుబు భారం పూర్తిగా తీరేవరకు విక్స్ వేపొరబ్ వాడండి.



12. గ్రాముల పెద్ద డబ్బా

రిచర్డ్‌సన్ హిందుస్థాన్ వారి ఉత్పత్తి

వేపొరబ్-జలుబుబాధలకి ఆధునిక ఔషధం




సంక్రాంతి వస్తుంది!
చక్కని చీరలు ఇస్తుంది!
అందమైన పట్టుచీరలను ధరించి,
ఆనందించండి. అనేక రంగులు...
సొగసైన శరీరానికి
ఆకర్షణీయమైన రకములు.
సంక్రాంతి పండుగ
ఉత్సాహమునకు నేడే కొనండి.
హేండ్‌లూం హౌస్
9, రత్తన్ బజార్
మద్రాసు-3
FDSHH-1721TE

ఉత్తరాలు

[పాఠకులు, రచయితలు (త్రు) అందరికి, మా క్రిస్మస్ శుభాకాంక్షలు సం||]

దీపావళి కథలబాలట్ పోటీలో మొదటి బహుమతి పొందిన హాస్యరచయిత శ్రీ కటారి రాఘవరావుగారు పంపిన ఫోటో, ఉత్తరాలని ఈ క్రింద వేస్తున్నాము.

—సం||



శ్రీ కటారి రాఘవరావు

'జననం: 9—9—1944. స్వస్థలం: ఒంగోలు జిల్లాలోని పరుచూరు గ్రామం. విద్యాభ్యాసం: గుంటూరులోని ఏ.సి.కాలేజీ, హిందూకాలేజీలలో. ఆంధ్రా యూనివర్శిటీ నుండి బి.ఏ. డిగ్రీ పొందాను. చిన్నప్పటి నుండీ సాహిత్యమంటే మక్కువ యెక్కువ. నన్ను కదిలించిన ఏ పుస్తకాన్ని చదివినా నేనూ అలాగే వ్రాయగలనేమోనన్న భావంతో తదనుగుణంగా ప్రయత్నం చేసేవాణ్ణి. మనస్సుకు దృఢంగా హత్తుకపోయిన ఏ సాహిత్య ప్రక్రియనైనా నేనొక్కడినే చదివి పూరుకోవటం కాదు, మరికొంతమంది చేతనయినా చదివించనిదే నాకు సంతృప్తి కలగదు. తీరిక దొరికినప్పుడు మనస్సు నిర్మలంగా వున్నప్పుడు యేవో కొన్ని కథలు, నాటికలు, వ్యాసాలు వ్రాస్తూ వుంటాను. స్కూళ్ళలోను, కాలేజీల్లోను జరుపబడిన వక్తృత్వ, వ్యాసకథారచనల పోటీలలో పాల్గొని బహుమతుల నెన్నిటినో పొందగలిగాను. కొన్ని నాటకాలలో పాత్రపోషణగావించి నటుడిగా గుర్తింపబడ్డాను. వ్రాసే ఏ సాహిత్యం ప్రక్రియలోనైనా, ఇతివృత్తం వాస్తవానికి అతి దగ్గరగా వుండాలనే నా ప్రయత్నం. నన్నెప్పుడూ యేదో ఒకటి వ్రాయమని, యేదో ఒకటి వ్రాసేదాకా పూరుకోని పూజ్య శ్రీ బృందావనం రంగాచార్యులగారిని నేనెప్పుడూ మరచిపోను. ప్రస్తుతం నేను శ్రీకాకుళం జిల్లాలోని పార్వతీపురంలో జూనియర్ కో—ఆపరేటివ్ ఇన్స్పెక్టరు (ఆడిటరు)గా పనిచేస్తున్నాను. వివాహమయినది. ఒక అబ్బాయి. పేరు సుధాకర్.'

కథలు

17—12—71 పత్రికలోని 'ఆమెకథ' బాగుంది. ఈ కథ రచయిత, ఈ కథ బొమ్మగీసిన వారు రామారావ్ ఒక్కరేనా?

కుమారి అల్లం లక్ష్మీకాంతం, భారతి (శ్రీకాకుళం)

*కారు—సం.

* * *


విహారి శాలివాహన రచించిన 'షేమ్' కథ బాగుంది. ఉన్నత ఆశయాల శిఖరాల నధిరోహించడానికి తొలి మెట్టు కాలేజి. మనలో పేరుకుపోయిన ఈర్ష్యా ద్వేషాలు, కొన్ని జాతులపై విముఖత మొదలైన దుర్గుణాలను రూపుమాపి నిష్కల్మష హృదయులం కాబడే ఈ టైమ్‌లో తోటి విద్యార్థులను హేళన చేయడం, అమాయకుల నిండు జీవితాలను బలితీసుకోవడం వంటి అత్యాచారాలు నేటి కళాశాల విద్యార్థులలో అధికమైనాయి.

రోషన్‌గారి 'క్రీమ్‌బిస్కట్ బాస్' క్రీమ్‌బిస్కట్ తిన్నంత స్వీట్‌గా ఉంది.

కొటగిరి భారతి (చింతలపూడి)

సీరియల్

పిల్లలతో ప్రేమయాత్ర సీరియల్, రచయిత్రి తన మనోభావాలను, తన అభిప్రాయాలను కళ్యాణిపై పెట్టి చిత్రీకరించారా, అని అనిపిస్తుంది! నాస్తికత్వానికి, ఆస్తికత్వానికి మధ్య కళ్యాణి మనసు వూగిసలాడే సమయంలో ఆమెకి సీతారాముడు, ఆత్మ


సత్యచిత్ర సమర్పించు
50
వ రోజు
తాసిల్దారుగారి అమ్మాయి
స్క్రీన్‌ప్లే - దర్శకత్వం
కె.ఎస్.ప్రకాశరావు
నిర్మాతలు:
సత్యనారాయణ,
సూర్యనారాయణ
సౌత్ డిస్ట్రిబ్యూటర్స్
లక్ష్మీ కంబైన్స్
లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

సానికి, తన వునికి తెలిపిన వాక్యాలు స్మరణకు రావడం ముదావహం.

కుమారి: దారా లక్ష్మీకామాక్షి, శ్రీ దారా సోమరాజు. (విజయనగరం)

ము ఖ చి త్ర ం

17—12—71 నాటి ఆంధ్రసచిత్రవార పత్రిక ముఖచిత్రం వాణిశ్రీ చాలా బాగుంది. వాణిశ్రీ ఫొటో ఎప్పుడు యింత బాగా రాలేదు.

రాచకొండరాజేశ్వరి, రాజమణి, (జగిత్యాల)

ఉ త్త రా లు

అ మ ర్ సో నా ర్ బం గ్లా దే శ్

అమర్ సోనార్ బంగ్లాదేశ్!...
సర్వస్వతంత్ర బంగ్లాదేశ్!.....
అమేయవీర్యపరాక్రమశక్తీ!.....
అభినుతినందుము బంగ్లాదేశ్!!..

ప్రతారకుల తలపొగరణగించి
ప్రతాపించి విజయం సాధించి
ప్రజాపాలనకు నాందిని పలికే
ప్రతిపత్తిని సాధించిన సమయంలో...

అభినందనలివే బంగ్లాదేశ్!
అమర్ సోనార్ బంగ్లాదేశ్!!

ఢాకా ముఖ్యపట్టణమ్మునా
ఢక్కా ప్రమోగించిన తరుణంలో....
డంబము పలికిన నియంత యాహ్యా
డింబమునకు లొంగిన సమయంలో...

ఓటమి నెరుగని పోటరులైన
భారత వీరుల రక్షణలో.......

ప్రజా హృదయాల ప్రతినిధిగా
సజావుగా నెలసిన దేశముగా

అభినుతినందుము బంగ్లాదేశ్!
సర్వస్వతంత్ర బంగ్లాదేశ్!.....
అమర్ సోనార్ బంగ్లాదేశ్!!...

—వి. సంపత్కుమారాచార్య

'ఉత్తరాలు' శీర్షికకి రాసే వారికి మనవి

* ఉత్తరాలు సంపాదకుడు, ఆంధ్రసచిత్ర వార పత్రికకే పంపాలి., వ్యక్తుల పేర్లు రాయరాదు.
* ఉత్తరాలు సిరాతో కాగితానికి ఒక వయిపునే రాసి పంపాలి.
* ఉత్తరాలు రాసేవారి పూర్తిపేరు (ర్లు), చిరునామా (లు) ఉండాలి.
* ఉత్తరాలు పూర్తిగా తెలుగు లిపిలోనే ఉండాలి.
* సుదీర్ఘమయిన ఉత్తరాలు రాయ వద్దని కూడా రాసేవారికి మనవి చేసుకుంటున్నాము.

——సంపాదకుడు

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు:
'దేశోద్ధారక' కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం: 31-12-'71
శ్రీ విరోధికృన్నామ సం॥ పుష్య శుద్ధ పూర్ణిమా

సంపుటము: 65 సంచిక: 19

స్థాపితము:
1908

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
1, తంబుచెట్టి వీధి, మద్రాసు-1

విడి ప్రతి వెల 50 పైసలు

పోస్టు ద్వారా

సంవత్సర చందా	31.20
6 మాసముల చందా	15.60
3 మాసముల చందా	7.80

విషయానుక్రమణిక

ముఖచిత్రం: 'క్రీస్తు జననం'
చిత్రకారుడు: శ్రీ గెని శెట్టి


జోహార్లు
యుద్ధంలో వీరమరణం పొందిన సైనికులకు స్మారక చిహ్నం
దిక్కుతెలియని పాకిస్తాన్
ప్రాణం మీదికి వచ్చే యుద్ధం
భారత్‌తో గౌరవనీయమైన శాంతి పరిష్కారం
పాకిస్తాన్
పాకిస్తాన్‌ని బలపర్చడం నీ తప్పు!
నిక్సన్
మనిషిలో మనసు
యుద్ధాన్ని బాగా ఉపయోగించు కుందామను కున్నాను!
భారత్-పాక్ యుద్ధం పరిసమాప్తం
GOM

రాజధాని కబుర్లు

నిర్ణయాల అమలులో పెరిగిపోతున్న జాప్యం

కౌ

బంగ్లాదేశం ఉద్యమం, పాకిస్తాన్ దాడి వీటి మూలంగా కొన్ని మాసాలుగా దేశమంతా అట్టుడికినట్టు ఉడికిపోతున్నది. డిశంబరు 3న పాకిస్తాన్ మన పశ్చిమ సరిహద్దున కల పట్టణాలపై వైమానిక దాడులు చేసింది. ఆ రోజున ప్రధాని, రక్షణ మంత్రి, ఆర్థికమంత్రి అందరూ ఢిల్లీకి వందల వేల మైళ్ల దూరంలో ఉన్నటువంటి వారంతా ఆ రాత్రికే జాతీయ రాజధానికి చేరి తీసుకోవలసిన నిర్ణయాలు తీసుకొని శత్రు దాడిని తిప్పికొట్టడానికి సర్వసన్నాహాలు చేశారు.

అత్యవసర పరిస్థితిలో జాగు

ఇవన్నీ దేశంలో సాధ్యాలై సంభవాలై పోయాయి కాని మన రాష్ట్రప్రభుత్వం రాష్ట్ర స్థాయిన రక్షణ సమితి నియామకం పూర్తి చేసేవరకు పది రోజులు జరిగిపోయి యుద్ధం పరిసమాప్తి చెందే స్థితికి వచ్చింది. యుద్ధ భూమికి దూరాన నున్న ఆంధ్రప్రదేశ్‌లో అనధికారుల రక్షణ సమితి స్థాపనలో జాగు జరిగినంత మాత్రాన యుద్ధ ప్రయత్నానికి కలిగే హాని లోటు ఏమీ ఉండదు నిజమే కాని అత్యవసర స్థితిలో జరుగవలసిన పనులు కూడా ఇంత జాగుతోను అవుదాసీన్యంతోను జరిగితే, సాధారణ పరిస్థితిలో జరుగవలసినవి ఎలా జరుగుతాయో ఊహించవచ్చును. ఈ జాప్యం, నిష్కర్మణత్వం, ప్రభుత్వపు నిష్కామ వైఖరికి సూచీ కావచ్చును కాని ప్రభుత్వపు బాధ్యతాజ్ఞానాన్ని మాత్రం సూచించదు.

అసలు ప్రభుత్వంలో ఇటీవల నిర్ణయాలను వాయిదా వేసే అలవాటు మనస్తత్వం ప్రగాఢమైపోతున్నది. ముల్కీసమస్యనే తీసుకొండి. అప్పటి ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిగారు ఆంధ్ర ఉన్నత న్యాయస్థానం తీర్పును అమలు చేయాలనే ప్రభుత్వం నిర్ణయించిందని రాష్ట్ర శాసనసభలో ప్రకటించి ఇప్పటికి ఏడాది కావస్తున్నది. ఈ నిర్ణయాన్ని నరసింహారావుగారు పునరుద్ఘాటించారు. ఈయన ముఖ్యమంత్రి బాధ్యత స్వీకరించిన వెంటనే ఈ నిర్ణయానికి కార్యరూపం ఇవ్వడం జరుగుతుందని అందరూ ఆశించారు. కాని ఎందుచేతనో ఆలస్యమైంది. ఇంతలో కేసు సుప్రీమ్ కోర్టుకు పోయింది. వారు కొంతకాలం స్టే ఇచ్చి తరువాత హైకోర్టు తీర్పు అమలు జరగడంలో తామప్పుడే జోక్యం చేసుకోవలసిన స్థితి కలగలేదన్నారు. అప్పటికైనా రాష్ట్రప్రభుత్వం తమ నిర్ణయాన్ని అమలు జరుపుతారనుకుంటే ఆంధ్రప్రదేశ్ హైకోర్టువారే మళ్లీ ఐదుగురు జడ్జీలు కల బెంచి అదివరకు ముగ్గురు జడ్జీల బెంచి ఇచ్చిన తీర్పును పునఃపరిశీలన చేస్తుందని నిర్ణయించారు. ఈ పునఃపరిశీలన ప్రభుత్వం తీసుకోవలసిన చర్యకు ఏమాత్రం ఆటంకం కాదు కాని ఏ చర్య తీసుకోనకుండా ఉండడానికి ఇది కారణభూతమైంది. ఒకవేళ ఐదుగురు జడ్జీల తీర్పు అదివరకు ముగ్గురు జడ్జీలు ఇచ్చిన తీర్పుకు భిన్నంగా ఉంటే, అప్పుడు దాన్ని పాటించక ప్రభుత్వానికి తప్పదు. కాని ప్రజలకు శాసనసభ్యులకు ఇచ్చిన హామీని ప్రభుత్వం పాటించిందన్న మాట ప్రభుత్వానికి దక్కేది. ఇప్పుడు హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోతే, తెలంగాణా ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లక తప్పదు. తెలంగాణా అదనపు నిధుల విషయం కూడా ఇంతవరకు స్థిరమైన నిర్ణయం జరగలేదు. రాజకీయ రంగంలో చూస్తే, ప్రదేశ్ కాంగ్రెసు ఎడ్‌హాక్ కమిటీ ఏర్పాటు విషయంలో కూడా జాప్యం అనిశ్చిత స్థితి కొనసాగుతున్నది. ఏ సమస్యనైనా సరుగా ఎదుర్కొని పరిష్కరించడానికి పూనుకునే సంకల్ప బలం ఈ ప్రభుత్వానికి అసలు ఉన్నదా అని రాను రాను అనుమానం ప్రజల్లో కలుగుతున్నది. మంత్రివర్గంలో ఉన్న వారంతా మంచివారు, యోగ్యులు కాని ఈ ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోదు అని అనుకోవలసి వస్తున్నది.

ఆహార పరిస్థితి — ప్రభుత్వవిధానం

ఆహార పరిస్థితి విషయంలో కూడా ప్రభుత్వ విధానం సత్వర ఫలితాల నిచ్చేట్టుగా కనిపించదు. మన రాష్ట్రంనుంచి బియ్యం నిలవలు ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా జరిగిపోయి ఈనాడు మహారాష్ట్ర మధ్యప్రదేశాల నుంచి దిగుమతి చేసుకోవలసిన స్థితికి ప్రధాన బాధ్యత అదివరకు అధికారంలో నున్న మంత్రివర్గానిదే. కాని కొత్త మంత్రివర్గం ఏర్పడి, రాష్ట్ర గోదాములలో నిలవలు నిండుకున్నాయని గుర్తించిన వెంటనే తగు నివారణోపాయాలు అవలంబించక పోవడం ప్రస్తుత మంత్రివర్గం వైఫల్యాన్నే సూచిస్తున్నది. రెండు నెలల క్రితమే కార్డుల ద్వారా బడుగు వర్గాల వారికి బియ్యం వగైరా సరఫరా చేయడానికి పూనుకొని ఉంటే ఈనాడు అధికధరలతోను రోజుకు రోజు క్షీణించిపోతున్న నిలవలతోను ప్రజలు బాధపడవలసిన అవసరముండేది కాదు.

బియ్యం కొరతకు ఇప్పుడు చక్కెర కిరసనాయిలు కొరతలు కూడా తోడయాయి. కావలసినంత నిలవలు ఉన్నాయి, ఎవరూ విచారపడనక్కరలేదని ప్రభుత్వం ప్రకటనలు చేస్తూనే ఉంది కాని మార్కెటులో పై వస్తువుల ధరలు ఆకాశాన్నంటుకుంటున్నాయి. చౌక దుకాణాల ముందు



భారతరత్న శ్రీమతి ఇందిరాగాంధీ.

ట్యాల పొడుగు పెరుగుతూ ఉంది. కాని దుకాణాల్లో స్టాకులు క్షీణిస్తున్నాయి. ధరలను అదుపులో పెట్టడానికీ, దొంగ నిలవల్లాంటి దురాచారాలను అరికట్టడానికి చట్టరూపంలో ప్రభుత్వానికి, విస్తృతమైన అధికారాలు ఉన్నాయి. కాని వాటి నుపయోగించేఉద్దేశం ప్రభుత్వంలో కనిపించడంలేదు.

ఉన్న స్టాకులు న్యాయంగా, సమానంగా పంపిణీ జరిగే టందుకు కార్డులు ఇస్తామని సివిల్ సప్లైస్ మంత్రి పల్లా సుబ్బారాయుడు గారు ప్రకటించారు బాగానే ఉంది కాని ప్రభుత్వం కార్డులు అచ్చువేసి కనీసాదాయాలు కలవారందరికీ పంచి, బియ్యం, కిరసనాయిలు, చక్కెర అందజేయడానికి పూనుకునే సరికి కరువు మాయమైపోవచ్చును, రక్షణ సమితి ఏర్పడి పని ప్రారంభే నాటికి యుద్ధం పరిసమాప్తి జెందినట్లు.

ఏ ప్రభుత్వమున్నప్పటికైనా ప్రజలు ఆశించేది సత్వర మైన నిర్ణయాలు, చర్యలూను. ఈ రెండు మృగ్య మైనట్లు కనిపిస్తున్నది.

—వి. నాగేశ్వరరావు ●

అవీ...ఇవీ:

ఆంధ్రకళాసమితి, టాటానగర్

ఆంధ్రకళా సమితి టాటానగర్‌వారు ఇటీవల గ్రంథాలయనిధి సహాయార్థము ఎ.డి.ఎల్. హాలులో శ్రీనివాసకళ్యాణం అను భక్తిరస పౌరాణిక నాటకాన్ని అత్యంతమనోహరంగా ప్రదర్శించారు.

ఇదే నాటకాన్ని పైనటీనట, సాంకేతిక వర్గంతో తే 24—10—71 దీని బుకాంలో స్టీల్‌సిటీలో ఆంధ్రసమితివారి ఆధ్వర్యంలో బహురమణీయం గాను, జనరంజకంగాను ప్రదర్శించారు. ప్రదర్శన ఆద్యంతం రక్తికట్టి, విజ్ఞులమన్ననలు పొందినది.

(ఒ. వి.)

*　*　*

ఆంధ్రకళాసమితి—టాటానగర్‌వారు రైల్వే ఇన్‌స్టిట్యూట్‌లో యూ యేడాది కూడ ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవములను 1—11—71న అత్యంత వైభవోపేతంగా జరుపుచున్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములుగారికి జోహార్లు అర్పిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

(ఒ.వి.)

డా॥ సి. నారాయణరెడ్డిగారికి సన్మానం

శ్రీకాకుళం ఆంధ్రగ్రంథాలయ వారోత్సవ సందర్భంలో యువభారతి సాంఘిక, సాంస్కృతిక సంస్థ శ్రీకాకుళం వారు ఏర్పాటు చేసిన కవితా గోష్ఠిలో డా. సి. నారాయణ రెడ్డి గారిని ఘనంగా సన్మానించారు. శ్రీ తంగి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు.

నాటిక పోటీలు

భిలాయినగర్‌లో శ్రీ వెంకటేశ్వరా ఆర్ట్స్‌వారి ఆధ్వర్యమున ప్రప్రథమంగా 1972 ఏప్రిల్ 29, 30 తేదీలలో ప్రథమ నాటిక పోటీలు జరుప బడును.

ఈ పోటీలు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒరిస్సా రాష్ట్రములలోగల ప్రవాసాంధ్ర సమాజములకూ, మరియు, ఆంధ్ర దేశములోగల శ్రీకాకుళం, విశాఖజిల్లాల సమాజము లకు మహోత్తమ అవకాశము.

వివరాలకి టి. అప్పారావు, జనరల్ సెక్రటరీ, డెప్యూటీ సి. ఎం. ఇ. ఆఫీసు, వర్క్స్ వెల్‌ఫేర్ బిల్డింగ్, భిలాయి స్టీల్ ప్లాంట్, భిలాయి(మ. ప్ర) కి రాయాలి. ●



పాతిక సంవత్సరాలు నిలవని పాకిస్తాన్

ఒకప్పటి భరతఖండం 1947 లో భారతదేశం, పాకిస్తాన్‌లుగా విడిపోయింది. పాకిస్తాన్ ద్వేషంవల్ల పుట్టిన దేశం. కొందరు తీవ్ర మతాభిమానుల పరమత ద్వేషంవల్ల పుట్టిన దేశం. అంతే కాక, భౌతికంగా విచిత్రమయిన స్వరూపంతో జన్మించింది. ఒకప్పటి పాకిస్తాన్‌లోని రెండు భాగాలకీ మధ్య పదకొండు వందల మైళ్ళ దూరం ఉండేది. ఈ రెండు ముక్కలనీ సమయిక్యంగా ఉంచగలిగిన శక్తి మతాభిమానమే అనేవారు కొందరు. భారతదేశంలో హైందవమతంవారే అధిక సంఖ్య కలవారు కాబట్టి వారికి భయపడి విడిదేశం ఏర్పరుచుకున్న పాకిస్తానీయులలో అధిక సంఖ్యాకులకే సరయిన సంరక్షణ లేకపోయిందని గత పాతిక సంవత్సరాల చరిత్రే చెపుతోంది. పశ్చిమ పాకిస్తాన్‌వారి దుష్పరిపాలనకి విసిగిపోయిన తూర్పు బెంగాల్ ప్రజలు తమ నిరసనని ఎన్నికల ద్వారా తెలిపారు. షేక్ ముజీబుర్ రెహమాన్ నాయకత్వం కింద 'అవామీలీగ్' వారు అఖండ విజయాన్ని సాధించారు.

ఈ ఘన విజయంతోబాటు తూర్పు బెంగాల్ ప్రజలలో నవచైతన్యం ఒకటి ఏర్పడింది. తాము కేవలం పాకిస్తాన్‌లో ఒక భాగానికి చెందినవారు కారనీ, తాము 'బంగ్లాదేష్' వారమనీ అనుకొనటం మొదలు పెట్టారు.

పాకిస్తాన్‌లో ప్రజాస్వామ్యం వర్ధిల్లే అవకాశాలు ఎప్పుడూ లేవు. 24 సంవత్సరాలుగా ఆ దేశంలో జరుగుతూ వచ్చినదంతా దానికి నిదర్శనం. అయితే, తూర్పు బెంగాల్‌లో ఉద్భవించిన 'బంగ్లాదేష్' చైతన్యం, ఉద్యమం పాకిస్తాన్ నిర్మాణానికి పునాది అనదగిన వట్టి మతాభిమానం ఎంత శుష్కమయినదో మరింత స్పష్టంగా నిరూపించాయి.

రావల్పిండిలోని సైనిక నియంతలకి ఇవన్నీ అనవసరం. దేశ సమయిక్యత అనే మిషతో వారు 'బంగ్లాదేష్'లో దారుణ హింసాకాండ ప్రారంభించారు. షేక్ ముజీబుర్ రెహమాన్‌ని నిర్బంధించి, అవామీ లీగ్‌ని బహిష్కరించారు. బంగ్లాదేష్‌లో పాకిస్తానీ సైన్యం చేసిన భయంకరమయిన పనుల వివరాలు ఇంకా ఎన్నో బయటికి వస్తూనే ఉన్నాయి కాని ఇప్పటికే వారి క్రౌర్యాన్ని భరించలేనివారు కోటిమందిపయిన భారతదేశానికి పారిపోయి వచ్చారు.

ఇదంతా జరుగుతూ ఉండగా మిగతా ప్రపంచం చూస్తూ ఊరుకుంది. కోటిమంది కాందిశీకుల భారాన్ని భారతదేశమే వహించవలసి వచ్చింది. ఇటువంటి క్లిష్ట పరిస్థితిలో పాకిస్తాన్ మన మీద హఠాత్తుగా దాడి చేసింది. ఎంతో ఓర్పుతో సహించి ఉన్న భారతదేశం ఆత్మసంరక్షణ కోసం చర్య తీసుకొనవలసి వచ్చింది,

ఒక వయిపు దారుణ హింసకి లోనవుతున్న బంగ్లాదేష్ ప్రజలని పరపాలననుంచి విముక్తి చేస్తూ, మరొక వయిపు బంగ్లాదేష్ ప్రజల కష్టాలన్నిటికీ కారణమయిన పశ్చిమ పాకిస్తాన్ సేనా నాయకులని అదుపులో ఉంచారు.

భారతదేశం తీసుకున్న చర్య ఫలితంగా 'బంగ్లాదేష్' అవతరించింది. ఒకప్పటి పాకిస్తాన్‌లో కొన్ని భాగాలు వేరు పడిపోయాయి. మిగతా ప్రపంచం బంగ్లాదేష్‌ని ఎప్పుడు గుర్తిస్తుందో తెలియదు. కాని, ఈ సందర్భంలో అందరూ ఆలోచించి చూడతగిన విషయాలు కొన్ని ఉన్నాయి.

భారతదేశంలో అన్ని మతాలవారూ సురక్షితంగా జీవిస్తున్నారు. కొందరు తీవ్ర మతాభిమానుల అబద్ధపు ప్రచారం ఎలాగ ఉన్నా ఇక్కడ మహమ్మదీయులకి ఎటువంటి అపాయమూ లేదు. కాని, ఒకప్పటి పాకిస్తాన్‌లోనే మహమ్మదీయులకి ఎందరికో సంరక్షణ లేకపోగా ప్రాణాపాయం కూడా ఏర్పడింది.

భారత స్వాతంత్ర్యోద్యమంతో బాటు పెరుగుతూ వచ్చిన 'మహమ్మదీయ అవతరణ' వాదం ఎంత అసత్యపూరిత మయినదో, నిరాధారమయినదో బంగ్లాదేష్ అవతరణ నిరూపిస్తుంది.

'బంగ్లాదేష్': కొన్ని అంకెలు


*	విస్తీర్ణం	:	1,43,000 చదరపు కిలో మీటర్లు
*	జనాభా	:	7.5 కోట్లు (59.5%)
*	వరి ఉత్పత్తి	:	11,816,000 టన్నులు 83.4%)
*	జనుము	:	12,19,000 టన్నులు (100%)
*	తేయాకు	:	2,9[illegible],000 టన్నులు (100%)
*	పొగాకు	:	41,000 టన్నులు (25.5%)
*	చెరకు	:	74,18,000 టన్నులు (22.2%)
*	మ్యాన్‌ప్రింట్	:	35,700 టన్నులు (50%)
*	ఎగుమతులు	:	167.01 కోట్ల రూపాయలు (50%)
*	బడ్జెటు రివెన్యూ (సుంకాల)		
	అంచనాలు	:	368 కోట్ల రూపాయలు (56.1%)

(బ్రాకెట్లలోని అంకెలు మాజీ పాకిస్తాన్‌లో నేటి బంగ్లాదేష్‌వాటా. అంకెలు 1969—70వి కొన్ని, 1970—71వి కొన్ని.

మహాత్ముడు చెప్పినట్లు మతం అన్నది వ్యక్తిగతమయిన విషయం. దానిని రాజకీయాలలో దుర్వినియోగం చెయ్యటంచేత కీడు తప్ప మేలు రాదు. ఇంచు మించు వెయ్యి సంవత్సరాలుగా ఈ 'ఉప ఖండం'లో కలిసి ఉంటున్న రెండు పెద్ద మతాలవారు ఈ సత్యాన్ని గుర్తించాలి.

గాంధిగారు అహింస, సహనం, ప్రేమ బోధించారు. పాకిస్తాన్ సృష్టికర్తలలో ప్రథములయిన మహమ్మదాలీ జిన్నాగారు ద్వేషం, అసహనం తమ విధానాలకి ప్రథమ సూత్రాలుగా చేసుకున్నారు. వారి సృష్టి అనతగ్గ 'పాకిస్తాన్' అనే 'దేశం' పాతిక సంవత్సరాలు కూడా నిలువలేదు.

—ఒక విలేఖరి ●



నిరీక్షణ

తోడేళ్ళ గుంపులోకి తోలబడిన మేకలా
మానవ రూపంలో మా మధ్యకు
వచ్చావు ప్రభూ!
కరడు గట్టిన మా పాపాలను
కడిగి వేయాలని తలంచి
అనవరతం మా హృదయాల్లో
అనురాగం కురిపించాలని
అహంకారం లోకంలో
అసలు లేకుండా చేయాలని
అంతటా నీతిని నెలకొల్పాలని
అంతులేని ఆశతో వచ్చావు ప్రభూ!
నీ నీతులను, నీచేతలను
నీ దివ్య తలపులను, నీ నిండు వలపులను
ఎందరు అర్థంచేసుకున్నారు? మాలో
ఎందరు మంచివాళ్ళున్నారు! ప్రభూ?

ఆనాడు నిన్ను హింసించిన క్రూరుల
అడుగు వారసులం మేము.
అపవాది మధ్యంలో ఎన మాకు
అసలు తెలివంటూ ఉంటుందా,
ప్రభూ?
బాహ్య శుద్ధి బహుజాస్తి
అంతశ్శుద్ధి మాకు నాస్తి
మంచికి సమాధి కట్టి
వంచనకే సౌధం నిర్మిస్తున్నాం!
నీవున్నావనే నమ్మకం మాకుంటే
నీచమయిన ఈ పనులు చేస్తామా?
ఆస్తిక ముసుగులో మసలే
నాస్తికులం మేమంతా!
వలపులు నిండిన నీ గుండెల్లో
విలువు పోట్లు పొడుస్తున్నాం!



విమలమైన నీ కన్నుల్లో
విషాదాశ్రువులు చిందిస్తున్నాం!
కరుణతో నీవు పెంచిన ఈ గొర్రెలే
కావరించే నిన్ను ధిక్కరించాయి ప్రభూ!
నీవనుభవించిన యాతనలు తలచు
కొంటే చాలు
విలువునా దహించుకు పోతాయి
అవయవాలు!
మా ... నీవు చేసిన త్యాగం
మా ... ఊహాతీతం!
ఏనాటికైనా తీర్చలేము నీ ఋణం!
నీ శిష్యుడైన ఇస్కరియోతు యూదా
విశ్వాసమే నమ్మి అమ్ము
కొన్నాడు!
నీవారలమని పిలువబడే మేము
నిత్యం నిస్సంగటస్తో పెడుతున్నాం
ప్రభూ!
నీనుల విందులు నీవాక్కులు
వివరిస్తే అవి బుక్కులు
విశ్వసించవు వాటిని ఈ నక్కలు
పెదవులతో ఘనత పరుస్తున్నామే కాని
ఎదలో నీపై విశ్వాసం శూన్యం!
దేవునికీ — సిరికీ దాసులు కావాలనే
స్వార్థ్యులం!
అవగింజంతైనా విశ్వాసం నీ
విూదున్నదనుకొంటున్నావేమో
అందులో సహస్రాంశం కూడా లేదనే
మా నమ్మకం
మా కంటిలోని దూలాన్ని కానక
ఎదుటి కంటిలోని నలుసు వెతుకు
తున్నాం!
చిన్న పిల్లల్లాంటి మనసులు
కావాలన్నావు నీవు
చిత్ర హింసలు చేసే దుష్ట స్వభా
వాలు మావి!
సున్నం కొట్టిన సమాధులను పోలినవి!
ఎన్ని క్రిస్మస్‌లు దాటిపోయినా
ఎన్నిసార్లు ప్రార్థనలు చేసినా
అన్యాయం మాలో నశిస్తుందా?
విశ్వాసం ఎదలో వికసిస్తుందా?
'నేనాశించిన స్వర్గం భూమిమీదకు
దాటేవని
నా రక్తాన్ని చిందించినా
నాపై జాలి కలుగలేదని'
మా కోసం నిరంతరం చింతించే
మా నిషాద పూరిత వదనంలో
ఏనాటికి కాంతిరేఖలు విరుస్తాయో!
ఎంత కాలమిలా నిరీక్షించాలో
ఎప్పటికొస్తావో మరలా యేసుదేవా!
ఎలాక్షమిస్తావో మా పాపాలను దేవదేవా!

జనవరి (చిత్రకారుడు : కె. ధర్మారావు) —గెని సెట్టి

రాజన్ 27 పరుగులు చేశాడు, చెల్లాయిని సైకిల్ మీద తిప్పు కొచ్చాడు, ఇంటి పాఠాలు పూర్తి చేసుకున్నాడు ఇంక- కొడుతున్నాడు మామిడి కాయలు.



"ఎన్ని చెప్పండి హార్లిక్స్ పుష్టే పుష్టి"

అంటుంది రాజన్ తల్లి.

పూర్తి మీగడగల పాలు మరియు పచ్చగా పండిన గోధుమలలో గల సంపన్నపుష్టుల సారంతో మంచి సత్తువ నిచ్చేది హార్లిక్స్.

హార్లిక్స్ ఏరోజు కారోజు ఆహారంలో లోపించిన సత్తువలను పూరించి అదనపు శక్తిని, ఉల్లాసాన్ని చేకూర్పుతుంది.

తల్లులు హార్లిక్స్‌నే నమ్ముతున్నారు. మరియు డాక్టర్లు 80 సంవత్సరాలకు పైగా దీనిని సిఫారసుచేస్తున్నారు.

హార్లిక్స్ త్రాగండి. అది మంచి పుష్టికరమైనది యదార్థమైన పుష్టిని, అదనపు శక్తిని మీకు చేకూర్పుతుంది.



"హార్లిక్స్"- మంచి పుష్టికరమైనది

రిజిస్టర్ కావించబడిన ట్రేడ్ మార్కు.


ఒక వారం విపరీతం
ఫాలాక్షుడు

రక్షణనిధి కోసం బూట్ పాలిష్ చేసిన విద్యార్థులు

బెంగుళూరులో ఆర్.పి.జయదేవ్ అనే విద్యార్థి, యస్. యస్. హరియమత్ అనే విద్యార్థి కలిసి, మెజస్టిక్ సర్కిలు వద్ద ఒకరూ, శివాజీ బస్టాండు వద్ద ఒకరూ కూర్చుని బూట్‌పాలిష్ చేసి 12వ తేదీన సాయంత్రం లోగా రెండొందల రూపాయలు జాతీయ రక్షణనిధికిగానూ పోగు చేశారట. వీరి డబ్బును ఈనెల 24వ తేదీన గవర్నరుకు యిస్తారట.

విఫల ప్రేమికురాలి ఆత్మహత్య

నాట్రాంపల్లికి చెందిన హనుమంతన్ అనే ఆయన కూతురు విజయ తొమ్మిదో క్లాసు చదు



వుతూ, అంతలో ఆగక, వో కుర్రాడిని ప్రేమించి, ఆ ప్రేమను అభివృద్ధి చేసుకోనారంభించిందట. ఈ విషయం గ్రహించిన హనుమంతన్ తన కూతుర్ని వారించి, ఆమె స్వేచ్ఛను అరికట్టేసరికి మనసువిరిగి, విజయ వో నూతిలో దూకి ఆత్మహత్య చేసుకున్నదట. ఆమె శవం మూడోరోజున నూతిలో తేలిందట.

సందేహం—నమ్మకం—హత్య


బెంగళూరు యలహంక పటాలానికి చెందిన 22 ఏళ్ళ బిర్సయ్య అనే సైనికుడు తన భార్య
మ్మ నడవడిక మీద సందేహపడి, ఆ
మ్మకంగా పెంచుకుని, చిన్న బాకుతో
ట్లుతూట్లుగా పొడిచి చంపేశాడట.

ఆత్మహత్యకి పురిగొల్పిన కడుపు నొప్పి

కావేరీపాకానికి చెందిన ఉప్పుమెట్టి అనే గ్రామంలో 23 ఏళ్ళ బాలసుబ్రహ్మణ్యం అనే యువకుడు తన కడుపునొప్పిని చాలాకాలంగా భరిస్తూవచ్చి ఇహ భరించలేక ఆత్మహత్య చేసుకున్నాడట.

మధుర వద్ద విమాన ప్రమాదం

9 వ తేదిన 11—55 కు త్రివేంద్రం విమానాశ్రయం నుంచి మధుర మీదుగా మద్రాసుకు బయలుదేరిన హెచ్. యస్. 48 విమానం మధుర చేరేలోగా ఉత్తంపాలాయం తాలూకా చిన్నమనూరు వో టీ యస్టేటు ప్రాంతంలో కూలిపోయిందట. మధురకు 12—35కు చేరాల్సిన విమానం మధుర విమానాశ్రయం అధికారులకు 12—22 వరకూ ఆ విమానం గతులు తెలిసి,ఆనక తెలియలేదట. మరి కాస్సేపటికే విమానం కూలిపోయినట్లు తెలిసిందట. ఈ విమానంలో 27 మంది ప్రయాణికులు వున్నారట. వీరిలో 15 మంది చనిపోయినట్లు నికరంగా తెలుసుననీ, మిగతా వారి విషయం తెలియాలనీ అధికారులన్నారట.



లారీ ప్రమాదం—అయిదుగురి మరణం

బరోడా వద్ద రోడ్డుమీద పరుగిడుతున్న లారీ ఒకటి అకస్మాత్తుగా గతితప్పి, రివ్వునవెళ్ళి వో చెట్టునుగుద్ది తల్లక్రిందులై అంటుకుని, కాలి బూడిదై పోయిందట. ఆ లారీలో వున్న అయిదుగురు వ్యక్తులూ (5వ తేదీ) కూడా కాలి బూడిదై పోయారట.

కక్షగా మారిన కలహం

ఢిల్లీ సిటీబస్సు డ్రయివరు లాయక్‌రామ్, కండక్టరు భూపెందర్‌సింగ్ వో భూమి విషయంలో తగాదాపడి అంతతో ఆగక అది కక్షగా పెంచుకుని, ఎతోపాటు చెరొకక్షి కట్టుకుని, అంతులు తేల్చుకోడానికి రంగంలో దిగారట. ఈ రణరంగంలో పెద్ద పెద్ద కత్తులు వుపయోగించారట. ఫలితంగా



రెండు చావులూ, పెక్కుమందికి గాయాలూ లెక్కతేలాయట.

ఆస్తి పంపకంలో తగాదా—తండ్రి కాలు విరగ్గొన్న తనయుడు

జొన్నపల్లి అనే గ్రామానికి చెందిన 40 ఏళ్ళ వెంకయ్య అనే అతనికీ ఆస్తి పంపకంలో తన తండ్రితో పేచీలాట వచ్చిందట. తల్లీతండ్రి అనే విచక్షణ ఆసి వంటి విషయాలలో కూడదన్న సామెతను మనస్సులో పెట్టుకు, వో లాటీ తీసుకొని, తనతండ్రి 75 ఏళ్ళ రామచంద్రనాయుడును శక్తికొద్దీ బాదాడట. దాంతో ఆ వృద్ధుని కాలు విరిగి పోయిందట. కోర్టు వారి విషయాన్ని కోర్టువారు విని వెంకయ్యకు ఆరు నెలల కారాగార శిక్ష విధించారట— టూ స్మాల్ పనిష్మెంట్!

మిక్కిలి సరసమైన ధర కలిగిన డిటర్జెంటు బిళ్ల



శ్రీమతిగారూ, ఇదిగో మీకోసం బోనస్



టాటా
ఉత్పత్తి

బోనస్ నిజమైన బోనసు. బోనస్‌లో ఉతుకుడు శక్తి బాగా నిండి ఉన్నది. అందు చేత తక్కువ బోనస్, తక్కువ శ్రమతో ఎక్కువ బట్టలను అత్యంత తెల్లగా, కాంతివంతముగా ఉండేటట్లు ఉతకవచ్చును. బోనస్ ఎటువంటి నీటిలోనైనా సరే అమితమైన నురుగు నిస్తుంది. ఎందువల్లనంటే బోనస్ ఉత్తమంగా ఉతికే డిటర్జెంటు—సబ్బు కాదు.

ఉత్తమ ఫలితాలకు, బట్టలను బాగా నాన బెట్టండి. ఉపయోగించిన తరువాత బోనసును పొడి ప్రదేశంలో ఉంచండి.

బట్టలను అత్యుత్తమంగా ఉతకటానికి నేడే వాడండి

బోనస్

—ప్రశస్తమైన డిటర్జెంటు

CMTB-S-244 TEL

ప్రశ్నలని 'ప్రశ్నావళి', ఆంధ్ర చిత్ర వారపత్రిక, 7, తంబుచెట్టి స్ట్రీట్, మదరాసు—1 కి పంపాలి.

ప్రశ్నావళి

...కె. రామలక్ష్మి ...

డి. ఆర్, చిక్కవోలు

తరుణ అంటే ఏమిటి?

వయసు కత్తె!

డి. ఎల్. ఎస్, అనంతపురం

చూడండి, రామలక్ష్మిగారు, మీరు మీ జవాబులతో పాటకలోకొన్ని తలనొప్పి మాత్రలు వారాని కొకసారి కొనుక్కునే టట్టు చేస్తున్నారు..

ఇంకా నయం—యిదే దినపత్రికైతే మీగతి చూడండి లక్ష్మీనరసమ్మగారూ! తలనొప్పివుంటే కదా మాత్రలు చెల్లేది? పాపం వాళ్ళు మటుక్కు ఎలా బ్రతుకుతారు చెప్పండి?.... మీకు మటుక్కు ఒక చిట్కావైద్యం చెప్పకలను. కొనకుండా పత్రిక రువు తెచ్చుకు చదవండి. లేక అంతేచేస్తున్నారా?

[illegible]. ఎస్. ఎన్, యానాం

విప్లవ రచయితల పై మీ అభిప్రాయం?

వాళ్లేం బూచాళ్లా ఏమిటి? భయపడ్డానికి!

జి. ఎస్. ఆర్, హైదరాబాదు

మా అమ్మాయి ఈమధ్య లావెక్కుతున్నానని నెయ్యి, పాలు, తీపి మానేసింది...

ఏం లాభంలేదని చెప్పండి చిట్టితల్లికి! ఉపవాసాలు చేసి పది పౌన్లు పెరిగిన వాళ్లు కూడా ఉన్నారు!! శరీరతత్వం మారిపోతే ఎవరూ ఏం చెయ్యలేరు. ఈ స్లిమ్మింగు మందులూ మాకులూ తగ్గించినట్టు తోపింప చేస్తాయి. మానేసిన పది రోజులకి మన ఒళ్లు మనకి తయారు. 'నేను లావు' అన్న ఫీలింగు మరిచి హాయిగా ఉండమనండి. యింకా కావలిస్తే నన్ను చూసి ధైర్యం తెచ్చుకోమనండి అమ్మాయిని!

ఎం. ఎం. ఏ, పరకాల

దినదినాభివృద్ధి చెందుతున్న లంచగొండితనం...

కర్మ! క్షణక్షణాభివృద్ధి కావాలని కోరమంటారేమిటి బాబూ

ఆర్. బి. కె, భోగాపురం

నా స్నేహితురాలు కొన్ని కథలు పంపింది. దానిలో కామాలు, ఫుల్‌స్టాపులు లేవు. తప్పులున్నాయి. అవి లేకపోతే ప్రచురితం కావా? ఎందుచేత ప్రచురితం అవలేదు?

కాకిపిల్ల కాకికిముద్దు అన్నట్టు ఎవరు రాసింది వారికీ వారి హితులకూ బాగుండొచ్చు— అదే ముక్కుమొహం తెలియని సబ్‌కి సంపాదకులకి కూడా అర్థం అవ్వాలి కదా? భాష చదువుకుంటే—కామాలు ఫుల్‌స్టాపులు, కొటేషన్ మార్కులు, ప్రశ్నార్థకాలు, ఆశ్చర్యార్థకాలు— ఎలా ఎక్కడ ఎందుకు వాడతారో తెలుసుకోవడం—మన కనీస కర్తవ్యం— అప్పుడే ధైర్యంగా అక్షరజ్ఞానం ఉందని చెప్పుకోవచ్చు.... అంతేగాని, 'నే కథ రాస్తాను మీరు కామాలు పెట్టిపెట్టండి' అంటే ఎంత హాస్యాస్పదంగా ఉందో—ఊహించావా చిట్టితల్లీ!

వి. ఎస్, హైదరాబాదు

ఆర్యసమాజం అంటే ఏమిటో తెలుపకలరు.

ఈ ఆర్యసమాజ వ్యవస్థాపకుడు దయానంద సరస్వతి. విగ్రహారాధన వేద సమ్మతం కాదు. వేదాలు కూడా ఏకేశ్వర ఆరాధన ప్రణవములే. వేదాలలో పేర్కొనబడిన దేవత లందరు ఈశ్వరుని వివిధాంశాలని దయానంద సరస్వతి బోధించాడు. క్లుప్తంగా చెప్పాలంటే—(1) ఈశ్వరుడు ఒక్కడే, (2) విగ్రహ రూపంలో కాక మానసికంగా ఆరాధించాలి. (3) వేదాల్లో చెప్పినవే— ఆచరణ యోగ్యములు. ఎందుకంటే వాటిలో స్థానికము, తాత్కాలికము అయిన అంశాలు లేనేలేవు. (4) జన్మాంతరంపర, కర్మలో నమ్మకం ఉండాలి. (5) జననమరణచక్రము నుండి విముక్తి సాధించడమే మోక్షం. అన్నవి ఆర్య సమాజకులు నమ్మే విషయాలు.

వి. ఎస్. వి. ఐ, తెనాలి

మేం యింటరు చదువుతున్నాం తెలుగు మీడియం. కాని ఇంగ్లీషులో మాట్లాడుకోవాలని కోరికగా వుంది...

ఏవుందీ, తప్పో ఒప్పో భయపడకుండా మాట్లాడేస్తుంటే అదే వస్తుంది. నేను చదువుకునే రోజుల్లో, ఒక్క తెలుగు క్లాసులో మినహా తెలుగులో మాట్లాడితే ఫైను వేసేవారు! యిక మద్రాసు వచ్చాక అన్నిభాషలవాళ్లు క్లాసులో ఉండడంతో ఆంగ్లంఒక్కటే దారయింది..... అలాంటి కష్టం ఉంటే తప్పించి భాష వచ్చినా మాట్లాడ్డం రాదు.

సాయి, రాంచి

ఆడవాళ్లు మంచి భర్తగురించి అట్లతదియచేస్తారు. మరి మగవాళ్ళు మంచి భార్యకోసం ఏ తదియ చేయమంటారు!

తదియాలేదు— విదియాలేదు— కట్నం పోర్షనే మీకు!

1972లో మీ రాశిఫలం

ధనుస్సు

ప్రతి సంవత్సరం నవంబరు 22వ తేదీనుంచి డిశంబరు 21వ తేదీవరకు సాయన సూర్యుడు ధనూరాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించినవారు ధనూరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతో కాని, నక్షత్రంతో కాని దీనికి నిమిత్తం లేదు.

1, 4, 10, 13, 19, 22, 28 తేదీల్లో జన్మించిన వారికి యీ సంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు మంచి మార్కులతో కృతార్థులు కావచ్చును.

జనవరి

అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. మీకంటె పెద్దవారు కూడా కొన్ని వ్యవహారాల్లో మీ సహకారాన్ని కోర వలసి వస్తుంది. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సాంఘిక కార్యక్రమాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి.

ఫిబ్రవరి :

ఈ నెలలో మీ కార్యక్రమాలు సామాన్యంగా ఉంటాయి. కొన్ని వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడంవలన అనవసరమైన శ్రమ కలుగుతుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. నూతన వ్యవహారాలు ప్రారంభించడానికి యిది సమయం కాదు. ప్రయాణాలు శ్రమమీద ఫలిస్తాయి. బంధువుల వ్యవహారాల్లో మీ కృషి ఫలిస్తుంది. అనుకూలమైన వార్తలను వింటారు.

మార్చి

ఏ వ్యవహారంలోను యితరుల మీద ఆధారపడడం తగదు. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కలుసుకొంటారు. మీ కార్యక్రమాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. బంధువుల వ్యవహారాల్లో మీరు శ్రమపడినా, మాటదక్కక పోవచ్చును. పుణ్య కార్యాలు చేస్తారు.

ఏప్రిల్

వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. మీ ఆత్మ విశ్వాసమే అన్ని వ్యవహారాల్లోను అభివృద్ధిని సాధించగలదు. ఉద్యోగంలో పైవారిని విశేషంగా నమ్మడం తగదు. సాటివారిలో గౌరవం బాగుంటుంది. కొన్ని వ్యవహారాల్లో మీకు అనవసరమైన సందేహాలు కలుగుతాయి. శుభ కార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి.

మే :

ఈ నెలలో మీ కార్యక్రమాలకు ఆటంకాలు యేర్పడతాయి. వృత్తిలో సాటివారి పోటీ పెరుగుతుంది. సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. ఇతరుల నిమిత్తం చేసే ప్రయత్నాలు సులువుగా నెరవేరతాయి. దూర ప్రయాణాలు వాయిదా వేయడం మంచిది

జూన్

వృత్తి వ్యాపారాల్లో ప్రయాసవిూద ప్రయోజనం మరొకరిది కాగల పరిస్థితి యేర్పడుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవడం తగదు. ఆందోళనకు గురి కాగలరు. ఏ వ్యవహారంలోను మార్పులు చేయడానికి యిది సమయం కాదు. కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషికి ఆటంకాలు రాగలవు.

జూలై

లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. మిత్రులతో అకారణంగా భేదాభిప్రాయాలు యేర్పడతాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో చికాకులు కలుగుతాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు. ఆరోగ్యం బాగా ఉండదు. కొంతమంది వ్యక్తులు మీ మీద దుష్ప్రచారం చేయగల ప్రమాదం ఉంది. ఈ నెలాఖరులో కొంచెం బాగుంటుంది.

ఆగష్టు

మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాల్లో ఆదాయం పెరుగుతుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సంతోషకరమైన వార్తలను వింటారు. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణించగలదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సెప్టెంబరు

వృత్తిలో ఆదాయం బాగుంటుంది. ప్రయాణాలు లాభదాయకంగా ఉంటాయి. అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. శుభ కార్యాలు నెరవేరతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. కొన్ని వ్యవహారాల్లో మీరు యెదుటవారి మంచిని కోరడం వలన మీరు పొందవలసిన లాభాన్ని పొందలేక పోవచ్చును. సజ్జన సాంగత్యం లభించగలదు.

అక్టోబరు

వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో మీ కృషి రాణిస్తుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలత లభించగలదు. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. అలంకార వస్తువులు కొంటారు.

నవంబరు

రావలసిన డబ్బు సమయానికి అందకపోవడం వలన యిబ్బంది కలుగుతుంది. వృత్తి వ్యాపారాల్లో ఆదాయ, వ్యయాలు రెండు కూడా పెరుగుతాయి. ప్రయాణాల్లో ప్రయాస అధికంగా ఉంటుంది. మీ తాలూకు మనుష్యుల వల్లనే మీకు ప్రయాస కలగవచ్చును. కోర్టు వ్యవహారాల్లో చిక్కులు ఏర్పడతాయి. కుటుంబ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి. పుణ్య కార్యాలు చేస్తారు.

డిసెంబరు .

ఈ నెలలో మీ కార్యక్రమాలు అనుకూలంగా ఉంటాయి. వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. ఉద్యోగంలో ప్రయోజనంగల మార్పులు వస్తాయి. నూతన వ్యవహారాలు లాభించగలవు. ఆరోగ్యం బాగుంటుంది. బంధు మిత్రులను కలుసుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. మీకు ముమ్ముందు లాభించగల వ్యవహారాల్లో ఆరంభమాపించ వలసిన సమయం.

మకరం

ప్రతి సంవత్సరం డిశంబరు 22వ తేదీనుంచి జనవరి 20వ తేదీ వరకు సాయన సూర్యుడు మకర రాశియందు ఉంటాడు కాబట్టి యీ తేదీల మధ్యను జన్మించిన వారు మకరరాశియందు జన్మించిన వారుగా పరిగణింపబడుతున్నారు. జనన సమయంతోకాని, నక్షత్రంతోకాని, దీనికి నిమిత్తం లేదు.

1, 4, 10, 13, 19, 22, 28, 31 తేదీల్లో జన్మించిన వారికి యీసంవత్సరం చాలా బాగుంటుంది.

విద్యార్థులు సాధారణంగా కృతార్థులు కాగలరు

జనవరి .

అన్ని వ్యవహారాల్లోను మీ శ్రమకు తగిన ఫలితం లభిస్తుంది రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. భారీ ఎత్తున చేసే వ్యాపారాలు అనుకూలంగా ఉంటాయి ప్రయాణాలు కొంచెం శ్రమ మీద లిస్తాయి. సాంఘిక కార్యక్రమాల్లో మీ ప్రాముఖ్యత పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు

ఫిబ్రవరి

సహాయం చేస్తామన్నవారు సమయానికి తప్పుకోవచ్చును. ఆర్థిక వ్యవహారాల్లో యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. వృత్తిలో మ

రాశిఫలం

మిత్రులను కలుసుకొంటారు. ఉద్యోగంలో మీ పరిస్థితి యిదివరకటి కంటే బాగుంటుంది. అధిక వ్యయం జరుగుతుంది. నూతన వ్యవహారాలు స్వల్పంగా లాభించగలవు. విద్యా వైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభించగలదు.

మార్చి

ఈ నెలలో మీకార్యక్రమాలకు వచ్చే ఆటంకాలను మీరు చాకచక్యంగా తొలగించుకొనగలరు. వృత్తి వ్యాపారాల్లో మీరు యిదివరకు చేసిన ప్రయత్నాలు యిప్పుడు ఫలిస్తాయి. సమయానికి యేదో ఒకవిధంగా డబ్బు చేతికి రాగలదు. కుటుంబ సంతోషం లభిస్తుంది. శుభ కార్యాల విషయంలో అనుకూలమైన సంఘటనలు జరుగుతాయి.

ఏప్రిల్

అధికారుల వలన జరుగవలసిన వ్యవహారాలు శ్రమమీద నెరవేరతాయి. వృత్తి వ్యాపారాల్లో మీ కార్యక్రమాలు సంతృప్తికరంగా ఉంటాయి. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. కోర్టు వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధు మిత్రులను కలుసుకొంటారు. కొన్ని వ్యవహారాల్లో మీరు తొందరపడడం వలన చేజిక్కిన అవకాశాలను కోల్పోవచ్చును.

మే

మీకు మున్ముందు లాభించగల వ్యవహార ,

అభివృద్ధిని సాధించగలరు. వృత్తి వ్యాపారాల్లో మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. ఆరోగ్యం బాగుంటుంది. అలంకార వస్తువులు కొంటారు. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని నమ్మించి మోసం చేయడానికి ప్రయత్నిస్తారు.

జూన్

భాగస్వాములతో కలసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. వృత్తి వ్యాపారాల్లో పోటీవారి పోటీని యెదుర్కొని అనుకూలతను సాధించగలరు. భారీ వ్యవహారాల్లో ఇతరులమీద ఆధారపడడం తగదు. కొంతమంది వ్యక్తులు మిమ్మల్ని కవ్వించి కలహప్రసంగం తీసుకుని రావడానికి ప్రయత్నిస్తారు. పుణ్య కార్యాలు చేస్తారు. ఆడంబరంకోసం వ్యయం జరుగుతుంది.

జూలై

మీ స్వంత పనులు సులువుగా నెరవేరతాయి కాని యితరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలకు లొంగిపోవడం వలన మున్ముందు యిబ్బంది కలుగుతుంది. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. సంతాన సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

ఆగష్టు :

కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. మీరు ఎంతమంచిగా ప్రవర్తించినా, కొన్ని వ్యవహారాల్లో ఫలితం దక్కదు. నూతన వ్యవహారాలు సామాన్యంగా ఉంటాయి. సాహసముతో కూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. ఉద్యోగంలో మెప్పుకు రాని కార్యభారాన్ని వహిస్తారు. కుటుంబ వ్యవహారాల్లో చికాకులు యేర్పడతాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

సెప్టెంబరు :

వృత్తి వ్యాపారాల్లో క్రమంగా అనుకూలత లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అధికారుల వలన జరుగ వలసిన వ్యవహారాల్లో మిత్రుల సహకారం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. సంతోషకరమైన వార్తలను వింటారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

అక్టోబరు :

ఈ నెలలో మీకార్యక్రమాలు లాభదాయకంగా ఉంటాయి. ఇదివరకు మీయెడల ముభావంగా ఉన్నవారు కూడా యిప్పుడు మీ అభిప్రాయాలను గౌరవిస్తారు. ఉద్యోగంలో మీ ఆలోచనలకు తగిన అవకాశాలు లభిస్తాయి. స్థిరాస్తి వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారం భారీ ఎత్తున చేయడం వలన ఒత్తిడి వస్తుంది. బంధు మిత్రులను కల్సుకొంటారు.

నవంబరు


ఇప్పుడు మీరుచేసే ప్రయత్నాలవల్ల మున్ముందు కూడా ఉపయోగం ఉంటుంది. వృత్తి వ్యాపారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన వ్యవహారాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. శుభకార్యాల విషయంలో అనుకూలమైన వార్తలు వస్తాయి. ఆరోగ్యం బాగుంటుంది. సజ్జన సాంగత్యం లభిస్తుంది.

డిసెంబరు :

వృత్తి వ్యాపారాల్లో శ్రమ కలిగినా, దానికి తగిన ఫలితం లభిస్తుంది. ఇతరుల మూలంగా మీరు యిబ్బందిని పొందవలసి వస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు స్వల్పంగా లాభిస్తాయి. ముఖ్యమైన పనులు మీరు స్వయంగా చూడడం మంచిది. అధిక వ్యయం జరుగుతుంది.

—మహేష్

(పైవారం: కుంభం, మీనం)



పెళ్ళి గులాబి

పి. శారదా సుబ్బారావు

ప్రొద్దున పది గంటలకు పెనిమిటిని ఆఫీసుకు పంపితే మళ్ళీ సందెపనులు మొదలయ్యేదాకా ఏం చెయ్యాలో తోచక సతమతమౌతూ వుంటుంది సుశీల. మరీ నెలరోజులనుండి వాళ్ళ ప్రక్క వాటా ఖాళీ కావడంతో సుశీల సమస్య ఇంకా గడ్డు రూపం దాల్చింది. బాతాఖానీ వేయడానికి ఎవరూ దొరకడం లేదు. తమ ప్రక్క వాటాలో తప్ప చుట్టుప్రక్కల మిగతా ఇళ్ళల్లో ఉండేవాళ్లు ఉర్దూ, మరాఠీ, కన్నడం మాట్లాడేవాళ్లు. జంటనగరాల్లో కనీసం వాళ్ల ఇంటిచుట్టూ అయినా అచ్చగా తెలుగు మాట్లాడేవాళ్లు ఉంటే బాగుండు అని తోచనప్పుడల్లా అనుకుంటూ వుంటుంది సుశీల. లేదా, మన జానపద సినిమాల్లో మాదిరిగా వో మంత్రం ఉచ్చరించగానే తనకు ఉన్నపళంగా అన్నిభాషలూ మాట్లాడటం వస్తే బాగుండు అని కోరుకుంటుంది.

అయితే ఇవాళ ఉదయం ఇంటిఖామందు వచ్చి ప్రక్కవాటా పరిశుభ్రం చేయించాడు. ఇల్లు కడిగిన పనిమనిషిని అడిగి తెలుసుకొన్నది సుశీల, ప్రక్కవాటాలో ఇవాళ వో దంపతులు దిగుతున్నారని. 'తెలుగువాళ్ళేనా?' అని నోరారా అడిగింది. 'అవును' అని పనిమనిషి చెబితే సరే అని ఊరుకో వచ్చునా? ఊహూ! 'గుంటూరు జిల్లా వాళ్ళేనా?' అని రెండో ప్రశ్న వేసింది. మళ్ళీ అవును అని సమాధానం వస్తే గాని సంతృప్తి చెందలేదు సుశీల.

తెలుగువాళ్లు; అందులోనూ తమ జిల్లా వాళ్ళు ప్రక్కవాటాలో దిగి దిగటంతోనే ఈమె వాళ్లక్కు ఏదో ప్రత్యే తలకు ఎత్త బోతున్నట్టు

వాళ్ళ అమ్మా రో, అన్నయ్యో వస్తు న్నట్టుగా సంతోషం పట్టలేక తన పెని మిటి రాజేశ్వరరావు ఆఫీసుకు వెళ్ళినప్పటి నుండీ వరండాలోనే కూర్చున్నది సుశీల.

సుశీలకు ఆటే విసుగు కలిగించకుండానే వచ్చింది ప్రక్కవాటాలోకి రావలసిన ఆవిడ.

నెమలి పింఛం రంగు ఫ్లవర్ డిజైన్ వేసిన ఫుల్‌వాయిల్ చీరె కట్టుకున్నది. చీరెకు మ్యాచింగ్‌గా కెంపురంగు టూ బై టూ జాకెట్ వేసుకున్నది. చెవులకు తెలుపు, నీలం, కెంపు, మూడు రంగుల పూసలు గ్రుచ్చిన లోలాకులు పెట్టుకున్నది. రెండు ఆకులు, ఒక మొగ్గతో కూడిన తెల్ల గులాబీ పువ్వును నల్లని జడలో ముడుచు కున్నది. నొక్కులు తిరిగిన ముంగురులు తెల్లని నొసటన నాట్యం చేస్తున్నాయి. నీలి రంగు చలువ అద్దాలు ఆమె నయనాలకు దిష్టి తగులుతుందేమో అన్నట్టుగా గంతలు కట్టినట్టు వున్నాయి. తన పెని మిటి శేఖరంతో కలిసి వచ్చి వాకిటి ముందు నిలబడ్డది ప్రియంవద.

శేఖరం తాళం తీసి తలుపులు తెరుస్తూ వుంటే ప్రియంవద చలువ అద్దాలు తీసి చేత బుచ్చుకున్నది. శంఖు పువ్వుల్లాంటి కళ్లల్లో గండు తుమ్మెదలలా నల్లగ్రుడ్లు మెరుస్తూ వుంటే ఆమె లోపలికి వెళ్లింది.

వరండాలో కూర్చున్న సుశీల అలా చూస్తూ నిలబడ్డది. ఆ వచ్చిన ఆవిడ అందాన్ని, అలంకారాన్ని చూస్తూ కాదు!

ప్రియంవదను చూచిన క్షణంమండీ సుశీల మెదడులో ఆలోచన పగ్గాలు బిగిం చిన పందెపు గుర్రంలా పరుగు తీస్తున్నది. ప్రియంవద నల్లగ్రుడ్లు నిజంగా తుమ్మె దలై సుశీల మెదడును తొలుస్తున్నట్టుగా వుంది. 'ఈమెను ఎక్కడో చూచానబ్బా!' అని మథనపడుతూ గుర్తురాక తన్ను కుంటున్నది సుశీల.

అలాగే కూర్చున్న సుశీల కళ్లు ఎర్ర గీరలు వేసినాయి. ముడుచుకుపోయిన ఆమె ముఖం మీద విషపు చారలా నీలిరంగు నరాలు పైకి ఉబికినాయి.

ఎంతకీగాని గుర్తు రాలేదు సుశీలకు.

తెల్ల గులాబి

ఆ వచ్చిన ఆవిడ. ఆ ఫోటోలోని వ్యక్తి! తన అల్లరిపిల్ల ఆడపడుచు తనకు కాకతా ళీయంగా చూపించిన ఫోటోలోని వ్యక్తి! రాజేశ్వరరావు తనను వివాహం చేసుకొనక మునుపు అతను ప్రేమించాడని చెప్పబడ్డ ప్రియంవద!

బుసకొట్టే నాగుబాములా నోట వేడిగాలి వొదులుతూ వరండాలో కూర్చున్న సుశీల చివాలున లేచి గిర్రున వెనక్కు తిరిగింది. పిడుగులు పడినంత శబ్దం వచ్చేట్టుగా తలుపురెక్కలు కొట్టి బిగించి గదిలో మంచంమీద పడుకున్నది.

నొసట చెమటబిందువులు చేరుకుంటూ వుంటే తల నాడు పుడుతూ వున్నది సుశీలకు. అలా ఎంతసేపు పడుకుందో ఆమెకు ఎలా తెలుస్తుంది?

'సుశీ! సుశీ!' అంటూ రాజేశ్వరరావు నాలుగుసార్లు తలుపుకొట్టి పిలిచిన తరు వాత ఆమె ఈ లోకంలోకి తిరిగి వచ్చింది. బరువుగా అడుగులు వేస్తూ వచ్చి తలుపు తీసింది.

శూన్యంగా రాజేశ్వరరావు ముఖంలోకి ఒకసారి చూచి వెనక్కు తిరిగింది.

'హెంట్లో బాగుండలేదా, సుశీ!' అంటూ రాజేశ్వరరావు ఆదుర్దాగా పలక రించాడు.

ఆమెకు ఈ మాటలు వినిపించలేదు అన్నట్టుగా మంచంమీద పడుకున్నది.

ఆమె ముఖకవళికలనుబట్టి ఆమెకు ఎందుకో ఆందోళనగా వున్నదని తెలుసుకోవ డానికి ఆటే టయిం పట్టలేదు రాజేశ్వర రావుకు.

ఆమె మంచందగ్గరకు కుర్చీ లాక్కొని కూర్చున్నాడు. 'సుశీ! నాకు చెప్ప గూడదా. నీ హెంట్లో ఎలావుందో?... నాలుగయిదు రోజుల్లో నీ అమ్మగారు వచ్చేస్తారు. నీవు చెప్పిన సంగతులన్నీ ఉత్తరంలో వ్రాశాను. ఈలోగా నువ్వు స్థిమితంగా వుండాలి. ఊరికే హైరాన పడితే లేనిపోని అనారోగ్యం కొనితెచ్చు కున్నట్టు అవుతుంది.' సుశీల చెక్కిళ్లు నిమురుతూ అన్నాడు రాజేశ్వరరావు.

సుశీల మొహం చిట్లించిందే తప్ప మారుపలకలేదు.

'చూడు, సుశీ! నీ మొహం ఎలా వాడి పోయిందో? చెమట మరకలు ఎలా వున్నాయో చూసుకో! లే! లేచి ముఖం కడుక్కొని పౌడర్ వేసుకో. ఫ్రెష్‌గా వుంటుంది. నువ్వు ఎప్పుడూ హాయిగా ఆనందంగా వుండాలని మొన్ననేకదా డాక్టరు చెప్పింది. నువ్వు చికాకు పడితే చాలా ప్రమాదం అని డాక్టరు హెచ్చరించింది కూడాను. ఇంతలోనే మరచిపోయావా?'

'మరచి పోదామనుకున్న సంగతులే మళ్లీ గుర్తుకు వస్తున్నాయి.' గంభీరంగా మాట్లాడింది సుశీల.

రాజేశ్వరరావు ఆలోచనలో పడ్డాడు. ఆమె మాట్లాడుతున్నది దేనిని గురించో తర్కించి అడుగుదామని అనుకున్నాడు. కాని సుశీల మనస్సును ఇంకా కలతపెట్టి నట్టు అవుతుందేమోనని తటాయించు కున్నాడు.

'సరే! అవన్నీ ఇప్పుడెందుకుగాని, నువ్వుమాత్రం ఈ నాలుగురోజులపాటు నేను చెప్పినట్టు వినాలి. ఆ తర్వాత నీ ఇష్టం. నీ అమ్మగారి ఇష్టం. అన్నట్టు, ఇవాల్టినుండి నీకు కావలసినంత సందడి. మన ప్రక్కవాటాలోకి ఎవరో దిగివుంటారు ఇవాళ. ఇంకా పరిచయం కాలేదా?' మాటలు మార్చితే సుశీల మనస్సును మళ్లించవచ్చని ఆశగా అన్నాడు రాజేశ్వర రావు.

'ఎవరో చెప్పమంటారా?' భయం కరంగా చూస్తూ ఒదులు పలికింది సుశీల.

సుశీల వాలకం చూచి రాజేశ్వరరావు ఆశ్చర్యపడ్డాడు.

అతను చలనం తప్పిపోకుండా ఉండే టానికి అన్నట్టుగా చర్నాకోలుతో చురక వేసినట్టుగా రెండు మాటలు విసిరింది సుశీల. 'మీ ప్రియురాలు!'

రాజేశ్వరరావుకు మెరుపులతో కూడిన మేఘగర్జనలా వినిపించింది ఇంత చిన్న వాక్యం. అతని మనస్సు రాజధానీ ఎక్స్ ప్రెస్ వేగంతో పరుగెత్తింది...............

పాపం! ప్రియంవద! కాలేజీలో తనతో పాటు నాలుగేళ్లు చదువుకున్నది. తను స్పోర్ట్సులో గెలిచిన షీల్డు ఆమెకు వచ్చి నట్టుగా గర్వపడేది. ఆమె ఫస్టుక్లాసులో ప్యాసైనా తను సెకండుక్లాసులో ప్యాసై



MICO-6582

మీకు మైకో సేవ అవసరము ఇప్పుడు

పొగ-సరిగా మండని ఇంధనము అత్యధికంగా డీసెల్ ఆయిల్ ఖర్చు అవుతూందని గుర్తు. అంటే మీ ఫ్యూయల్ ఇంజక్షన్ సరంజామును వెంటనే గమనించాలి. ఓవర్ హాలింగ్ కూడాను. దగ్గరి మైకో సర్వీసు కేంద్రంలో చేయించుకోండి. అతడు తన పనికి మైకో వారి శిక్షణను పొందినవాడు. ఎలిమెంటులు, నాజిల్‌లు, డెలివరీ వాల్వులు మరియు ఫిల్టర్ ఇన్‌సర్టులు మొదలైన అన్ని అసలైన విడిభాగాలను అమ్ముతాడు.

మీ డీసెల్ ఇంజక్షన్ సరంజాము క్రమ సంరక్షణను అతడికి అప్పచెప్పండి, ఇంధనములో కావలసినంత పొదుపు, పూర్తి శక్తివంతమైన పనితనము ఎప్పుడూ లభిస్తుంది.

మైకో ఉద్యోగితో మీకు భద్రత

మోటార్ ఇండస్ట్రీస్ కో. లిమిటెడ్
బెంగళూరు

MICO

LICENCE BOSCH

అంగీకరింపబడిన డీలర్లు

ఇండస్ట్రియల్ ఇంజినీర్స్
1/1ఎ మౌంట్ రోడ్,
మద్రాస్ 2

యస్.యన్.డిజిల్ సేల్సు అండ్ సర్వీస్
పటేల్ నగర్
బళ్ళారి 1

శ్రీ అరుణా ఆటోమొబైల్స్
డాబా గార్డెన్స్
విశాఖపట్నం 4

శ్రీ అరుణా ఆటోమొబైల్స్
పి.ఓ. నెం. 396 బందరు రోడ్, విజయవాడ 2

Andhra Patrka (Weekly)/MICO/DT/November 71

నందుకు ఎక్కువ సంతోషించింది. ఆమె తండ్రి చిన్నతనంలోనే గతించినా వాళ్ళ అమ్మ ఆమెను గారాబంగా పెంచింది. చదువు చెప్పించింది. ప్రియంవద తన మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నది. ఆమె రాగానికి తను శ్రుతి కలిపాడు. ఇద్దరిదీ ఒకేకులం కాబట్టి తను ప్రేమ ఫలిస్తుందని ధైర్యంగా తండ్రితో చెప్పాడు మంచిరోజు చూచి. 'సలభయివేలు కట్నానికి నీళ్ళు వదిలి చివరకా అడపెత్తనంలో పెరిగిన పోకిరీ పిల్లను కట్టుకుంటావురా, భ్రష్టుడా!' అని అతని తండ్రి హిరణ్యకశిపుడిలా విరుచుకు పడ్డాడు. ఒక అందాల భరిణెను అశ్రులు దాచి ప్రేమించే సాహసంతులు కోకొల్లలు. అందులో ఎంతమందికి తండ్రిని ఎదిరించే ధైర్యం వుంటుంది? అలాంటి అసమర్థులలో తనూ ఒకడు. పాపం! ప్రియంవదకు అన్యాయం జరిగింది ... లేదు. న్యాయమే జరిగిందేమో ! తనలాంటి పిరికిపంద దారి తప్పక మునుపే ఆమె దారినుండి తొలగిపోవడం మంచిదే అయింది. ఆమెలాగానే అందంగా, చాకచక్యంగా, ధైర్యంగా వుండేవాడు ఆమె పూర్వపుణ్యం ఫలించి దొరికి వుంటాడు.

బరువుగా నిట్టూర్పు విడిచాడు రాజేశ్వరరావు.

మరుక్షణం తీక్షణంగా చూచాడు.

అతనికి ఇదివరకు ఎన్నడూ లేని

తెల గులాబి

అసహ్యం వేసింది, తనమీద, తనకు ఎదురుగ్గా మంచంమీద పడుకున్న సుశీలమీద.


'మనం మరొకరిని గురించి మాట్లాడేటప్పుడు మానవత్వం పోగొట్టుకోకూడదు. నీ వాలకాన్ని పట్టిచూస్తే నీవు ఎలాంటి అపనిందలు వేయడానికైనా వెనుదీయవేమోనని అనిపిస్తున్నది. అందుకే ఇంత గట్టిగా చెబుతున్నాను. మన ప్రక్కవాటాలో దిగిన పుణ్యమూర్తులను గురించి నీ నోటినుండి వచ్చిన మొదటి వాక్యం ఆఖరి వాక్యం కావాలి. ఇందుకు ఏమాత్రం భిన్నం జరిగినా నేను సహించను. తెలిసిందా?' అంటూ కుర్చీలోనుండి చివాలున లేచాడు రాజేశ్వరరావు.

మెడమీద చెయ్యి ఆనించుకుని తల వూపుకుంటూ అవతల గదిలోకి వెళ్ళాడు రాజేశ్వరరావు.

పడకకుర్చీలో పడుకుని జుట్టులో వేళ్ళు దూర్చుకుని దున్నుకున్నాడు. కుర్చీ ప్రక్కనే స్టూలుమీదవున్న తన అభిమాన వారపత్రిక చేతబుచ్చుకున్నాడు. పేజీలు తిరగవేస్తున్నాడు. కమ్మని కథలు కూడా చదువలేకపోయాడు.

ఎన్ని గుండెలు ఎన్నిరకాలుగా ఎంత వేదన పడుతున్నా గడియారం ఒకేవేగంతో నడుస్తుంది.

తొమ్మిదిగంటలు అయింది.



రాజేశ్వరరావు వాళ్ళ ఇంటికి దగ్గరలో వున్న ఇరానీ హోటలుకు వెళ్ళి బ్రెడ్డు, బట్టరు పట్టుకొచ్చాడు.

ససేమిరా తినను అని సుశీల అలిగినా గదమాయించి రెండుముక్కలు తినిపించాడు. తనూ రెండుముక్కలు నమిలాడు.

కాలుతున్న మనస్సుతో సుశీల మంచం మీద పడుకున్నది. కంటిమీద కునుకు రాలేదు.

క్షోభించుతున్న గుండెలతో రాజేశ్వరరావు పడకకుర్చీలోనే పడివున్నాడు.

భళ్ళున తెల్లవారింది

ప్రకృతి ప్రసాదించిన సూర్యరశ్మితో పాటు విజ్ఞత అందించిన వెలుతురు చూచాడు రాజేశ్వరరావు. 'నిన్న సాయంకాలం తొందరపడ్డానేమో! చికాకు పడుతూన్న సుశీల మనసును మరింత చిలికించానేమో! ఏమో! నిన్న ఉదయం ఆఫీసుకు వెళ్ళేంతవరకూ తమకు పుట్టబోయే బంగారుపాపను తలచుకుంటూ ఎంతో ఆనందంగా గడుపుతూవుంటే ఇంతలో ఈవిషమ పరిస్థితి వచ్చిపడ్డది' అని పరితపించాడు రాజేశ్వరరావు.

సుశీల మాత్రం కొంచెంసేపు శూన్యంగాను, మరికొంతసేపు కనుబొమ్మలు ముడుచుకుంటూ గోడలవంక చూస్తూ, మంచంలో పడుకున్నది కనురెప్పలు మూస్తూ, తెరుస్తూవుంటే బరకగా, మండుతూన్నట్టు వున్నది. నోట వెచ్చని గాలి నిన్నటినుండీ వస్తూనే వున్నది. ముక్కులు మండుతున్నాయి. కణతలు కొట్టుకుంటున్నాయి. నోరు చేదెక్కింది. కాఫీకూడా రుచించలేదు.

రాజేశ్వరరావు తనకు చేతనైనట్టు వంట చేశాడు. తనతోపాటు సుశీలనుకూడ భోజనం చేయమని బ్రతిమిలాడాడు.

సుశీల భీష్మించుకుని పడుకున్నది. తనకు రవ్వంత అయినా ఆకలిలేదు అన్నది. పైగా వాంతి వచ్చేట్టుగా వుందని చెప్పింది. కొంతసేపటికి నిజంగానే వాంతి చేసుకున్నది

రాజేశ్వరరావు ఇవాళ ఆఫీసు శలవు పెడదామని అనుకున్నాడు. కాని అలా అనుకుంటూ వుండగానే గుర్తుకొచ్చింది ఇవాళ వాళ్ళ ఆఫీసరు ట్రాన్స్ఫరు అయి వెళుతున్నాడు. పాత ఆఫీసరుకు

వీడ్కోలు, క్రొత్త ఆఫీసరుకు స్వాగతం చెప్పడానికి ఉద్యోగులు అందరూ కలసి పార్టీ ఇస్తున్నారు. శలవు పెడితే బాగుండదు అనుకుంటూ ఆఫీసుకు బయల్దేరాడు.

వెళ్ళబోయే ముందు సుశీల మంచం దగ్గరకు వచ్చి 'సుశీ! ఇప్పుడు నేను ఏమి చెప్పినా నీ మనసు కుదుట పడకపోవచ్చు. కాని ఒక్కమాట మాత్రం నిజం. నేను నీకుగాని, మరెవ్వరికి గాని అన్యాయం చేయ లేదు, చేయను... ఆఫీసుకు వెళ్ళగానే మీ వూరికి టెలిగ్రాం ఇస్తాను. బహుశా రేపు గాని టెలిగ్రాం చేరదేమో. మీ వూరికీ టెలిగ్రాఫు ఆఫీసు చాలా దూరం గదా! రేపు రాత్రికి బస్సులో బయల్దేరి ఎల్లుండి తెల్లవారే సరికి మీ అమ్మగారు వస్తారు. అందాకా నీవు ప్రశాంతంగా వుంటే ఆ ఆ తర్వాత అన్నీ చక్కబడతాయి,' అని చెప్పి మరీ వెళ్ళాడు.

రాజేశ్వరరావు ఆఫీసుకు వెళ్ళిన తరువాత సుశీల లేచి తలుపులైనా మూయ లేదు వోపిక లేదేమో!

పావుగంట గడిచేసరికి వరండాలో మధురమైన పిలుపు వినవచ్చింది, 'ఏమండీ! పడుకున్నారా?' అని.

సుశీల తూలుతూ వెళ్ళింది వాకిలి దగ్గరకు.

ప్రక్క వాటాలో దిగిన ప్రియంవద వరండాలో నిలబడి వున్నది, ఆమె చేతిలో తెల్లగులాబి పువ్వు పుచ్చుకుని వుంది.

సుశీలను చూడటంతోటే ప్రియంవద ముందుకు అడుగు వేసింది. 'అయ్యో! తూలిపోతున్నారే, ఒంట్లో బాగా లేదా?' అంటూ ప్రియంవద సుశీల నడుము చుట్టూ చెయ్యి పోనిచ్చి పట్టుకుని తీసుకొచ్చి మంచం మీద పడుకోబెట్టింది. మంచానికి దగ్గరగా కుర్చీ లాక్కొని కూర్చున్నది.

సుశీల ఏమీ మాట్లాడలేదు.

ప్రియంవదకు కొంచెం వింతగాను, చిన్నతనంగాను అనిపించింది. అయితే సుశీలను నఖశిఖ పర్యంతం చూచిన తరువాత ప్రియంవద ముఖంలో చిరునవ్వు చిందులు త్రొక్కింది.

'అదా, విశేషం! మీరు ఇంత నీరసంగా వుంటే ఎందుకో, ఏమిటో నాకు పాలు పోలేదు. ఇప్పుడు తెలిసింది. మీరు ఎంత

అదృష్టవంతులండీ!' అంటూ ప్రియంవద సుశీల చెక్కిళ్ళు నిమిరింది. బలవంతాన లేవదీసి కూర్చోబెట్టి తాను తెచ్చిన తెల్ల గులాబీ పువ్వును సుశీల జడలో ముడిచింది.

సుశీల ఇంకా మౌనంగాను, దిగులుగాను వుండటం చూచి ప్రియంవద మరింత జాలిపడ్డది.

'మీకు వోపిక లేకపోయినా తెచ్చిపెట్టుకోవాలి. సర్దాగా మాట్లాడుతూవుంటే బాగుంటుంది. మీ అల్లిక సూదులు, వూలు వుంటే పట్టుకురారండి. మీ బంగారు బాబుకు స్వెట్టరు అల్లుదురుగాని, నేను ఒక మంచి డిజైనువేసి చూపిస్తాను' అన్నది ప్రియంవద.

'ఎందుకండీ, నన్ను అంత ఎగతాళి చేస్తున్నారు. నేను పట్టి పల్లెటూరు గొడ్డును. మా అమ్మ నాకు కుట్లు, అల్లికలు నేర్పలేదు. నేను మీలాగా కులాసాగా, చలాకీగా వుండటానికి నోచుకోలేదు.' యాష్ట పడుతూ మాట్లాడింది సుశీల.

'అదేమిటండీ, అలా అంటారు? నాకంటె మీరే ఎంతో అందంగావున్నారు. అల్లిక నేర్చుకోవడం ఎంత భాగ్యం! మీరు ఇప్పుడు మొదలుపెడితే మీబాబు పుట్టేసరికి స్వెట్టరు, టోపీ, మేజోళ్ళు ఎన్నో అల్లుకోవచ్చు?'

తెల్లగులాబి

నిండు మనస్సుతో ప్రియంవద పలికిన మాటలకు బదులుగా బరువు గుండెలతో యాష్టపడటం తప్ప మనసిచ్చి మాట్లాడలేదు సుశీల.

ప్రియంవద చిన్నబుచ్చుకుని వెళ్ళిపోయింది.

సుశీల గదిలోనుండి మూలుగు వినిస్తోంది. ప్రక్కవాటాలోవున్న ప్రియంవదకి శేఖరంలకు స్పష్టంగా వినిపిస్తున్నది.

మూలుగు వినిపిస్తున్నా మళ్ళా చొరవ తీసుకుని సుశీలదగ్గరకు వెళ్ళడానికి మనస్కరించలేదు ప్రియంవదకు.

కాని శేఖరం వుండబట్టలేక ప్రియంవదతో, 'చూడు ప్రియంవదా! మన ప్రక్కవాటాలో మూలుగు వినిపిస్తున్నది నువ్వు ఇంతకుముందే వెళ్ళిచూచి వచ్చావుగదా, ఆమెకు వొంట్లో బాగాలేదా? ఇంట్లో ఎవరన్నా వున్నారా మరి?' అన్నాడు.

'అవును. నేను ఇందాక చూచివచ్చినప్పుడు ఆమె ఒక్కతే వుంది. పైగా ఆమె వట్టిమనిషికాదు.'

'మరైతే అలా చూస్తూ వూరుకుంటే ఎలా? పద, నేనూ వస్తాను.' అంటూ శేఖరం ముందు బయల్దేరాడు.

ప్రియంవద, శేఖరంలు సుశీల గదిలోకి వచ్చేసరికి ఆమె మంచం మీద పడుకుని తపన పడుతున్నది. పడుకోలేకుండా, కూర్చోలేకుండా వున్నది.

'నువ్వు ఆమెను చూస్తూ వుండు. నేను వెళ్ళి డాక్టరును పిలుచుకొస్తాను' అన్నాడు శేఖరం.

'ఉండండి. ఆమె పరిస్థితి చూస్తూ వుంటే డాక్టరు ఇక్కడకు వచ్చి చేయగలిగింది ఏమీ వుండదేమో అనిపిస్తున్నది. మీరు రోడ్డు మీదకు వెళ్ళి అక్కడ ఇరానీ హోటలునుండి నిలోఫర్ హాస్పిటల్‌కు ఫోను చేయండి వాళ్ళు అంబులెన్సు పంపుతారు' అని చెప్పి శేఖరాన్ని పంపింది ప్రియంవద.

పొరుగింట క్రితం పలకరించితే ఏవగించుకున్న సుశీల ఇప్పుడు ప్రియంవదను చూడగానే ముఖం నల్లకప్పు వేసుకుపోయింది. సుశీల కళ్ళల్లో నీళ్ళు తిరిగినాయి.

'నాకు ఏమీ తెలియడంలేదు భగవంతుడా! నాకు ఈ అవస్థ ఎందుకు తెచ్చిపెట్టావ్' అంటూ కన్నీరు కార్చింది సుశీల.

'గాభరా పడకండి. మీవాళ్ళు ఎవరూ లేరని మీరు దిగులు పడకండి. ఇరుగు పొరుగు మేము వున్నాం.' అంటూ సుశీలను తన వడిలోకి తీసుకుంది ప్రియంవద. గుండెలకు హత్తుకున్నది. తల నిమిరింది.

'అన్నట్టు మీ వారి పేరు, ఆఫీసు చెప్పండి. శేఖరం చేత టెలిఫోను చేయించి పిలిపిద్దాం' అని అడిగింది ప్రియంవద.

సుశీల సమాధానం చెప్పింది.

ప్రియంవద ఏవి తొణకలేదు, బెణకలేదు.

శేఖరం తిరిగి రాగానే అతనికి చెప్పింది ఆఫీసుకి ఫోను చెయ్యమని.

మరి అయిదు నిముషాల్లో ఆంబ్యులెన్సు వ్యాను వచ్చి వాకిలి ముందు హారను మ్రోగించింది.



...నికులు మారు వేషాలతో పారిపోవ ప్రయత్నిస్తున్నారు' — వార్త.

నిలోఫర్ హాస్పిటల్ చేరుకోగానే సుశీలను డాక్టరు పరీక్షచేసి సరాసరి లేబరురూముకు పంపించింది.

టెలిఫోనువార్త అందుకున్న రాజేశ్వరరావు ఆఫీసునుండి హడావుడిగా నిలోఫర్ హాస్పిటల్‌కు వచ్చాడు. ఎంక్వయిరీలో కనుక్కున్నాడు. అతను చెయ్యగలిగిందల్లా వెయిటింగ్ హాలులో కూర్చోవటమే!

లోపల లేబరు రూములో డాక్టరు వచ్చి సుశీలను మళ్ళీ పరీక్షచేసింది. 'షి సోంట్‌బి ఏబుల్‌టు కీప్' అని ప్రక్కనున్న ప్రియంవదతో చెప్పింది. సిస్టరును పిలిచి ఇన్స్ట్రుమెంట్సు సిద్ధం చేయమని చెప్పింది డాక్టరు.

ఒకగంటలో సుశీల నిన్నటి ఉదయం వరకూ కలలు కనిన బంగారుపాప రూపం లేని ముక్కలై బక్కెట్టులో పడ్డది.

తరువాత సుశీలను వార్డులోకి పంపింది డాక్టరు.

సుశీల స్పృహతప్పి పడుకున్నది. ప్రియంవద సుశీలను కనిపెట్టుకుని వార్డులోనే వుండిపోయింది.

వార్డు క్రిక్కిరిసి వుంది. కొంతమంది పేషంటులను నేలమీదనే పరుపులువేసి పడుకోబెట్టారు. 'మేం జాగ్రత్తగానే చూచుకుంటాం. మీరు ఇంటికి వెళ్ళవచ్చు' అని సిస్టరు చెప్పినప్పటికి ప్రియంవద ఆ రాత్రి వార్డులోనే సుశీలను కనిపెట్టుకుని వుంది.

తెల్లవారింది.

దూరంగా చెట్లమీద పక్షుల కిలకిలా రవం వింటూ, ఎదురుగా కిటికీ అద్దాల గుండా చొచ్చుకొస్తున్న వెలుతురును చూస్తూ లేచి కూర్చున్నది సుశీల.

అప్పటికి అయిదునిముషాల ముందు ప్రియంవద ముఖం కడుక్కోవడానికి బాత్‌రూముకు వెళ్ళింది.

స్వచ్ఛమైన సుశీల కళ్ళు ప్రియంవద కోసం నలుమూలలా వెతుకుతున్నాయి. అలా వెతుకుతూ ఒకసారి దృష్టి బాత్‌రూము వైపుకు మరలింది. బాత్‌రూమునుండి బయటకు వస్తున్న వ్యక్తిని చూచింది. ఆ వ్యక్తి ముఖం విప్పారిన తెల్లగులాబీలా కనిపించింది సుశీలకు. ●

ధీమంతులు—మూర్ఖులు



బులుసు వెంకటరమణయ్య—ధర్మపథం

చిన్నయసూరి నీతిచంద్రికలో స్నేహం విలువను వివరిస్తూ 'సంసార విషవృక్షమునకు అమృతతుల్యములగు ఫలములు రెండు; కావ్యామృత రసపానమొకటి; సజ్జనసంగతి యొకటి' అని చెప్పివున్న సంగతి అందరికిన్నీ తెలుసు. అయితే—యీ విషయాన్ని అందరూ గ్రహించలేరు. బుద్ధిమంతులైన వారే దీన్ని గ్రహించి ఆయనతో ఏకీభవిస్తారు.

ప్రతివారికీ జన్మించిన తర్వాత కొంత కాలం జీవించి వుండడం తర్వాత మరణించడం సహజం. జీవనప్రమాణంలో మాత్రం తేడా వుంటుంది. కొందరు కొద్దికాలమే జీవించవచ్చు. కొందరు నడిమి వయస్సులో మరణించవచ్చును. కొందరు నూరేండ్లదాకా బ్రతికియుండవచ్చును బ్రతికి ఉన్నన్నాళ్ళూ ఊరికే ఉండడం ఎవ్వరికీ సాధ్యంకాదు. ఏదోవిధంగా కాలాన్ని గడపవలసి ఉన్నది.

అలా కాలాన్ని గడపడంలో రెండు విధాలు కానవస్తున్నవి. బుద్ధిమంతులు అనుసరించే పద్ధతి ఒకటీ; మూర్ఖులు అవలంబించే మార్గం ఒకటిన్నీ. ధీమంతులు తమ తీరిక సమయంలో సద్గ్రంథాలను చదివిగాని, ఇతరులవల్ల వినిగాని ఆనందిస్తూ కాలం గడుపుతారు.

మూర్ఖులకు ఇది రుచించదు. ఏ జూదం ఆడడమో, లేకపోతే ఏదో నెపం పెట్టుకుని యితరులతో జగడమాడడమో చేస్తారు. లేదా సోమరిపోతువలె నిద్రపోతారు. ఈవిధంగా వాళ్ళకి కాలం గడుస్తుంది.


ఈ విషయాన్నే నీతివేత్తలయిన పెద్దలిలా చెప్పారు.

'కావ్యాలాప సుఖేనైవ
కాలో గచ్ఛతి ధీమతాం
వ్యసనేన చ మూర్ఖాణాం
నిద్రయా కలహేన చ.'

'బుద్ధిమంతులైన వారికి కావ్యాలాపం వల్ల కలిగే ఆనందంతోనే కాలం గడుస్తుంది. మూర్ఖులకు వ్యసనంచేతగాని, నిద్రపోవడంవల్లగాని, కలహంవల్లగాని కాలం గడిచిపోతుంది' అని దీని అర్థం.

ఇక్కడ 'కావ్యం' అంటే కేవలం కావ్యాన్ని మాత్రమే గ్రహించకూడదు. గ్రంథాన్నే గ్రహించాలి. అందులోనూ సద్గ్రంథాన్నే గ్రహించాలి. అది పురాణం కావచ్చు, ఉపనిషత్తు కావచ్చు, ఇతిహాసం కావచ్చు, కావ్యం కూడా కావచ్చు. ఏ గ్రంథాన్ని తీసుకున్నా, అది ఉపయోగకరమైనదిగా ఉండాలి. ఏవిధంగానైనా కొంత జ్ఞానాన్ని ఇచ్చేదిగా ఉండాలి. ●

సీరియల్



గూడుచేరిన పక్షులు

యర్రం చంద్రశేఖరం

జరిగిన కథ

లక్షాధికారి గారాల ముద్దుబిడ్డ శశిరేఖ. తండ్రి ఆదరంతో తనతోపాటే మెడిసిన్ చదువుతున్న ప్రసాదును ప్రేమిస్తుంది. యుద్ధరంగంలో సైనికుల చికిత్సకోసం ప్రసాదు వెళ్తాడు. విరహంతో తల్లడిల్లుతున్న శశిరేఖను స్నేహితురాలు వాణి అనునయిస్తుంది.

3

ఆరోజునుండి వాణి సలహా పాటించాను. ప్రతిరోజూ కన్న ముందుగా లేచి నిత్యకృత్యాలు పూర్తిచేసుకొని నాన్నగారితో భోజనానికి కూర్చున్నాను. నా ముఖంలోని మార్పును గమనించి నాన్నగారు సంతోషపడ్డారు.

'ఏమ్మా! ఈ రోజు త్వరగా లేచినట్లుందే!'

'అవును నాన్నారూ...రోజూ యిలాగే లేస్తాను.'

'సంతోషంగా నవ్వుతూ, ప్రేలుతూ హుషారుగా కూడా ఉన్నావు. ఏమిటమ్మా [illegible]...? నీ ముఖంలో ఈ సంతోషం [illegible]లానికి చూస్తున్నాను'

[illegible]ం లేదు నాన్నారూ! ఊరికే పని [illegible] ప్రొద్దస్తమానం పడుకోవడం... ఒంటరిగా కూర్చుంటూ ఉండడం [illegible] ఆలోచనలతో చికాకు [illegible]గుతూ ఉంది. ఈరోజు నుండి మళ్ళీ [illegible]టలుకు రావాలనుకుంటున్నాను ... [illegible] కూడా... నా చదువు పూర్తి కానివ్వకుండానే అందుకున్నారు నాన్నగారు.

'తప్పకుండా రా తల్లీ! ప్రసాదు వెళ్ళిపోయాడు. అతను వెళ్లిన దగ్గర నుండి నీవు కూడా రావడం మానేశావు. ఒక్కడినీ యిబ్బందిపడుతున్నాను. నిన్ను యిబ్బంది పెట్టడం యిష్టం లేక ఈ విషయం నీతో చెప్పలేదు. ఇప్పుడు నీ అంతట నీవే వస్తానంటున్నావు. చాలా సంతోషం ... త్వరగా తెములు...వెడదాం...'

భోజనాలు పూర్తిచేశాము. నేను బట్టలు మార్చుకొని వచ్చేసరికి నాన్నగారు సిద్ధంగా ఉన్నారు. ఇద్దరమూ కారులో మా నర్సింగ్ హోంకు వెళ్ళాము. చాలామంది పేషేంట్లు అప్పటికే డాక్టరు కోసం ఎదురుచూస్తున్నారు. ఇద్దరమూ ఎవరి రూములోపలికి వాళ్ళం వెళ్ళాము. ప్రసాదు ఉండగా జరిగిన ఏర్పాటు యిది. నాన్నగారి రూములో ప్రసాదు నాన్నగారి సలహాలతో ప్రిస్క్రిప్షను వ్రాయడం. పేషెంట్లను ఎక్జామిన్ చేస్తూ నాన్నగారికి రిపోర్టు చేయడం. మరొక గదిలో నేను ఆడవాళ్లను చూడడం. నాకు తోచని కేసును నాన్నగారి దగ్గరకు పంపించడం. కొంతకాలం ఈ విధంగా జరిగింది. తదుపరి నాన్నగారు బాధ్యతలన్నీ ప్రసాదుపై ఉంచారు. వారు రావడం కూడా మానేశారు. మేమిద్దరమే వస్తూ ఉండేవాళ్ళం. నాకు అర్థం కాని కేసుల నన్నింటినీ చురుకుగా తెలియ చెపుతూ ఉండేవాడు ప్రసాదు.

'గుడ్‌మార్నింగ్ డాక్టర్! ఒక్కొక్కరినీ లోపలికి పంపించమంటారా?'

నా ఆలోచలకు అంతరాయాన్ని కలిగించింది నర్స్ రాధ. రాధ నాకన్న ఒకటి రెండు సంవత్సరాలు చిన్న. అయినా సహనం, చురుకుతనం, చొరవ ఈ సద్గుణాలన్నీ ఆమె సొత్తు.

'మార్నింగ్ రాధా! ఏమిటి విశేషాలు?'

'ఏమున్నాయి? ప్రసాదుగారు వెళ్ళిపోయినప్పటి నుండీ మీరు కూడా హాస్పిటలుకు రావడం మానివేశారు. వారు వెళ్ళడం ... మీరు మానడం...నాన్నగారికి వత్తిడి ఎక్కువైంది. ఎంతోమంది పేషెంట్లు రావడం మానేశారు; ఆలస్యం జరుగుతూ ఉన్నందువల్ల. ఒక్కరు ఎంతమందినని చూడగలరు? ఈరోజు మీరు మళ్ళీ రావడం మాకందరికీ ఎంతో సంతోషంగా ఉంది. మళ్ళీ హాస్పిటలు ఎక్కువమంది పేషెంట్లతో కళకళలాడుతుందని ఆశిస్తాను.'

'సరే ఒక్కొక్కరినీ లోపలికి పంపించు.'

రోగులు వరుసగా రాసాగారు. వారిని పరీక్షచేస్తూ ప్రిస్క్రిప్షన్సు వ్రాయడంతో కాలమే తెలియలేదు నాకు. పేషెంట్లు పల్చబడ్డారు. ఒక్క క్షణం విశ్రాంతిగా కుర్చీలో వెనుకకు వాలి కూర్చున్నాను. ఇంతలో ఒకమ్మాయి గాభరాపడుతు లోపలికి వచ్చి నా కాళ్ళు పట్టుకుని భోరున ఏడవసాగింది. ఆ అమ్మాయి వెనుకనే రాధ కూడా వేగంగా లోపలికి వచ్చింది.

'లేమ్మా... సంగతేమిటో చెప్పు. భయపడకు నేమున్నాగా!'

మెల్లిగా లేవనెత్తి ఎదురుగా కుర్చీలో కూర్చోబెట్టాను, ఏడుపు కొద్దిగా మానింది. ఎక్కిళ్ళు మాత్రం తగ్గలేదు. ఏడ్చి...ఏడ్చి...నీటితో చారలు కట్టి ఉన్నాయి కళ్ళు. వయసు షుమారు పన్నెండు, పదమూడు మధ్యలో ఉంటుంది. యౌవ్వనం ప్రారంభ దశలో ఉంది. ఎర్రని రంగు చింపిరి జుట్టు. మాసిన గుడ్డలు చూడడానికి అసహ్యంగా ఉన్నాయి. అయినా ఆ ముఖంలో మాత్రం కళ ఉట్టిపడుతూ ఉంది, చూడడానికి ముచ్చటగా ఉంది. ఆ అమ్మాయి ఏడ్పు తగ్గిపోయింది. భయం కూడా తగ్గిన సూచనలు కనిపించాయి.

'ఇక చెప్పమ్మా! ఏం జరిగింది? ఎందుకలా ఏడుస్తున్నావు? తప్పుకదూ! అలా ఏడ్వవచ్చా...?'

'ఏం చెయ్యమంటారు? అమ్మకేమో జబ్బు ఎక్కువైంది. నాన్నేమో పట్టించుకోడు. పైగా రాత్రిళ్ళు త్రాగి వచ్చి వండలేదనీ, తను రాగానే వడ్డించలేదనీ తంతాడు. ఈ మధ్య బొత్తిగా నీరసించి పోయింది అమ్మ. మంచం మీద నుండి కూడా సరీగా లేవలేక పోతూ ఉంది. నాన్న రాత్రి కూడా తాగి వచ్చాడు. నేను వంట చేశాను. భోజనానికి కూర్చున్నాడు ... తింటూ తింటూనే కంచం ఎత్తేశాడు; వంటకాలు బాగాలేవని నన్ను తిట్టాడు. అమ్మను మంచం పైనుండి లేపి కాలితో తన్నాడు. ఎటో వెళ్ళిపోయాడు. రాత్రి నుండి అమ్మ మాట్లాడడం లేదు. జ్వరం పేలిపోతూ ఉంది. మీరు రక్షించాలి.' ఎక్కిళ్ళు పడుతూ అంతవరకు చెప్పి మళ్ళీ కాళ్ళమీద పడబోయిందా అమ్మాయి. ఆ అమ్మాయి ప్రయత్నాన్ని వారించాను. నాన్న గారితో చెప్పి రాధను వెంట తీసుకొని ఆ అమ్మాయి దారి చూపిస్తూ ఉండగా కారులో వెళ్ళాను.

అక్కడ పరిస్థితి చూసిన తర్వాత నా మనసు ఎంతో బాధపడింది, జాలితో నిండి పోయింది. ఇల్లు మామూలుగా ఉంది ... పెంకుటిల్లు... చాలా పాతదీ. గోడలకు సున్నం ఊడిపోయి మరకలుగా ఉంది. ఇంటి నిండా చెత్త చెదారమూ అంతా అపరిశుభ్రంగా ఉంది. ఒక గది ... ఆ గది ప్రక్కగా యింకొక చిన్నగది. అది బహుశా వంటగది అయి ఉంటుంది. పొగచూరి బూజు వ్రేళ్ళాడుతూ ఉంది. పెద్ద గది మధ్యలో కుక్కి మంచంలో ముష్టి



గూడుచేరిన పక్షులు

వీళ్ళు దాటిన, వదలి పడి ఉంది. ఆమెనే ఈ అమ్మాయి తల్లి అని ఊహించాను. దగ్గరకు వెళ్ళి చూశాను...పరీక్ష చేశాను. జ్వరం తీవ్రంగా ఉంది. పైగా గర్భవతి కూడా! నీరసం వల్ల సరైన పోషణ లేక రక్తం తక్కువగా ఉంది. ఆ అమ్మాయి చెప్పినట్లుగ స్పృహ తప్పి పడిపోయి ఉంది. జాగ్రత్తగా పరీక్షచేసి, ఆ అమ్మాయి వైపు తిరిగి.

'అమ్మాయి...! ఇటు చూడమ్మా...నీ పేరేమిటి?'

దీనంగా తలవంచుకొని గాభరా వల్ల బాధ పడుతూ ఉన్న ఆ అమ్మాయిని ప్రశ్నించాను.

'నా పేరు లక్ష్మి...అమ్మ పేరు కమల.'

'చూడమ్మా లక్ష్మీ...! మీ అమ్మకు ప్రాణభయమేమీ లేదు. ఈ పరిస్థితిలో మీ అమ్మను యిక్కడ ఉంచడం మంచిది కాదు. ఆస్పత్రికి తీసుకువెడదాం. ఒకటి రెండు రోజులలో నయమౌతుంది. ఏమంటావ్ ?'

సూటిగా నా కళ్లల్లోకి చూడలేక, తల వంచుకొని మెల్లిగా 'డాక్టరుగారూ! మేము పేదవాళ్లం. ఏమీ యివ్వలేము. మీకు ఆ మాట ఎలా చెప్పాలో తోచడం లేదు.'

పై మాట అంటూ ఆ అమ్మాయి తన దృష్టిని తల్లిపై ఉంచింది. తల్లి చేతికి ఉన్న జత బంగారు గాజులపై ఆ అమ్మాయి చూపు అకస్మాత్తుగా నిలిచింది. వెంటనే వాటిని ఆమె చేతినుండి తీసి నా పాదాల ముందు ఉంచింది.

'వీటిని మించి మావద్ద ఏమీ లేవు. ఇక మీరే దిక్కు—మా అమ్మను కాపాడండి. ఇక ఆ భారమంతా మీదే!'

'ఇప్పుడవన్నీ ఎందుకమ్మా? ముందు అమ్మను ఆస్పత్రికి చేర్చుదాం. ఆ తర్వాత ఆ విషయాలన్నీ మాట్లాడుకుందాం...'

రాధ...నేను ఆ అమ్మాయి సహాయంతో కమలను కారులో చేర్చాను. హాస్పిటలు చేరిన తర్వాత స్ట్రెచర్ సహాయంతో ఆమెను [illegible] పై చేర్చాము. ఆలస్యం జరుగకుండా [illegible] చేయవలసిన చికిత్స నాన్నగారి సహా[illegible] జరిపి నా గదికి వచ్చాను. లక్ష్మి [illegible]నుసరిస్తూ వచ్చి నేను కూర్చోగానే జత తీసుకొమ్మని చూపించింది. [illegible] దగ్గరే ఉంచమ్మా.'

'వద్దండీ! నా దగ్గర ఉండడం మంచిది కాదు. నాన్న చూస్తే గుంజుకుంటాడు. ఈ ఆపత్సమయంలో మాకు అవి తప్ప ఆస్కారం లేదు. దయచేసి మీ దగ్గరే ఉంచండి.' అని ఒక్కక్షణం ఆగి మళ్లీ 'అమ్మకు తప్పకుండా నయమౌతుందంటారా?' ఆ గాజులు నా చేతికిచ్చి బాధగా నన్ను చూస్తూ ప్రశ్నించింది.

'ఏం ఫర్వాలేదమ్మా! రెండు మూడు గంటలలో తెలివి వచ్చి నీతో మాట్లాడుతుంది కూడా! ఏం భయపడకు...' గాజుల నందుకుంటూ ధైర్యం చెప్పాను.

ఒకటి రెండు రోజులలో కమలకు కొద్దిగా కులాస చిక్కింది. మరొక నాలుగు రోజులు గడిచాయి. కమలకు క్రమంగా ఆరోగ్యం చేకూర నారంభించింది. ఒకరోజు ఇన్‌పేషంట్లను మామూలుగా పరీక్షచేస్తూ రాధకు మందులు వాడే విధానాన్ని వివరించ సాగాను. కమల ఉన్న గదినుండి ఏవో కేకలు వినిపించి ఆదుర్దాగా అటువైపు నడిచాను. అక్కడి దృశ్యం హృదయవిదారకంగా కనుపించింది.

'నీకు రోగం కుదిరింది గదే...! ఇంటికి వచ్చేయ్! నాకెవడు వండిపెడతాడనుకుంటున్నావు? బద్మాష్...చంపేస్తాను ఏమను కుంటున్నావో?'

ఎర్రటి కళ్ళు, చింపిరి జుట్టు, మాసిన గుడ్డలు...అంతా రవుడీ వేషం. త్రాగిన మైకంలో మంచంపై ఉన్న కమలను చేయిపట్టి బలవంతంగా లాగుతున్నాడు. అతనిని సీత భర్తగా ఊహించాను. బాగా త్రాగిన మైకం...తూలుతున్నాడు...వణుకుతున్నాడు. ఎంతమంది పట్టుకున్నా ఆగడం లేదు. అలాగే ఒకటి రెండు నిముషాలు వాగి, వాగి, ఆయాసంతో పడిపోయాడు. నా ప్రక్కనే నిల్చొని ఇదంతా ఆశ్చర్యంగా గమనిస్తూ ఉన్న రాధ 'డాక్టర్! ఈవిధంగా ప్రవర్తించే నరరూప రాక్షసులను భగవంతుడు కూడా క్షమించడు. ఇటువంటివాళ్ళను చూస్తే నాకు భయం. అసహ్యం. బోయ్‌ని పిలిచి బయటికి ఈడ్చేయమంటాను. లక్ష్మి ఎటుపోయిందో కనుపించడంలేదు.

'అమ్మా...! అంత పని చేయకండి. మీకు పుణ్యముంటుంది. నా భర్త చాలా మంచి వాడు. త్రాగినప్పుడు మాత్రం ఆ విధంగా ప్రవర్తిస్తాడు. మైకంలో తప్ప ఆ విధంగా మాట్లాడడు. దయ ఉంచి ఆ మైకం వదిలేంతవరకు ఆయనగారినేమీ చేయకండి. మీకు దండం పెడతాను.' దీనంగా రాధను చూస్తూ వాపోయింది కమల.

'రాధా! ఇతని మైకం వదిలిన తర్వాత నా దగ్గరకు ఒకసారి తీసుకొనిరా.'

వరుసగా రోగులనందరినీ చూసి నా రూముకు వెళ్ళాను. నాకు పై సంఘటన బాధను కలిగించింది. ఎంతమంది సోదరీ మణులు యిటువంటి భర్తలతో ఎన్ని బాధలు పడుతున్నారో? ఆ ఆలోచన నా శరీరాన్ని భయంతో జలదరింపజేసింది. రోగులు రావడంతో నా ఆలోచనలు కట్టిపెట్టి వారిని పరీక్షిస్తూ మందులు వ్రాయడంలో ఆ పూట గడిచిపోయింది. హృదయ భారంతో నాన్నగారితో కలిసి భోజనానికి యింటికి వెళ్ళాను.

ఒక అరగంట ముందుగానే నర్సింగ్ హోంకు బయలుదేరాను. సాయంత్రం 5 గంటలకే వస్తున్న నన్ను చూసి ఆశ్చర్య పడింది నర్సు రాధ.

'ఈ రోజు యింత త్వరగా వచ్చారేం డాక్టర్ ?'

'మరేం లేదు రాధా! కమల భర్తతో మాట్లాడాలని...'

'మీరు వెళ్ళిన తర్వాత మూడు, మూడున్నర ప్రాంతంలో మేలుకున్నాడా ప్రబుద్ధుడు. జరిగినదంతా భార్యద్వారా విన్నాడు. బాధపడుతున్నాడు. మీతో మాట్లాడి క్షమాపణ కోరగాని వెళ్ళనంటూ అలాగే మీకోసం ఎదురు చూస్తూ కూర్చున్నాడు...'

'అలాగా...! లోపలికి తీసుకు రా! మాట్లాడుదాం.'

నా గదిలో ఎదురు చూస్తూ కూర్చున్నాను. రాధ అతనిని వెంట తీసుకువచ్చింది. నేలచూపు చూస్తూ, వంచినతల ఎత్తకుండా ఒక ప్రక్కగా నిలుచున్నాడతను. అతనివైపు జాలిగా చూస్తూ, కూర్చోవలసిందని సంజ్ఞచేశాను. నా ఎదురుగా కూర్చున్నాడు. నా ముఖంలోకి చూడడానికి నాతో మాట్లాడడానికి ఎంతగానో బాధ పడుతున్నాడు. అతనిముఖంలో పశ్చాత్తాపం స్ఫుటంగా కనుపిస్తూ ఉంది.

'చూడండి...మీపేరు...?'


'.................'

'బాధ పడకండి ... జరిగిందేదో జరిగిపోయింది...' ఊరట కలిగించడంతో కన్నీరు కార్చాడు.

'డాక్టర్!...నేను పాపిని. సంతోష సాగరంలో మునిగి తేలుతున్న నా సంసారాన్ని దుఃఖభాజనంగా మార్చుకున్నాను. అందుకు కారణం? దుష్టస్నేహం! మీరు నా కుటుంబానికి చేసినమేలు ఈ జన్మలో మరిచిపోలేను...నన్ను క్షమించండి...'

'ఇంతకూ మీపేరు చెప్పలేదు. మీరేం చేస్తూ ఉంటారు?'

'నాపేరు కృష్ణ. నేను కలెక్టరు ఆఫీసులో క్లర్కుగా పనిచేస్తూ ఉండేవాడిని. నీతి నిజాయితీ ఉన్నవాడినని పేరు సంపాదించుకున్నాను. నా స్నేహితుడొకడు నాతో కాని పని ఒకటి చేయించాలని ప్రయత్నం చేశాడు. డబ్బాశ చూపాడు. ఎన్నో విధాల ప్రయత్నించాడు. నా బంధువులతో చెప్పించి చూశాడు. అతను ఎన్నివిధాల ప్రయత్నించినా నేను ఏమాత్రం లొంగలేదు. ఆవిధంగా కొంతకాలం జరిగిపోయింది. ఒకరోజు నేను ఆఫీసునుండి బయట పడగానే నాకోసం కాచుకొని ఉండి ఒక గంటసేపు వేధించాడు. ఆరోజు నిష్కర్షగా చెప్పివేశాను; నాతో ఆ పని జరగదని. మనిషి మారినట్లు కనుపించాడు. ఇంత కాలం నన్ను బాధ పెట్టినందుకు క్షమాపణ కోరాడు. ఈవిషయం మన స్నేహానికి ప్రతిబంధకం కాగూడదని ప్రార్థించాడు. బతిమాలాడు. అతని బారినుండి తప్పించుకోవడానికి అతని మాటలన్నిటినీ సరేనని ఒప్పుకుంటూ అతనిదగ్గర శలవు తీసుకోవాలని ప్రయత్నించాను. సాధ్యపడలేదు. మెల్లిగా తీయటి కబుర్లతో నన్ను పొగుడుతూ హోటలుకు తీసుకువెళ్ళాడు. తనతోకలిసి టిఫినుచేస్తే తప్ప తనను క్షమించినట్లు కాదని బలవంతం చేశాడు. టిఫిను చేసిన తర్వాత డ్రింకని చెబుతూ నాతో బ్రాంది తాగించాడు. మొదటిగుక్క నన్ను ఉక్కిరిబిక్కిరి చేసింది...ఫర్వాలేదంటూ నాతో గ్లాసు పూర్తి చేయించాడు ... నాపతనం ప్రారంభమైంది. ఈహోటలు టిఫిన్లు డ్రింకులు నాకు అలవాటులేవు. వచ్చే జీతం కమలచేతికిచ్చి ఆమె యిష్టప్రకారం నడుచుకుంటూ ఉండేవాడిని. ఆమె చాలా తెలివైనది. నాకెటువంటి లోటు రానిచ్చేది కాదు. అవసర మొచ్చినప్పుడు తను పస్తులుంటూ నాకు కడుపునిండా భోజనం పెడుతూ ఉండేది. ఆ పరిస్థితులలో నాకు హోటలుకు వెళ్ళాలనే తలంపే కలిగేది కాదు నాకు కావలసిన ఫలహారాలు తనే యింట్లోచేస్తూ హోటలు టిఫిన్లు ఆరోగ్యానికి భంగకరమని హెచ్చరిస్తూ ఉండేది కమల. నన్నుమించిన అదృష్టవంతుడు లేడని ఎంతో పొంగిపోతూ ఉండేవాడిని.



పైకారణంగా నేను ఎప్పుడూ హోటలుకు వెళ్ళేవాడిని కాదు. అతనిని నమ్మాను. ఆరోజు ఒక్కగ్లాసుతోటే వదిలాడు నన్ను. మరోరోజు, ఇంకొకరోజు అలాగే నాపతనం కొనసాగింది. అతనిపని పూర్తయింది. నేను నాశనమయ్యాను. ఈ దురభ్యాసం నాకు పూర్తిగా వంటబట్టి రాత్రింబవళ్ళు మైకంలో ఉండసాగాను. తత్ఫలితంగా నాఉద్యోగం పోయింది. పర్యవసానం మీ రిప్పుడు చూస్తూనే ఉన్నారు. కమల ఆరోగ్యాన్ని లెక్కచేసే వాణ్ణికాదు. ఇష్టం వచ్చినట్లు ప్రవర్తించేవాణ్ణి. ఆమెను ఈ స్థితికి దిగజేర్చిన దుర్మార్గుడను నేనే. మత్తు వదలగానే మరెప్పుడూ తాగకూడదని అనుకుంటూ ఉంటాను. కాని ఆ నిర్ణయం ఎంతోసేపు నిలవదు. మళ్ళీ మామూలే! నా హృదయం యింత దుర్బలమైనందుకు ఎంతగానో వాపోతున్నాను డాక్టర్! నేనేంచేయాలో నాకర్థం కావడం లేదు...నన్ను మన్నించండి ... మీరు నా కుటుంబాన్ని ఆదుకున్నారు. మీకు ఎన్నో విధాల ఋణపడ్డాను. ఋణం తీర్చుకోలేను.' బాధతో తలవాల్చి కుర్చీలో కూర్చున్నాడు రామం.

ఆ కథవిన్న నాహృదయం తల్లడిల్లింది. ఎటువంటి సంసారం... ఎలా మారింది? దుష్టస్నేహంవల్ల ఈపరిస్థితి. క్షణం ఆలోచించాను. మెరుపులాంటి ఆలోచన నామదిలో మెదిలింది. అతను చూస్తే సహృదయుడిలా ఉన్నాడు ప్రయత్నిస్తాను.

'మిస్టర్ కృష్ణ...! మీరు ఈ అలవాటు మానలేరా?'

'లేదుడాక్టర్! ఎంతగానో ప్రయత్నించాను. సాధ్యపడడంలేదు. ఏం చెయ్యమంటారు?' అతని ముఖంలో పశ్చాత్తాపం ఉట్టిపడుతూ ఉంది.

'మిస్టర్! మీ తాగుడు మానడానికి మీకు ప్రతిరోజూ మందిప్పిస్తాను తీసుకుంటారా?'

'నిజంగానా డాక్టర్! నేనెప్పుడూ వినలేదు. ఆవిషయం తెలిసుంటే ఏనాడో ఆ మందు తీసుకునేవాడిని దయచేసి ఆమందు యిప్పించండి.'

'అలాగే!'

బాధతో అటుప్రక్కగా వెళ్ళి ఒకసీసాలో

'మిక్చర్ కార్మేటివ్ తీసుకువచ్చాను. సీసా అతనికి యిస్తూ 'చూడండి...! ఇది మీ అలవాటుకు మందు. కాని మీ దృఢ నిర్ణయంకూడా చాలా ముఖ్యం. రోజుకు మూడుసార్లు ఈమందు త్రాగండి. ఒక్క పదిరోజులు త్రాగితేచాలు.'

'మీ ఋణం ఎన్నిజన్మలకైనా తీర్చుకో లేను డాక్టర్! వస్తాను.'

అతను వెళ్లిపోయాడు. కమలకు పూర్తిగా ఆరోగ్యం చేకూరింది. లేచి తిరగగలుగుతూ ఉంది. లక్ష్మి ఆనం దానికి అవధుల్లేవు. కృష్ణ పూర్తిగా మారి పోయాడు. కమలను అడ్మిట్‌చేసి నెల రోజులైంది. రేపు ఆమెను పంపించేస్తాను. కృష్ణకు నా మందు బాగా పనిచేసింది. మందు త్రాగుతున్నాననే ధైర్యంతో త్రాగుడు మానాడు కృష్ణ. నిజానికది త్రాగుడు మాన్పేమందు కానేకాదు. అతని దృఢవిశ్వాసమే కారణం, అతని మార్పుకు. క్రితంరోజు వచ్చాడు. త్రాగుడు మాని వేసినట్లు నేనిచ్చినమందు బాగా పనిచేసి నట్లు చెప్పాడు. కృతజ్ఞతతో నన్ను పొగి డాడు అతనిని అభినందించాను. వాణితో చెప్పి, వాళ్లఫరంలో ఉద్యోగం యిప్పిం చాను నూతనజీవితం ప్రారంభించ వలసిం దిగా హితబోధ చేశాను. ఆనందభాష్పాలు రాల్చాడు. కృతజ్ఞత నిండిన చూపులతో నాకు థ్యాంక్సుచెప్పి వెళ్లిపోయాడు.

కమల ఈరోజే యింటికి వెళ్లిపోతుంది. నాతో చెప్పి వెళ్లాలని కమల, లక్ష్మి నా గదికి వచ్చారు. వారిముఖాలలో ఉన్న ఆ తృప్తి ఆ ఆనందం నన్ను ఆనంద పరవశురాలను చేశాయి.

'డాక్టర్! మీరు దేవతలు. దయతో నా సంసారం నిలబెట్టారు' కాళ్లపై పడ బోతున్న ఆమెను ఆ ప్రయత్నంనుండి విరమింపజేసి కుర్చీలో కూర్చుండబెట్టాను.

'చూడమ్మా, యిందులో నేను చేసిందేమీ లేదు. డాక్టరుగా నా విధిని నేను నిర్వర్తిం చాను. అంతే...! నీ అదృష్టం బాగుండి నీ సంసారం బాగుపడింది.' అని లక్ష్మి వైపు చూస్తూ 'లక్ష్మి యివిగో అమ్మ గాజులు ... అమ్మను జాగ్రత్తగా తీసుకు వెళ్లు' అన్నాను.

నన్ను కృతజ్ఞత నిండిన చూపులతో చూస్తూ వెళ్లిపోయారిద్దరూ ... వారటు వెళ్ళగానే నాన్నగారు నన్ను పిలుస్తూ ఉన్నట్లు రాధ చెప్పింది. వారి గదికి వెళ్ళాను.

నన్ను చూడగానే 'జరిగిన సంగతంతా రాధ చెప్పిందమ్మా! చాలా సంతోషం ... ప్రసాదు కూడా యిటువంటి మంచి పనులు ఎన్నో చేశాడు. నీవు కూడా ఈ విషయంలో అతనికి ఏమాత్రం తీసిపోవని ఋజావు చేసుకున్నావు. ఈరోజు నాకు చాలా ఆనందంగా ఉంది. ఇక యింటికి వెడదాం...పొద్దుపోయింది.'

'అలాగే నాన్నారూ! పదండి వెడదాం...!'

ప్రసాదును గుర్తు చేయడంతో నా మన సులో తీయని ఊహలు నిండిపోయాయి. ఆ ఊహలను గుండెలలో భద్రపరుచు కుంటూ నాన్నగారి ననుసరించి కారెక్కాను.

(ఇంకా ఉంది)



వారఫలం

31-12-1971 శుక్రవారం మొదలు 6-1-1972 గురువారం వరకు

మేషం : వృత్తిలో అనుకూల వార్తలను వింటారు. ప్రయాణాలు ఫలిస్తాయి. పోటీవారితో గౌరవం లభిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి.

స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. విలాసవస్తువులు కొంటారు.

వృషభం : రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగా ఉంటాయి. స్థిరాస్థి వ్యవహారాల్లో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు.

మిథునం : వ్యాపారంలో ఆదాయం బాగుంటుంది. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

కర్కాటకం : అనవసరమైన శ్రమ కలుగుతుంది. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాలు బాగుంటాయి. ప్రయాణాలోచనలు చేస్తారు. విద్యావైజ్ఞానికరంగాల్లో మీ కృషి రాణిస్తుంది.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. అలంకార వస్తువులు కొంటారు.

సింహం : రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. నూతన విషయాలను తెల్సుకొంటారు. వారం మధ్యలో అధిక వ్యయం జరుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం ఆఖరులో వృత్తి వ్యాపారాల్లో అనుకూలత లభిస్తుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య : అధికారుల వలన జరగవలసిన వ్యవహారాలు బాగుంటాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. సాహసముతో కూడిన వ్యవహారాలు లాభిస్తాయి. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో మీరు శ్రమపడినా, ప్రయోజనం ఉండదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

తుల : వ్యాపారంలో నూతనావకాశాలు లభిస్తాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడుతాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు— బంధుమిత్రులను కల్సుకొంటారు. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.

వృశ్చికం : లాభం రావలసిన వ్యవహారాల్లో నష్టం రావచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వృత్తి వ్యాపారాల్లు బాగుంటాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. అన్ని వ్యవహారాల్లోను గౌరవ ప్రాబల్యాలు బాగుంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. పుణ్యకార్యాలు చేస్తారు.

ధనుస్సు : అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. వారం మధ్యలో ఆందోళన కలుగుతుంది. సాహసముతోకూడిన వ్యవహారాల్లో నష్టం వస్తుంది. వారం ఆఖరులో వృత్తివ్యాపారాలు తిరిగి బాగుంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. అనవసరమైన వ్యయం జరుగుతుంది.

మకరం : వ్యాపారంలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది. పోటీవారితో వాదప్రతివాదాలు తగవు. ప్రయాణాలు ఫలిస్తాయి. సమయానికి యేదో ఒక విధంగా డబ్బు చేతికి రాగలదు. వారం ఆఖరులో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది.

స్త్రీలకు— దైవకార్యాలు నెరవేరతాయి. విలాస వస్తువులు కొంటారు.


కుంభం : వృత్తిలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. రాజకీయ వ్యవహారాల్లో చికాకులు యేర్పడుతాయి. ఇతరుల నిమిత్తం శ్రమకు గురికాగలరు. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు లాభించగలవు.


స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం : సామాన్యమైన పనులకు కూడా మీరు యెంతో కృషి చేయవలసి వస్తుంది. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. మిత్రుల సహాయం లభిస్తుంది. అనవసరమైన సందేహాలు కలుగుతాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. బంధుమిత్రులను కలుసుకొంటారు.

—మహేష్




నాట్ (GNAT)
అమెరికా
చైనా

పెదకద

గాలిలో దీపాలు

వలివేటి నాగచంద్రావతి

(గత సంచిక తరువాయి)

కాలప్రవాహంలో రెండేళ్ళు కలిసిపోయాయి.

ఈ మధ్యలో నేను మళ్ళీ మావాళ్ళింటికి రావడం పడలేదు. కొత్త సంసారం దిద్దుకొనే మెళుకువలు నేర్చుకుంటూ, కొత్త బాధ్యతలకు అలవాటు పడుతూ, ఉక్కిరి బిక్కిరవుతోన్న నాకు వరలక్ష్మి చెలిమి నా జ్ఞాపకాల అడుగుపొరల్లో పడిపోయింది.

రేడియోలో ఏ రమ్మని కంఠమో, 'సావిరహే...' అంటో రాధావిరహాన్నో, 'చందన చర్చిత నీలకళేబర...' అంటో గోపీకృష్ణుని మోహనరూప వర్ణనో ఆలపిస్తే తప్ప వరలక్ష్మి నా తలపుల్లోకి రావటంలేదు.

అప్పుడు మటుకు, 'ఎలా వుందో వరలక్ష్మి? బహుశా అష్టపదులు మానేసి, లాలిపాటలు పాడుతూండవచ్చు. కలవారి కోడలయింది కాబట్టి తల్లిని కూడా తన ఇంటికే రప్పించుకుని వుండవచ్చు' అని ఏవేవో వూహిస్తూ వుండేదాన్ని.

నాన్నగారు నన్ను పంపమని ఉత్తరాల మీద ఉత్తరాలు గుప్పించిన మీదట, దయదలిచి, ఒక్కనెల మాత్రం ఉండే ఎగ్రిమెంటుతో నన్ను రైలెక్కించారు మావారు.

స్టేషన్లో నన్ను చూస్తూనే కళ్ళనీళ్ళు పెట్టేసుకుంది అమ్మ. బామ్మ మరీ అన్యాయం! అంత జనంలోనూ నన్ను కావలించుకుని ఉక్కిరిబిక్కిరి చేసేసింది.

'అబ్బే ఈ పెద్దవాళ్ళకి ప్రేమాభిమానాలు వెళ్ళబోసుకొనే ఆరాటమేగాని, మనసు బొత్తిగా తెలియవుకదా!'

[illegible] రోజులు ఏకధాటీగా రాత్రీపగలూ, [illegible]మం లేకుండా చెప్పుకుంటే [illegible] తరగలేదు. అమ్మ ఒడి [illegible] బామ్మ మరిచిపోయినవి అమ్మా ఒకరు విడిచి ఒకరు జంటకవుల్లా వంతులు వేసుకుని చెబుతూనే వుండేవారు.

ఆ కబుర్లలో బంధువులేనా, స్నేహితులేనా, పరిచయస్తులేనా, చుట్టుపక్కల వాళ్ళేనా ఎందరెందరి సమాచారాలో దొర్లిపోయాయి. ఒక్కనాటి యోగక్షేమాలా మరి ... రెండేళ్ల విశేషాలాయెను; ఎన్ని చెప్పుకున్నా ఏవో మిగిలిపోతూనే ఉన్నాయి.

ఉన్నట్టుండి గుర్తొచ్చింది తాయారమ్మ. చిత్రం! ఇన్ని సంగతులు మాట్లాడుకున్నాముగానీ తాయారమ్మ ప్రసక్తే రాలేదు.

తాయారమ్మ పేరెత్తేసరికి బామ్మ అయిష్టంగా మొహం పెట్టేసి లేచి వెళ్ళిపోయింది. అమ్మ ముక్తసరిగా, 'తాయారమ్మకేం బాగానేవుంది.' అనేసి ప్రసంగాన్ని మరో విషయంమీదికి మళ్ళించేసింది.

అమ్మమాట తప్పించడం గమనించని నేను, 'వరలక్ష్మికి పిల్లలా అమ్మా! ఎప్పుడయినా వస్తోంటుందా?' అనడిగాను ఆసక్తిగా.

'పిల్లాలేదూ—పీచుకాలేదు. వరలక్ష్మి ఇక్కడే వుంటోంది పాపం...' అమ్మ కంఠంలో సానుభూతి కురిసింది.

వక్కచూర డబ్బాలో తిరిగొచ్చిన బామ్మ అందుకుని, 'పాపమేమిటే పాపం... చేసుకున్న వారికి చేసుకున్నంత మహదేవా అనీ...ఒళ్ళు కొవ్వెక్కి కొట్టుకున్నందుకు అనుభవించక తప్పుతుందా...' అంటూ దీర్ఘం తీసింది.

'మీ రెన్నయినా చెప్పండి. ఆపిల్లకలాంటి వంకర బుద్ధులు వున్నాయంటే నమ్మను నేను. ఆ అమ్మాయి తలెత్తి గట్టిగా మాటాడ్డం ఎరగను నేను,' అమ్మ దృఢంగా అన్నది.

'అలాగనకు—బుద్ధావతారాల్లా కనిపించే వాళ్లే కొంపలు కూల్చేస్తారు. మీ మావగారి హయాంలో ఖూనీకోరు నొకణ్ణి చూశాన్నేను. కాషాయవస్త్రాలు కట్టి జపమాల తిప్పుతున్నాడు. ఇదేవిటండీ అంటే పెళ్ళాన్ని పీకపిసికి చంపేశాట్ట ... ఒట్టి రుద్రాక్ష పిల్లివాటం అవటా'ని చెప్పారు మీ మావగారు. అలాగే... ఉంటారమ్మా మేకవన్నె పులులు.' తన వాదన నెగ్గించుకోడానికి ఉదాహరణ సహితం ఎత్తి చెప్పింది బామ్మ.

వాళ్ళిద్దరి సంభాషణా నాకేమాత్రమూ అవగాహన కాలేదు.

'బామ్మ ఎప్పుడూ ఇంతే; ఆకుకి అందకుండా, పోకకు పొందకుండా, అసలు సంగతి తేలకుండా, గంటలగ్గంటలు మాటలు పెంచేసి ఎదుటివాళ్ళని సస్పెన్సులో పడెయ్యటం బామ్మ కలవాటే. సహవాస దోషంవల్ల కాబోలు అమ్మకి గూడా ఆ చాదస్తం కొంచెం అంటింది' అనుకున్నాను.

కాకపోతే నేను వరలక్ష్మి సంగతి అడగటమేమిటి...ముద్దాయివైపు ప్లీడర్లా అమ్మా ప్రాసిక్యూషన్ లాయర్లా బామ్మా ఈ వాదులాటేమిటి?

'ఇంతకీ మీరు మాట్లాడేది ఏమిటి? వరలక్ష్మి కేమయిందీ?' అన్నాను. వూరుకుంటే వాళ్ల వాగ్వాదం ఇంకెంతసేపు సాగుతుందోనని భయపడుతో.

'ఏమవుతుందీ...? కనకపు సింహాసనమునా ... అని అర్హత లేనివారిని అందలమెక్కిస్తే ఇంకేమవుతుంది? ఇదిగో ఇలాగే పెడతోవలుపట్టి మళ్ళీ నడివీధికే వస్తారు.'

బామ్మ ధోరణికి నా సహనం చచ్చిపోతున్నా, కుతూహలం అణచుకోలేక, నువ్వన్నా కరుణించమన్నట్టు అమ్మవంక చూశాను.

అమ్మ ఒక్కక్షణం వెనకా ముందాడి నింపాదిగా, 'వరలక్ష్మిని పెనిమిటి వదిలేశాడట. ఏడాదినించీ తల్లిదగ్గరే వుంటుంది' అన్నది.

'ఆ ... ఎందుకూ?' అన్నాను నేను చకితురాలినవుతూ

'ఎందుకేమిటే? తిరుగుబోతుని ఎవడేలుకుంటాడేం? మగాడన్నవాడు దేన్నయినా సహిస్తాడుగానీ పెళ్ళాం నీతిమాలినదన్న అపకీర్తిని భరించగలడా? వాళ్ళింకా మర్యాదస్తులు కాబట్టి గౌరవంగా సాగనంపారు,

మరొకళ్ళయితే ఏ చెయ్యో కాలో విరిచి పంపేవాళ్ళు' నీతి బాహ్యులమయిన వారికా శిక్ష తగినదే అనీ, వాళ్ళని దయదలచటమే పొరబాటనిన్నీ తన అమూల్యాభిప్రాయాన్ని వెల్లడించింది బామ్మ. మా బామ్మ జడ్జిమెంటులో నేరస్తులపట్ల కనికరమనేది మచ్చుకు కూడా కనిపించదు.

లిప్తపాటు నా మెదడు పనిచెయ్యటం మానుకుంది. వరలక్ష్మి తిరుగుబోతా? నీతి మాలినదా? పెద్దతనం వచ్చి బామ్మకు మతి స్థిరం తప్పలేదు కదా?

'నిజమేనా అమ్మా ?' అమ్మని కుదుపుతూ అడిగాను నమ్మలేక.

'అలాగనే అనుకుంటున్నారు ఇక్కడందరూ' నిర్లిప్తంగా అన్నది అమ్మ.

నా భావనలో ఈ 'అందరూ' అనేవాళ్ళు సాధారణంగా చేతినిండా పనిలేని పదిమంది అమ్మలక్కలయి వుంటారు. వాళ్ళు స్వయంగా స్థాపించిన లోకాభిరామాయణపు హైకోర్టులో ముద్దాయిలుగా ప్రవేశపెట్టబడేవారు బహుదురదృష్టవంతులు.

వీళ్ల అనుమానాలకి ఆధారాలక్కరలేదు; రుజువు సాక్ష్యాల ప్రమేయం లేదు; వీరికున్న హక్కులు అపారం; నేరాన్ని మోపేవాళ్ళూ వీరే; దాన్ని స్థిరపరిచేవారూ వీరే; ఆఖరికి శిక్ష విధించేవాళ్ళూ వీరే. వీరి తీర్పుకిక అప్పీలు లేదు. వీరి నోళ్ళల్లో పడినవారికిక విముక్తి లేదు. వారి గతి అధోగతే. ప్రస్తుతం వీరి కోరల్లో [illegible]తున్న అభాగ్యురాలన్నమాట వరలక్ష్మి.

'అసలు కల్లాకపటం తెలియని అమాయకురాలు. వరలక్ష్మిమీద అభాండాలువేసే అవకాశం ఈ లోకులకెలా చిక్కింది?' అనే నా ప్రశ్నకు సమాధానంగా—

బామ్మని ఏమార్చి, అమ్మని బెల్లించి అడిగి రాబట్టి గరిగిన సమాచారమిదీ—

వరలక్ష్మి అత్తవారింటికి వెళ్ళి ఏడెనిమిది నెలలు గడిచిన అనంతరం కూతురి దగ్గర నించి రమ్మని ఉత్తరం వచ్చిందంటూ వో నాడు బయలుదేరి వెళ్ళిందట తాయారమ్మ. పదిహేను రోజులు తరవాత వరలక్ష్మిని వెంటబెట్టుకు ఒచ్చేసిందట.



ఒచ్చిన మరునాడు సోమావధాన్లు గారితో ఏదో తగవు పడటం, 'మిమ్మల్ని నమ్మి నందుకు, నన్నూ నా కూతుర్నీ మోసంచేసి గోతిలోకి తోసారనీ, దాని కాపురం బగ్గం పాడయి పోయిందనీ నిష్ఠూరాలాడుతూ తాయారమ్మ ఏడవటం ఒకరిద్దరు విన్న వాళ్ళు ఉన్నారు గానీ, ఆ వార్త కంటే స్థిరంగా నిలబడిపోయింది మరో కథ. దాన్ని వ్యాపింప చేసిన పుణ్యం సోమావధాన్లగారి భార్యది.

ఆవిడ పనిమాలా అందరిళ్ళకూ వెళ్లి చాటించిన కథనమేమంటే, 'వరలక్ష్మికి రెండోపెళ్ళి మగడు నచ్చక ఎవరితోనో చాటుమాటు భాగవతం సాగించబోయిందట; భర్త మేనమామ అది కనిపెట్టి మంద లించబోతే 'నువ్వా నాకు చెప్పేవాడవని కలాయించిందట; పోనీ తల్లి అయినా బుద్ధులు చెప్పిపోతుందని తాయారమ్మని పిలిపిస్తే, ఆవిడా కూతురు పక్షాన్నే చేరి ఆ పెద్దాయన్ని నానా మాటలూ అని, పెద్ద రగడచేసి కూతుర్ని తీసుకొచ్చేసిందట.'

ఈ ఉదంతాన్ని తన పెనిమిటికి వరలక్ష్మి భర్త మేనమామ నాగభూషణం, పెరికీడు జంక్షన్‌లో కనబడి పూసగుచ్చి నట్టు చెప్పాడనీ, 'ఉన్న వూళ్ళో పరువు గల వాళ్ళం అల్లరయి పోయామని' ఆ పెద్దమనిషి తెగవాపోయాడని అంటూ ఏవేవో చిలవలూ పలవలూ చేర్చి ఆవిడ సాగించిన ప్రచారం ఆనోటా ఆనోటా అల్లుకుపోయి వరలక్ష్మి జీవితం మీద మాసిపోని మచ్చని వేశాయి.

దాని ప్రభావం తాయారమ్మ సంపాదన మీద కూడా గట్టిదెబ్బే కొట్టింది.

తాయారమ్మను అప్పుడప్పుడూ వంట లకూ, పనిపాటలకూ పిలిచి తృణమో, పణమో ముట్టచెప్పే శ్రీమంతులందరూ ఈ పుకార్లు విన్నాక ఆవిణ్ణి పిలవటం చాలా వరకూ తగ్గించారు. ఎవరూ దొరకని పరిస్థితుల్లో మాత్రమే ఆవిడ అవసర పడుతోంది.

మొన్నటి దాకా పెద్ద కులం మనిషని గౌరవంగా చూసి విస్తరాకులు వేయించు [illegible] కొట్టితను, ఇప్పుడు చులకనగా [illegible]కుండా, ఆకు[illegible]ధర, బాగా [illegible]న్నాడు. లేకపోతే తన [illegible]న్నాడు.

గాలిలో దీపాలు

ఆఖరికి ఆవిడ దొడ్లో కాచిన కాయ గూరలకు సయితం వాళ్ళు అపవిత్రమంటి నట్లు ఎవరూ కొనడం లేదు. వెలివేసి నట్టే చూస్తున్నారు పాపం వాళ్ళని.

అన్ని విషయాలూ విన్నా అసలు కారణం తెర మరుగునే వుండిపోయిం దనిపించింది నాకు.

ప్రతి నేర కారణానికీ రెండు ముఖా లుంటాయని నా నమ్మకం. చెవులకు అదే నిజమని భ్రమ కలిగిస్తూ వినిపించే సాక్ష్య మొకటయితే, దాని వెనగ్గా కష్టపడి కను గొంటే తప్ప బయల్పడని సత్య మింకొకటి వుంటుంది. అందరిలాగే ఒకపక్కే చూసి, 'నా వంతు దెబ్బ' అన్నట్టు నేనూ ఒక రాయి విసిరి నా దారంట నేను పోదలుచు కోలేదు. లోకోపవాదానికి గురయి అప్రతిష్ఠ పాలయిన వరలక్ష్మిని కలుసుకుని ఈ చిక్కు ముడి విప్పాలని నిశ్చయించుకున్నాను.

వరలక్ష్మి ఎడల నాకు గల సున్నిత మయిన స్నేహభావమూ, ఆ పిల్ల నైతిక ప్రవర్తనపట్ల నాకున్న దృఢమైన విశ్వా సమూ నన్నా పనికి ప్రేరేపించాయి. ఏది తెలుసుకున్నా దాని అమీ తుమీ తేల్చుకోవా లనే నా సహజ మనోవృత్తి అందుకు దోహదం చేసింది.

అమ్మ నెలాగో ఒప్పించి, బామ్మని మభ్యపెట్టి వో రోజు తాయారమ్మ ఇంటికి వెళ్లగలిగాను.

నేను తాయారమ్మ ఇంటికేసి వెళ్ళడం తమ పెరట్లోంచి గమనించింది సోమావ ధాన్లుగారి భార్య. జరగరాని అకార్యమేదో జరుగుతున్నట్టు కళ్ళు పెద్దవిచేసి నావంక విచిత్రంగా చూసింది. నేనేమీ పట్టించు కోనట్టు ముందుకు నడిచేసరికి ముక్కూ మూతీ విరుస్తూ లోపలికి వెళ్లిపోయింది. ఆవిడ తాయారమ్మ కుటుంబం మీద అంత చేటు కత్తిగట్టడానికి కారణమేమిటో నాకు అంతు పట్టలేదు.

పాదులతోనూ, మొక్కలతోనూ ఎప్పుడూ నిండుగా కలకల్లాడే తాయారమ్మ పెర డంతా బాళీగా, బోసిగా వెలతెలాపోతూంది. సరయిన పోషణ లేక ఇంటిమీద కెక్కిన ఆనప్పాదు కుక్కమూతి పిందెలు వేస్తోంది. ఎప్పుడో చెదురువాటుగా విదిపే నీళ్లతోనే చావలేక బతుకుతూ గుంటపూలు పూస్తోంది గరుడవర్ధనం.

ఇంటికి ఒక పక్కగోడ కూలిపోవడానికి సిద్ధంగా వుంది. చవుడుగారుతోన్న గోడలు తమ దుస్థితిని దీనంగా చాటుతోన్నాయి.

నెమ్మదిగా వీధి తలుపు నెట్టాను. గడియలేని కారణాన తొయ్యంగానే తెరుచు కున్నది. సావిట్లో అడుగు పెడుతూ చుట్టూరా కలయచూశాను.

తలుపు కిర్రుమన్న చప్పుడుకు గోడ కానుకు కూర్చుని ఏదో పుస్తకం చదువు కుంటున్న వరలక్ష్మి తలెత్తి చూసింది. సంభ్రమంగా లేవబోయి, మళ్లీ ఏదో నీరసం ఆవరించినట్టు, ఉదాసీనంగా కూర్చుండి పోయింది. వో మూలగా ముడుచుకు పడు కున్న తాయారమ్మ యాంత్రికంగా లేచి చాప తెచ్చి వేస్తూ, రాని నవ్వు తెచ్చుకుని, 'కూర్చోమ్మా' అన్నది.

అప్పుడే పరిచయమయిన వారి ముందు బిడియపడుతున్నట్టుగా, మొహమాటంగా కూర్చున్నాను. ఎవరి నోటంటా మాటలు పెగిలి రావటంలేదు.

మేకున వేలాడుతున్న పగిలిన అద్దాన్నీ, గూట్లో దుమ్ము కొట్టుకుని, వేణువు విరిగిన కృష్ణ విగ్రహాన్నీ, ఇంటి కప్పునించి వేలాడుతున్న బూజునీ మాస్తూ గడిపాను కొంచెంసేపు;

వెక్కి వెక్కి ఏడుస్తున్న శబ్దానికి వులిక్కిపడి వరలక్ష్మి వంక చూశాను. రెండు చేతుల్లోనూ మొహం దాచుకుని దుఃఖి స్తోంది వరలక్ష్మి.

నా హృదయం కలిచినట్టయింది.

రెండేళ్ళ స్వల్ప వ్యవధిలో ఎంత మార్పు! కొత్త పెళ్లికూతురుగా, కలలు పండే కాలం దగ్గరవుతోందన్న తృప్తితో నిండుగా వికసించి వెలిగిపోయిన 'ఆ రూప మెక్కడ! ఆశలు ఆరిపోయి, అపవాదుల పాలయి అలమటిస్తూ ముకుళించుకుపోతున్న ఈ రూప మెక్కడ! ఎంత వైవిధ్యం!

'అందరితోపాటు నువ్వూ మమ్మల్ని వెలివేశావనుకున్నానమ్మా! మా మీద ఈ మాత్రం దయమిగిల్చావు మాకంతే చాలు' అంటోంది తాయారమ్మ గాద్గదికంగా.

'లేదు లేదు తాయారమ్మగారూ! నేనా కట్టుకథల్ని నమ్మలేదు. ఏవీ ... వచ్చిన దగ్గర్నించీ రావాలని అనుకుంటూనే జాప్యం

చేశాను' అన్నాను. ఇంతవరకూ కళ్ళబడ నందుకు సంజాయిషీ వెతుకుతూ.

వరలక్ష్మి ఒళ్లో పుస్తకం పక్కన పెట్టి, కళ్ళు తుడుచుకుని నా దగ్గరగా వచ్చి కూర్చుంది. నన్నింకా చేరువ చేసు కోవాలన్నట్టుగా నా చేతిని తన చేతిలోకి తీసుకుంటూ, 'నిన్ను మీ పెరట్లో ఈ వారం రోజులబట్టీ చూస్తూనే వున్నాను సుజా...నిన్ను కేకేసి పిలవాలనీ, మునుపటి లాగే చొరవగా నీ దగ్గరకు రావాలనీ ఎంత గానో అనిపించింది నాకు' అన్నది మెల్లగా. ఆమె కంఠంలో ఏదో సుళ్లు తిరుగు తోన్న బాధా, దాన్ని దింపుకోవాలన్న తపనా వినిపించింది.

'మరెందుకని రాలేదు వరం...?' అడి గానే కానీ నా ప్రశ్న నాకే ఎబ్బెట్టుగా, వెక్కిరింతగా అనిపించింది. ఎందుకు రాలేక పోయిందో నాకు తెలియదూ?

'ఇప్పటి నా పరిస్థితి నీ కర్థం కాదు సుజా! బయట నా మొహం కనబడితే చాలు గజ్జికుక్కమీద రాళ్ళు రువ్వినట్టుగా ఏవేవో చెణుకులు విసురుతున్నారు. ఎవరి మీదనో పెట్టి సూటీపోటీగా మాటలతోనే నన్ను తూట్లు పొడుస్తూ వంకర నవ్వులు నవ్వుతున్నారు. నేను నా ఖర్మానికే ఏడ వాలో, ఈ చిత్రహింస భరించలేకే ఏడ వాలో తెలీటం లేదు' అన్నది భారంగా.

అన్నివైపులనించీ ముంచుకొస్తున్న ప్రళయాన్ని చూస్తూ నిస్సహాయంగా వో అబల చేస్తున్న ఆక్రందన అది. ఏమని ఓదార్చగలను నేను?

కొంతసేపు మౌనంగా వుండిపోయాను.

తాయారమ్మ ఆ నిశ్శబ్దాన్ని భగ్నం చేస్తూ నిట్టూర్చింది 'దీని బతుకింత అధ్వాన్నమవుతుందని ఏనాడూ వూహించ లేదమ్మా ... వరం ఇక్కడికొచ్చి ఏడాది దాటిపోయింది నీకు తెలిసే వుంటుంది' అన్నది.

'అవునట...' మొహం తిప్పుకుని ఎటో చూశాను ఇబ్బందిగా.

'మొక్క మొలిచిన మొదట్లోనే తెగులు పట్టినట్టు దీని కాపురం మంట గలిసిపోయిందే అని బాధతోనే మేము కుళ్ళిపోతుంటే పులిమీద పుట్రలా ఈ అపవాదు లొకటి మమ్మల్ని బతికుండ గానే జీవచ్ఛవాల్ని చేసేస్తున్నాయి.' వ్యథ గూడుకట్టుకున్న తాయారమ్మ పలుకులు నాలోనూ బాధను రగిలించాయి.

ఇంటి చుట్టూరావేసిన తాటాకు దడిని పడదోస్తూ గేదె ఒకటి ఇంటిమీది ఆవ ప్పాదుమీదికి ఎగబడుతోంది. దాన్ని తరమ టానికి లేచి వెళ్ళింది తాయారమ్మ. దిగనాసిల్లిపోతున్న ఆ తీగమీద ఆశ చావ లేదు కాబోలు! తల తిప్పి చూశాను; దిగా లుగా తల వంచుకూర్చుంది వరలక్ష్మి. దగ్గరసా జరిగి భుజంమీద చెయ్యివేస్తూ, 'ఇంత అనర్థమెలా సంభవించింది వరలక్ష్మీ' అన్నాను అనునయంగా.

నేనలా అడగగానే తనని నేనూ అనుమా నిస్తున్నానేమోనని నావంక దైన్యంగా చూసింది వరలక్ష్మి. కానీ ఆ చిహ్నాలు కన బడక పోవటంతో కుదుటపడి, 'నీకు నా పెళ్లి తరువాత జరిగిన సంగతులేవీ తెలియవు సుజా! ఇంతవరకూ నాకు లేని మకిలిని అంట గట్టిన వారేగానీ నీమాదిరి అసలు విషయం తెలుసుకోవాలని ప్రయత్నించిన వారే లేరు. చెబుతాను విను' అంటూ ప్రారంభించింది.

• • •

'శుభమా అని తొలిగా కాపురానికి పంపిస్తూ, తల చెడిన దాన్ని వెంట నేనెందుకమ్మా' అని అమ్మ నాకూడా రావటానికి ఒప్పుకోలేదు. అంచేత నేనొక్క దాన్నే ఆయనతో మా అత్తవారింటికి వెళ్లి పోయాను.

పదినాళ్లు మామూలుగానే గడిచి పోయాయి. కొత్తవల్ల కొంచెం భయంగానూ, బెరుగ్గానూ ఉండేది. ఇరుగుపొరుగు వాళ్ళు ఎందుకో చిత్రంగా నన్ను చూసి గుసగుసలాడుకునే వాళ్ళు. అంతేకానీ ఒక్కరూ మా ఇంటికి వచ్చి నన్ను పలక రించేవారు కాదు.


ఈ పదిరోజుల్లోనే నేనొక విషయం గ్రహించాను.

నాగభూషణం ఆ ఇంటికి మకుటం లేని మహరాజు. పాలేర్లకాయన పెద్దదొర. ఆయన వాళ్లకు చూపుడు వేలు కదలికతో పనులు పురమాయించేవాడు; కంటిసైగతో శాసించేవాడు; ఒక్కమాటలో గడగడ లాడించేవాడు.

ఆయన నొసలు చిట్లిస్తే పెద్ద కమత గాడి దగ్గర్నించీ, చిన్న జీతగాడి వరకూ ధనుర్మాసపు చలిలో కాలవలో స్నానం చేసి నట్టు గజగజ వణికేవాళ్లు. ఆయన కళ్ళెర్రచేస్తే తమకిక భూమ్మీద నూకలు చెల్లాయన్నట్టు హడిలి పోయేవాళ్లు.

మావారు సయితం ఆయన చెప్పుచేత ల్లోనే మెలిగేవారు. నిజం చెప్పాలిసి వస్తే పెద్ద పాలేరు కంటే వో పిసరు పైపద విలో వున్న వుద్యోగిలా వుండేవారాయన.

ప్రతి పనికీ మేనమామ ముద్రపడాలి; ప్రతి కార్యమూ పెద్దాయన అజమాయిషీ లోనే జరగాలి; పని మాత్రమే మా వారిది;



పెత్తనమంతా నాగభూషణానిదే.

'ఆ పొలానికి ఎరువుతోలించు;' 'ఈ తోటలో ఆకు కోయించు' అని మేనమామ ఆజ్ఞాపించేవాడు; మేనల్లుడు తల వూగిస్తూ సరేననేవారు.

'ఈవేళ ఫలానిపొలంలో కోతకోయించు,' 'ఈ రాత్రికి ఈ కుప్పదగ్గర కాపలాకి వెళ్లు' అనేవాడు; తూచా తప్పకుండా ఆచరించేవారు మావారు.

తినీతినకా, ఎండనకా వాననకా, వేళ పొద్దున ఇంటినుండకా పంచె ఎగ్గట్టుకుంటూ కూలివాడిలా, ఈ పనిమీదా ఆపనిమీదా పరుగులు తీసేవారీయన.

చుట్టపొగ పీల్చుకుంటూ తీరిగ్గా పడుకుని, 'తమలపాకు బేరానికి ఫలాని వాళ్లని రమ్మన్నానని చెప్పు.' అని ఆజ్ఞలు జారీచేస్తూనో, 'రాత్రి కంది చేలో గొడ్లు దిగాయటనే? అక్కడే వున్నావ్‌గా నిద్ర పోతున్నావా? అంత బద్ధకమేం?' అని చివాట్లు పెడుతూనో, 'ఈసారయినా ఆపడమటి వైపు మాగాణంలో దిగుబడి బాగా వుంటుందంటావా?' అని ఆరా తీస్తూనో యాజమాన్యపు హోదా చెలగబెట్టుకునేవాడు నాగభూషణం.

ఇంట్లోనే కాక బయటగూడా ఆయనగారి ప్రాభవం మెర్క్యురీ లైటులా వెలిగిపోతోంది.

అన్ని పల్లెటూర్లలో ఉన్నట్టే ఆ వూళ్లోనూ రెండు పార్టీలు వున్నాయి. వింత ఏమిటంటే రెండు వర్గాలవారికీ నాగభూషణం సన్నిహితుడే. ఒకతడవ ఒక పార్టీవాళ్లతో మంతనాలాడితే, మరో సమయంలో మరోపార్టీవాళ్ల చెవులు కొరికేవాడు. లౌక్యంగా నొప్పించక, తానొవ్వక తప్పించుకు తిరిగేవాడో, లేక అదునెరిగి మరో సమిధవేసి, ఎగసనతోసి తమాషా చూసేవాడో ఆ భగవంతుడికే తెలియాలి సుమీ. ఆ ఇరు తెగల పార్టీ మనుషులూ ఉభయుల్నీ విశ్వాసపాత్రుడుగానే పరిగణించి గౌరవించేవాళ్లు.

పెద్ద మనుషుల్లో పెద్దమనిషి, తగు మనుషుల్లో తగు మనిషిగా చెలామణీ అవుతున్న నాగభూషణం [illegible] తీర్పుకూ తిరుగులేదు ఆ వూళ్లో.

మున్సుగా [illegible]ంచేసి వీధి వరండాలో [illegible]లాంటి పాతకాలపు కొయ్య [illegible] ఎఖాసీనుడై, చుట్టపొగ

గాలిలో దీపాలు

వైలింజన్లా గుప్పుగుప్పుమని వదులుతూ ఆయన విశ్రాంతి తీసుకునే వేళల్లో, ఎందరెందరో సలహాలకోసమో, తగాదాల తీర్పు కోసమో, సహాయం కోసమో వస్తూండే వాళ్ళు. వాళ్లకాయన సాక్షాత్తూ ధర్మరాజు; ఆయన నోటివెంట వెలువడిన ప్రతి పలుకూ వేదాక్షరం; ఆయన ప్రతి ఆదేశమూ శిరోధార్యం వాళ్లకి.

కొత్తదాననని కూడా ఎంచక నిర్మొహమాటంగా నామీద కూడా అధికారం చెలాయించే ఆయనంటే నాకు భక్తిమాట ఎట్లా వున్నా ఒకవిధమైనటువంటి భయమూ వెగటూ కలిగాయి ఈ పది రోజుల అనుభవంలో.

ఒకరోజు మధ్యాహ్నంపూట భోజనాలయ్యాక నాగభూషణం యథాప్రకారం తన సింహాసనాన్నధిష్టించి ధూమకాష్ఠం వెలిగించుకుంటున్నాడు. మా వారు తూర్పువేపు పొలంలో అరక ఎంతదాకా సాగిందో చూద్దామంటూ వెళ్లిపోయారెప్పుడో. ఏమీ తోచక పుస్తమొకటి తిరగేస్తూ మా గదిలో పడుకుని వున్నాను.

అకస్మాత్తుగా వాకిట్లోంచి ఒక ఆడ

ఓం నమః శివాయ

కం. బదరిక, భరించి రానెవ
బాధ్యత భారం నీదే నాది కాదే
బిరుదు లొద్దు దినము
ఓదార్చి సేవసేతు దీనజనావళికిన్.

కం. బుద్ధి వద్దు బసవేశ్వరా
బూనితి నీ పాదయుగళధర్మ ధరిత్రిన్
బ్భ్రుగుమహర్షిని కాదన్న
బ్బా, బభ్రుశనిష్పింగళమంద శౌరిని
నుతింతున్.

కం. జెడవలొద్దు, నీ ధ్యానమే
జెలిను కొను, భక్తురాలను భుజంగ
భూషా
కైటపడ నీ కృపన్
బొందు గూర్చెద పద్యముల్ ఫణిపతీ.

కం. బోను పరుల జోలికి
బోముని ఆక్రందన అవలంబింపపశుపతీ
బండనెత్తి కొండెక్కి నిల్చెద
బహూపరాక్‌మని మంగళంపాడెదన్.

—రచయిత్రి: శ్రీమతి సరస్వతి గిరి

గొంతుక పెద్దపెట్టున ఏడవటం, దానికి మరొకరి గొంతు నేపథ్య సంగీతంలా వెక్కిళ్లు పెడుతూండటం వినిపించి నా చదువుకి కొద్దిగా అంతరాయం కలిగింది.

మామూలుగా వూరివాళ్లెవరో తగూ పరిష్కారాని కొచ్చుంటారని, నేనంతగా పట్టించుకోక మళ్లీ పుస్తకంలో లీనమైపోయాను.

కాని బయటి గొంతుకలు హెచ్చాయివి కాబట్టి నేను ఒద్దనుకున్నా ఒక చెవిలో అవి దూరుతూనే ఉన్నాయి.

ఆవిడెవరో నాగభూషణాన్ని తెగ సాధిస్తోంది. మధ్య మధ్య ప్రాధేయపడుతోంది ఏడుస్తూ. ఆవిడ వాక్ప్రవాహంలో నడుమ నడుమ మా వారి పేరు కూడా ప్రస్తావిస్తోంది. నాగభూషణాన్ని మావయ్యా అంటోంది.

అందరినీ గదమాయించి కేకలువేసే నాగభూషణం మెత్త మెత్తగా సమాధానాలిస్తూండటం నాకు విడ్డూరమనిపించి సంగతేమిటో తెలుసుకోవాలనే కుతూహలం రేగింది.

ఆడవాళ్లు బాహాటంగా బైటకు కనిపించగూడదనీ, అవసరమయితే ఏ తలుపు చాటునించో మాత్రమే మగవారికి జవాబివ్వాలనీ నాకు మొదట్లోనే నాగభూషణం హెచ్చరిక చేశాడు.

అంచేత వీధి తలుపు వోర వాకిలిగా తీసి తలుపు వెనకాతలనించి తొంగి చూశాను.

సుమారు నలభై ఏళ్లావిడ నాగభూషణం కూర్చున్న కుర్చీ దగ్గరగా కాళ్లార జాపుకుని కూర్చుని బుడి బుడి దుఃఖాలు సాగిస్తూ ఏమేమో అంటోన్నది.

ఆవిడకు కొంచెం దూరంలో స్తంభానికానుకుని వో పాతికేళ్ల యువతి బొటనవేల్తో [illegible] రాస్తూ నుంచుని ఒకసారి [illegible]కేసి, ఒకసారి నేల మీద కూర్చున్నావిడకేసి గుబులుగా చూపుల్ని మారుస్తోంది.

తొంగి చూస్తున్న నన్ను ఆ మధ్యవయస్కురాలు పసిగట్టింది. అంతే. తక్షణం మాటలు ఆపింది. ఆవిడ చూపులు తీక్షణంగా మారాయి. కాలిలో దిగబడ్డ కంటకాన్ని చూసినట్టు చురుగ్గా చూసి కంఠాన్ని రెట్టించింది. నాకు అదటుపుట్టి వెంటనే

తలుపుదగ్గరగా నొక్కేసి అక్కడే నిలబడ్డాను.

బయట ఆవిడగొంతు వర్షపు హోరులా వినబడుతోంది.

'అయితే ఆ గ్రహాన్ని ఇంటికి గూడా తెచ్చిపెట్టారన్నమాట! నా బిడ్డ నీకేమి ద్రోహం చేసిందని మామయ్యా దానికంత అన్యాయం తలపెట్టావ్? అగ్నిసాక్షిగా ముడేసిన బంధాన్ని ఇంతచులాగ్గా విడదీసిన బిడ్డని అనాధని చేస్తావా? ఇన్ని ధర్మ పన్నాలు చెబుతావే...ఇంతమందికి నీతులు బోధిస్తావే ... నీలాటివాడు చెయ్యాదగ్గ పనేనా ఇది?' అని నిగ్గదీస్తోంది. హఠాత్తుగా స్వరాన్ని సప్తమానికి దింపేసి, 'దాసీ...కేశవనే అడుగుతాను నా కూతురు మెట్టిన గడపని ఇంకొకత్తె నెలా తొక్కనిచ్చాడో నా తమ్ముణ్ణే అడుగుతాను. తాళికట్టినదాన్ని ఏడిపించి, ఇంటికి ఆడపడుచుని నావుసురుపోసుకుని మరొకత్తెతో ఎలా కాపురం వెలగపెడతాడో చూస్తాను.' అని రోదిస్తూనే బెదిరిస్తోంది.

ముందు అయోమయంగానే ఉన్నా తర్వాత లీలగా బోధపడుతోంది నాకు.

'తమ్ముడు అంటూ సంబోధిస్తున్న ఆ కేశవ మామారుకాదు కద...ఆవిడ మాటల్ని బట్టిచూస్తే ఆమె కూతురే మామారి ముందు భార్య ఐవుండాలి. అలా అయితే వెనకనించున్న ఆ అమ్మాయే ఆమెకూతురు మామారి ముందుభార్య ఐవుండాలి. అలా అయితే వెనకనించున్న ఆ అమ్మాయే ఆమె కూతురు; నా సవితి.

ఏమిటీ వైపరీత్యం!

మామారిముందు భార్య బ్రతికే వున్నదా? పైగా అక్కకూతురా? నేనెంత క్లిష్ట పరిస్థితుల్లో ఇరుక్కున్నాను? నాగుండె లయ తప్పింది. ఒక్కసారిగా గాలిస్తంభించినట్టు వూపిరి ఆడలేదు.

ఒంట్లో సత్తువంతా ట్యూబుపెట్టి బయటకు తోడేసినట్టుగా అయి కాళ్ళు చచ్చుపడి, నిస్సత్తువగా నిల్చున్నచోటనే కిందికి జారి తలుపుకి జార్లపడ్డాను.

(ముగింపు వైవారం)

సీరియల్

పిల్లలతో ప్రేమయాత్ర



పరిమళా సోమేశ్వర్

జరిగిన కథ

కాంతారావు పెళ్ళయిన దగ్గర్నుంచీ హనీమూన్‌కి వెళ్ళాలనుకుంటున్నాడు ఇద్దరు పిల్లలు కలిగినా అతని ఆశ తీరలేదు. అనుకోకుండా వచ్చిన డబ్బుతో పిల్లలతోసహా ప్రేమయాత్రకి బయల్దేరి తీరాలి అనుకున్నాడు. అతని కోరిక కళ్యాణిని మొదట్లో ఆశ్చర్యపరిచినా — ఆ ప్రయాణం ఆమెకీ ఆనందమే. బయల్దేరదామంటే బయల్దేరదామనుకున్నారు. రైల్లో ప్రయాణంచేస్తూ భార్యాభర్త లిద్దరూ ఆయాత్రలోని ఆనందాన్ని అనుభవించారు. వారి మొదట మజిలీ తిరుపతిలో. తిరుపతిలో దైవ దర్శనాన్ని ముగించుకుని ఆకాశ గంగ వద్దకి వెళ్ళారు. అక్కడ కల్యాణి అన్న మాటలు కాంతారావుకి బాధ కల్గిస్తాయి. పాపనాశనం చూసుకుని ఆ కుటుంబం దిగువ తిరుపతికి వస్తారు. భార్యా భర్తలు ఇద్దరూ రాజీపడతారు. విగ్రహారాధన, మూఢభక్తి గురించి తీవ్రంగా చర్చించుకుంటారు.

7

ఆలోచించుకుంటూ పరధ్యానంగా చూసుకుంటూ నడుస్తుంటే ఏదో కలకలం వినిపించి యిటు తిరిగి చూసేరు. 'మీ పిల్లలేనాండి! వాళ్ళంతా పాడుచేసుకుంటున్నారు చూడండి' అంటున్నాడు ఒకతను.

పాప తడిగా ఉన్న బంకమన్నులో కూర్చుని దానికి అతుక్కుపోయి, పైకి లేవలేక గోడుగోడున ఏడుస్తోంది. బాబు రంపపు పొట్టును తను నెత్తినిండా పోసుకుని మరి కొంతతీసి ఏడుస్తున్న పాప నెత్తిమీద హుషారుగా కేకలువేస్తూ పోస్తున్నాడు. అప్పటికే వాడు కొంత బంక మట్టి జుగ్గలకు, చేతులకు, కాళ్ళకు పూసుకుని తిరిగింది.

ఆ దృశ్యాన్ని చూస్తూనే కళ్యాణి గుండె దడదడలాడింది, 'ఏమిటీ అవతారాలు. ఇంతమంది మధ్యా ఎంత అవమానం! ఎంత అవమానం!' అనుకుంటూ అక్కడకు పరుగుపెడ్తూ వెళ్ళింది.

కాంతారావు అతికష్టంమీద పాపను బంకమన్నులోనుండి బయటకు లాగేడు. అప్పటికి అక్కడున్న జనం చాలామంది గుమిగూడేరు. జరిగినది చూసి అంతా ఒకటే నవ్వు. 'భలే పిల్లలు' 'ఫన్నీ కిడ్స్' 'చిచ్చుపిడుగుల్లా ఉన్నారే పిల్లలు!' అంటూ కామెంట్సు.

అవన్నీ వింటూంటే కళ్యాణికి తల కొట్టేసినంత పనయింది. గబగబ వాళ్ళ చేతులు పట్టుకుని హోటలువైపుకు నడిచేరు. గదిలోకి వెళ్ళగానే బడబడ బాదేసింది పిల్లలిద్దరినీ. కాంతారావు అడ్డం వచ్చి పిల్లలను దగ్గరకు తీసుకున్నాడు. 'ఇంక చాల్లే ఊరుకో. పిల్లలకేం తెలుస్తుంది?' అంటూ.

'చూసేరా వాళ్ళందరిముందూ ఎంత అవమానం జరిగిందో! అసలు వీళ్ళు 'నా' పిల్లల్లా ఉన్నారా? వీళ్ళను ఎంత డిసిప్లిన్డుగా పెంచుదామనుకుంటున్నానో అంత డర్టీగా తయారవుతున్నారు వీళ్ళు!' అంటూ ముక్కు చీదేసింది కళ్యాణి.

'సర్లే. మధ్య నీ ఏడుపేమిటి? ఆపు' అన్నాడు కాంతారావు విసుగ్గా.

'మీకలాగే అనిపిస్తుంది. వాళ్ళిలాటి అసహ్యకరమైన పనులు చేస్తుంటే నాకెంత బాధగా ఉంటుందో మీకేం తెలుసు? పిల్లలంటే చక్కగా స్నానంచేయించి, బట్టలు తొడిగి, ఎక్కడ కూర్చోపెడితే, అక్కడ కూర్చోవాలి బొమ్మల్లా. అంతేకాని యిదేం చిలిపితనం బాబూ! మా యింటా వంటా యిలాటి చిలిపి పిల్లలు లేనే లేరు. చూస్తుంటే వీళ్ళకు మీవైపు చాలే వచ్చినట్టుంది' అంటూ తన ఉక్రోషాన్నంతటనీ భర్తవైపుకు మళ్ళించింది కళ్యాణి.

'హతోస్మి' అని మనసులోనే అనుకుంటూ బాబు బట్టలు విప్పటం మొదలెట్టేడు. కళ్యాణి పాపబట్టలు విప్పి తరువాత యిద్దరినీ చెరోచేత్తో పట్టుకుని బడబడ ఈడ్చుకుంటూ బాత్‌రూములోకి తీసుకు వెళ్ళింది. 'అబ్బబ్బ! ఏం పిల్లలు వీళ్ళు. అసలు వీళ్ళు పిల్లలేనా అంటా. ఉహూఁ వీళ్ళు పిల్లలు కానేకాదు ముమ్మాటికీ కాదు. వీళ్ళు రాక్షసులు బ్రహ్మరాక్షసులు. నరరూప పిశాచాలు. నన్ను పీక్కుతింటానికే పుట్టేరు వీళ్ళు' అంటూ బాత్‌రూములో ఉన్నంతసేపూ సణుగుతూనేఉంది.

బయటకు వచ్చేక తుడిచి, మరోజత బట్టలు తొడిగి, తల దువ్వి వాళ్ళను తయారుచేసింది. ఆపనంతా పూర్తయేవరకు పిల్లలను తిడుతూనే ఉంది కళ్యాణి. ఆ తిట్లలో కొన్ని వక్రీకరణం చెంది కాంతారావు వైపుకు కూడా దూసుకు పోతున్నాయ్. నాకుతెలుసు. గట్టిగాతెలుసు. ఇవి 'మా' బుద్ధులు కానేకావు మా అన్నయ్యల పిల్లలు, అక్కయ్యల పిల్లలు మాబాబాయి మనవరాలు మా పెదనాన్న మనుమలు—అందరూ ఎంత ముచ్చటగా ఉంటారని! కూర్చోమంటే కూర్చుంటారు,

నిల్చోమంటే నిల్చుంటారు; కాని యిలాటి అఘాయిత్యం పిల్లలను నేనెక్కడా చూళ్లేదమ్మా! పట్టుమని రెండేళ్ల ఈవెధవ—ఈవెధవకి (ఆవెధవ నెత్తిమీద అప్పుడో మొట్టికాయ పడింది) ఎంత పొగరు!' 'వద్దురా, వద్దురా' అంటున్నకొద్దీ వద్దన్న పనినే చేసి తీర్తాడు వాడు అదేం బుద్ధో! ఎక్కణ్ణుంచి వచ్చిందో వాడికాపాడు బుద్ధి! ఇవి 'మా' బుద్ధులైతే కానేకావమ్మ! ఇంక యిది—భూమికి జానెడెత్తు లేదూ (ఆ జానెడెత్తుపిల్ల బుగ్గ కొంచెం సాగిందప్పుడు) దీనికిమాత్రం తక్కువ పొగరా! అసలు ఆ బంకమట్టి దగ్గరకు దీన్ని ఎవడెళ్లమన్నాడూ అంట! వెళ్లింది వెళ్లక అందులోనే కూలబడాలా! చఛా! డర్టీ క్రీచర్స్! ది మోస్ట్ యిన్‌డిసిప్లిను క్రీచర్స్ ఆన్ ఎర్త్!' అంటూ పని పూర్తిచేసేసరికి ఆమె వాక్ప్రవాహానికి ఆనకట్టవేస్తూ కాంతారావు 'సరే ఇంక టిఫిను తిని వద్దాం బయల్దేరు!' అన్నాడు కాంతారావు.

కళ్యాణి భర్తవంక చుర చురమంటూ చూసింది—'అసలు ఈ అఘాయిత్వానికి కంతటికీ కారణం మీరు!' అన్నభావం ఆ చూపుల్లో అతనికి స్పష్టంగానే కనిపించింది.

ఐతే ప్రతి చిన్న విషయానికీ అకారణంగా ఆమె తనని దోషిగా ఎందుకు భావిస్తుందో అతనికెంతకూ అంతుపట్టదు. 'అసలు ఆడవాళ్ల మనస్తత్వమే అంతేనేమో. తమకేం కష్టమొచ్చినా దానికి కారణం భర్తేనని అనుకుంటే వాళ్ల కదో రకమైన సంతృప్తి కలుగుతుంది' అనుకున్నాడు గది తలుపుకు తాళంవేస్తూ.

తల్లి తిట్లతో పిల్లలు భయపడిపోయి మౌనంగా ఉండిపోయేరు. కళ్యాణి కూడా బయటకు రావటంవల్ల మౌనంగా ఉండక తప్పలేదు. తుఫాను వెలిసిన తరువాత ప్రశాంతతలా ఒకరకమైన నిర్లిప్తత ఆ కుటుంబాన్ని ఆక్రమించుకుంది కాసేపు.

హోటల్లోకి వెళ్లి టేబులు చుట్టూ ఉన్న కుర్చీల్లో కూర్చున్నారు. పోకూడా హోటలుకి వెళ్తే విడిగా కుర్చీలో



కూర్చుంటానంటుందేమోనని [illegible] తల్లి ఒడిలో పసేమిరా కూర్చోదు. 'ఇప్పట్నుండే బోడి యిండివిడ్యుయాలిటీ, అదీను' అనుకుంటూ తన పక్కనేఉన్న కుర్చీలో కొంచెం విసురుగా పిల్లను కూలబడేసి, తను కూడా కూర్చుంది. బాబు తండ్రిపక్కనే ఎదురుగా ఉన్న కుర్చీలో కూర్చుని తల్లి ముఖంలోకి దొంగచాటుగా చూస్తున్నాడు. అమ్మ ముఖంలో యింకా కోపరేఖలు అలాగే ఉండటం చూసి కుదురుగా కూర్చున్నాడు.

అవి కనుక మాయమయితే తను మామూలుగా ఉండవచ్చునని వాడికి బాగా తెలుసు.

కాంతారావు ఏవో టిఫిన్లకు ఆర్డరిచ్చేడు. అవి వచ్చేలోగా మోచేతులు బల్లకానించి అరచేతుల్లో గడ్డాన్ని యిముడ్చుకుని ఆలోచించుకుంటూ కూర్చున్న కళ్యాణిలో క్రమంగా ఆవేశం తగ్గసాగింది. 'పాపం పిల్లలను అనవసరంగా తిట్టేను. కొట్టేను' అంటూ పశ్చాత్తాపపడింది. 'పిళ్ళు చిన్నపిల్లలు. వాళ్ళకి డిసిప్లీను, నీట్‌నెస్ అంటే ఏం తెలుస్తాయ్? నా పిచ్చిగానీ. కొడితే ఏడుస్తారేతప్ప. ఎందుకు కొట్టిందీ తెలుసుకునేపాటి తెలివితేటలు కూడా లేని పసిపిల్లలు పిళ్ళు' అనుకుంది.

ఇంతలో సర్వరు ప్లేట్లలో టిఫిన్లు తీసుకువచ్చేడు. 'తల్లీ నీకేం కావాలమ్మా? పూరీ తింటావా?. దోసె తింటావా!' అంటూ [illegible] పాపను దగ్గరకు తీసుకుంటూ లాలనగా అడిగింది. పూరీ వంక వేలు చూపింది పాప. వో ముక్క తుంపి పాపచేతిలో పెట్టి బుగ్గమీద ముద్దు పెట్టుకుంది. పాప నమ్మలేనట్లు తల్లి ముఖంలోకిచూసి, వెంటనే అమ్మ ముఖంలో స్పష్టంగా కనపడుతున్న ప్రేమ వాత్సల్యాలను గ్రహించి నవ్వింది. పాప నవ్వుచూడగానే కల్యాణి మనసు తేలికపడింది. 'నా కన్నతల్లీ! నను క్షమించింది!' మనసులోనే అనుకుని, రాబోయే కన్నీటిని బలవంతాన ఆపుకుంది.

బాబు తల్లికోపం పోయినట్లు గ్రహించి 'అమ్మా! నాకు కూలా పూరీపెట్టు!' అంటూ గారాబంగా అడిగేడు. [illegible] పూరీ తీసి వాడి చేతిలోపెట్టి 'తిను నాన్నా! అంతా తినేయాలి. [illegible] ఏమీ మిగల్చ [illegible]. తెలిసిందా? మనం యింకా అట్టట్టే చాలా తిరిగిరావాలి. ఇప్పుడు సరిగ్గా తినకపోతే ఆ తరువాత ఆకలి వేస్తుంది' అంటూ తన ప్రేమను మరో రకంగా వ్యక్తంచెయ్యటం చేతకాక ఆ మాటలు అంది కల్యాణి.

అందులో బాబు కర్థమైనదల్లా తనని బాగా తినమని అన్న వాక్యమే! అందువల్ల తల్లి ఆజ్ఞను తు. చ. తప్పకుండా పాలించేడు. కడుపునిండా టిఫిన్లుపడేక పాలిప్పించి, తాము కాఫీతాగి బయటకు వచ్చేరు.

'ఇక్కడ ఊళ్లో చూడవలసిన విశేషాలేమిటి?' అని హోటలు మేనేజరును అడిగేడు కాంతారావు. 'అలివేలు మంగతాయారు గుడి, యూనివర్శిటీ. పద్మావతీ కాలేజీ... యింకా బజార్లన్నీ చూడొచ్చు.' అంటూ చెప్పేడు మేనేజరు యాంత్రికంగా.

అతనికి యిలాటి ప్రశ్నలు రోజుకి కనీసం పదిసార్లైనా అడిగించుకోవటం, దానికి సమాధానం చెప్పటం అలవాటని అతను చెప్పే తీరునిబట్టే గ్రహించగలిగేడు కాంతారావు.

ముందుకు వెళ్తున్నవాడల్లా ఆగి మళ్లీ వెనక్కివచ్చి 'యూనివర్సిటీకి, పద్మావతి కాలేజికి వెళ్లిరావటానికి టాక్సీకి ఎంతవరకు యివ్వవచ్చునంటారు?' అనడిగాడు.

ఆ మేనేజరు విసుగుదలను బలవంతాన అణచుకుంటూ 'వాడైతే అడగటం పది రూపాయలకు తక్కువ అడగడు. మీరు ఐదు రూపాయలకంటె ఎక్కువ యివ్వకండి' అని వెంటనే తన పనిలో మునిగిపోయేడు. వో పావుగంటసేపు టాక్సీవాడితో వాదించి చివరకు ఆరు రూపాయల్లో యూనివర్శిటీ పద్మావతి కాలేజీ చూపించి మళ్లా తిరిగి తమ హోటలువద్ద దింపేట్టు ఒప్పందం చేసుకున్నారు.

టాక్సీలో కూర్చునేసరికి పిల్లలకు హుషారు వచ్చింది. తల్లి ఒళ్లోనుండి కిందికి జారుతూ పాప ఒకటేగోల. బాబు టాక్సీలోనే అమ్మనుండి నాన్నదగ్గరకు, పరుగుపెడుతూ, మధ్యలో పాప నెత్తిమీద మొట్టికాయివేస్తూ, దాని జడకు ముడివేసిన రిబ్బను లాగుతూ నానా హంగామా చేస్తున్నాడు. అంతకుముందే పిల్లలను కొట్టినందుకు గట్టిగా పశ్చాత్తాపపడటం వల్ల మొదట వాడి అల్లరిని చూసి నవ్వింది కళ్యాణి. తల్లినవ్వు చూసేసరికి బాబు హుషారు మరింత ఎక్కువయింది.

వాడి హుషారు ఎక్కువౌతున్న కొలదీ కళ్యాణిలోని సహనశక్తి క్రమంగా సన్నగిల్లసాగింది. 'బాబూ! తప్పునాన్నా! అల్లరి చెయ్యకూడదు.' అంటూ నచ్చచెప్పసాగింది బలవంతాన కోపాన్ని అణచుకుంటూ.

అప్పటికే పాపకూడా అన్నతో చేతులు కలిపింది. ఒకరి నొకరు కవ్వించుకుంటూ కేరింతాలు కొడుతున్నారు యిద్దరూ— 'ఖర్మ!' అంటూ నుదురు కొట్టుకుంది కళ్యాణి.

కాంతారావు యిదంతా గమనిస్తూనే పైకిమాత్రం గమనించనట్లు నటిస్తూ బయటకు చూస్తూ కూర్చున్నాడు. ఊరు చాలా పాతగా, సనాతనంగా ఉంది. ఊళ్లో 'గ్లామర్' లేదు. హైద్రాబాద్‌లోలా టైట్ పాంట్లు, జీన్సు కనపట్టంలేదు. జడలనిండా తల బరువెక్కేలా పూలచెండ్లు పెట్టుకుని, వాయిల్ చీరలు వెంకటగిరి చీరలు కట్టుకున్న పడుచుపిల్లలే కనిపిస్తున్నారు కాని, పెదవులకు, కళ్ళకు, [illegible]లకు రంగులు రాసుకుని, శరీరంలోని అ[illegible]గం కన్నవో పావు తక్కువ భాగాన్ని మాత్రమే ఆచ్ఛాదించే దుస్తులు వేసుకునే హైహీల్సు యానలు, బాబ్‌డుహెయిర్లు కనపట్టమే లేదు. 'మరీ బాక్‌వర్డ్‌గా ఉంది ఊరు' అనుకున్నాడు కాంతారావు.

టాక్సీలోపల పిల్లల అల్లరి తారాస్థాయినందుకుంటోంది. డ్రైవరు రెండుసార్లు వెనక్కి తిరిగి చూసేడు పిల్లలవంక. దారినపోయే వాళ్ళుకూడా వాళ్ల గోలవిని టాక్సీలోకి చూడసాగేరు.

అదంతా చూసేక యింక కల్యాణి నిగ్రహించుకోలేకపోయింది. 'ఏమిట్రా ఆ గొడవలు? కుదురుగా కూర్చోమంటే కూర్చోరేం?' యిద్దరికీ చెరో రెండు అంటించింది. దాంతో కేకలుమాని ఏడుపులు మొదలైనవి. వాళ్ల ఏడుపులతో చెవులు హోరెత్తిపోతుంటే అది భరించలేక మరో రెండు వాయించుదామనుకుంది. కాని బాగుండదని అతి ప్రయత్నంమీద తనని తాను నిగ్రహించుకుంది కల్యాణి.

పిల్లలతో ప్రేమయాత్ర

బాబు కళ్లనీళ్లతో, ముక్కుచీమిడితో తండ్రి పాంటును తడిపేస్తూ ఏడుస్తుంటే పాప కన్నీటితో కళ్లను తడుపుకోవటమే కాక చెడ్డీనికూడా తడుపుకుంది — అమ్మ వళ్లో కూర్చుని. దాంతో కల్యాణి కట్టుకున్న పట్టుచీరంతా ఖరాబైపోయింది. ఆ బట్టలతో తడిచిపోయిన పాప చెడ్డీని పట్టుకుని యూనివర్శిటీకి ఎలా వెళ్లటం? తొందరలో ప్లాస్టిక్‌బుట్టను కూడా తెచ్చుకోలేదు. పోనీ చెడ్డీని అందులో పడేద్దామంటే—కళ్యాణికి కళ్లనీళ్ల పర్యంతమయింది.

అంతలోకే యూనివర్శిటీ ముందు టాక్సి ఆగింది. చెడ్డీని పట్టుకుని, దిగి వోసారి తన చీరవంక, చెడ్డీవంక, పాపవంకా మార్చి మార్చి చూసుకుంది కళ్యాణి. కోపం, దుఃఖం అమితంగా పొంగి రాబోయి గొంతుదగ్గరే ఆగిపోయినయ్. కాంతారావు ఆమె అవస్థ చూడలేక ముఖం పక్కకు తిప్పుకున్నాడు.

చివరికి తన కసినంతా భర్తమీదకు చూపిస్తూ 'తండ్రి పిల్లలు వెళ్ళిరండి. షోయిగా తిరిగిరండి. నేనిక్కడేపడి చస్తాను. ఈ చీరతో, చెడ్డీతో యూనివర్శిటీలోకి రావాలంటే ... 'ఆమె కంఠం పూడుకుపోయింది దుఃఖంతో.

కాంతారావు వోసారి కళ్యాణి ముఖంలోకి చూసి అన్నాడు. 'పిల్లలన్న తరువాత ఎవరికైనా యిలాటి పాట్లు తప్పవు. ప్రతి చిన్న విషయాన్నీ ఎందుకంత సీరియస్‌గా తీసుకుని బాధపడ్తావు కళ్యాణి! అన్నీ తెలిసినదానివి ఇంతకంటే నేను నీకేం చెప్పను? ఐనా యిది వేసవికాలం. యూనివర్శిటికి సెలవులు. జనంకూడా ఎక్కువమంది ఉండరు. మన బట్టలెలా ఉన్నాయో చూసే వోపిక ఎవరికీ లేదులే యిక్కడ. పద' అన్నాడు.

'మీకేం కబుర్లు బాగానే చెప్తారు. మీదాకా వస్తేగాని మీకు తెలియదు.'

'చూడు నాపాంటు నిండా మీ అబ్బాయి ముక్కుచీమిడే! నాషర్టుమీద వాడి తల నూనె మరకలు...చూస్తున్నావా సరిగ్గా?' అంటూ ఆమె దగ్గరగావచ్చి నిలబడి చూపించేడు.

భర్తతో పోట్లాటానికి అవకాశం జారిపోయినందున యింక చేసేదిలేక ముఖం పక్కకు తిప్పుకుని 'సరే పదండి' అంది ముక్తసరిగా.

అంతా బయల్దేరేరు ఒక్కొక్క బిల్డింగే చూసుకుంటూ. అప్పటికి కళ్యాణి కోపం తాత్కాలికంగా అణిగిపోయింది. అంతా చూట్టం అయినాక 'బోధి...మన ఉస్మానియా యూనివర్శిటీకంటేఏమంత బాగుందిలే! మన యూనివర్శిటీ ఆర్ట్సుకాలేజీ ఒక్కటిచాలు. దానిముందు యివన్నీ దిగదుడుపే!' అన్నాడు కాంతారావు గర్వంగా. 'ఔను ఎంతైనా అది నవాబులు కట్టించినది కదా. ఆ తీవి, రాజసం, ఆర్టు అన్నీ... వాటికవే సాటి' అంది కళ్యాణి.

వాళ్లలా యూనివర్శిటీ అంతా తిరుగుతుంటే కళ్యాణికి తను కాలేజీలో చదివిన రోజులు గుర్తుకు వచ్చినయ్. ఆ బిల్డింగులు, మధ్య మధ్య చెట్లు, చెట్లనీడల్లో గుంపులు గుంపులుగా నిలబడే విద్యార్థులు, వయ్యారంగా నడచిపోతూ అబ్బాయిల జోక్సుతోకూడిన విసుర్లను విననట్లే నటించి వింటూ, ముసిముసి నవ్వులు నవ్వుకునిపోయే అమ్మాయిలు, స్టాఫ్‌రూములు, క్లాసురూములు, ఆడిటోరియం, బొటానికల్ గార్డెను ... వాటన్నిటి సమక్షంలో సాగిన తమ ప్రణయగాధ, మూగచూపులు, మనసుల సంభాషణలు అన్నీ గుర్తుకు రాసాగినయ్ కళ్యాణికి. కాంతారావుకి కూడా సరిగ్గా అవే విషయాలు జ్ఞప్తికి వస్తున్నాయ్. జనసంచారం లేనిచోటు చూసి వోసారి ఆమెచేతిని తన చేతిలోకి తీసుకుని మెత్తగా వత్తేడు కాంతారావు. కళ్యాణి శరీరం గగుర్పొడిచింది. ఇద్దరూ ఒకరినొకరు ఆనుకుని నడవసాగేరు కొంత దూరం.

బాబు విశాలంగా ఉన్న ఆవరణలో పరుగులు పెడ్తున్నాడు. పాపకూడా తప్పటడుగులు వేస్తూ అన్న ననుసరిస్తోంది.


కాంతారావు, కళ్యాణి ఒకరినొకరు తాకుతూ ఒకరకమైన తన్మయభావంతో నడుస్తున్నారు. 'ఆరోజులు గుర్తుకు వస్తున్నాయి కదూ ... యిదంతా చూస్తుంటే?' ఆమె కళ్లలోకి చూస్తూ అడిగేడు కాంతరావు.

కళ్యాణి బుగ్గలు ఎరుపెక్కినయ్. కళ్ళలో మెరుపులు కురిపిస్తూ అతనివంక వోసారిచూసి చటుక్కున తల దించేసుకుంది.

ఇంతలో పాప అన్నతోపాటు పరుగెత్తబోయి చటుక్కున వో కంకరరాయి తగిలి, క్రింద పడింది.

'అమ్మో!' అంటూ యిద్దరూ పరుగెత్తి కెళ్లేరు. పాప మోకాలు కొంచెంగా చీరుకుపోయింది. కళ్యాణి గుండె కలుక్కుమంది. పాపనెత్తుకుని ఒక్కసారి గుండెకు హత్తుకుంది, 'అయ్యో తల్లీ! ఎంత దెబ్బ తగిలిందే!' అంటూ.

నిజానికి ఆ దెబ్బ అంత పెద్దది కాక



పోయినా తల్లి కంగారుపడటం చూసి మరింత గట్టిగా ఏడవటం మొదలెట్టింది పాప. బాబు బిక్కమొహం వేసుకుని నిల్చుకున్నాడు. చివరకు దానిచేతికి బిస్కట్టు యిచ్చి సముదాయించి, ఏడుపు మాన్పించేరు. ఇంతలో ఏదో కలకలం వినిపిస్తే అటుగ చూసేర్వాళ్లు. 'వెంకట సుబ్బలక్ష్మి టూరిస్టుబస్సు' అక్కడ ఆగటం, అందులోనుండి బిలబిలమంటూ వో పాతిక, ముప్ఫై 'గుండ్లు'గల మనుషులు దిగటం కనిపించింది.

ఆ వచ్చినవాళ్ళ వేషధారణ అదీ చూస్తుంటే తీర్థయాత్రలకోసం వచ్చిన పల్లెటూరి శ్రమజీవుల్లా ఉన్నారు. అందులోని ఆడవాళ్లలో చాలామంది ఆడవాళ్లకు జాకెట్లు లేనేలేవు. కొందరికి ఉన్నా దానిని స్వేచ్ఛగా పైకి పెట్టేసి, పిల్లల నోట్లో రొమ్ము పెట్టి నోళ్లు తెరచుకుని తన్మయత్వంతో పరిసరాలను గమనిస్తున్నారు. మగవాళ్లు నోట్లో చుట్ట పెట్టుకుని కొంచెం పెద్ద పిల్లలను భుజాల మీద ఎక్కించుకుని పెద్ద పెద్ద అంగలువేస్తూ నడుస్తున్నారు. చిన్నా పెద్దా, ఆడా, మగ అన్న తేడా లేకుండా అందరికీ నున్నటి గుండ్లు ఉన్నాయ్. వాళ్ల అవతారాలు చూసేసరికి కళ్యాణికి నవ్వొచ్చింది. ఆ నవ్వును ఆపుకోవడం చేతకాక ఫక్కున నవ్వేసింది కూడా. 'చూడండి! వీళ్లుకూడా 'యూనివర్శిటీ' చూసేవాళ్లే! అసలు వీళ్లకు యూనివర్శిటీకీ, చార్మినార్కీ తేడా యేమిటో తెలిస్తేగా. రెండూ పెద్ద పెద్ద కట్టడాల్లే వీళ్ల దృష్టిలో.' అంది.

'హుష్! గట్టిగా నవ్వకు. వాళ్లు చూస్తే బాగుండదు. పాపం వాళ్ళకి చదువు లేకపోతేనేం, వాళ్లూ మనుషులే కదా! కష్టపడి సంపాదించిన డబ్బును కూడబెట్టుకుని తీర్థయాత్రల నెపంతో ఊళ్లన్నీ తిరుగుతున్నారు. చూడు ఎంత అక్షరజ్ఞానం లేకపోతేనేం! వాళ్లలో కూడా ఏవో దేశ దేశాలు తిరగాలనీ, ఎన్నో విషయాలు తెలుసుకోవాలనీ ఎంత జిజ్ఞాస ఉందో! మనం యిద్దరు పిల్లలకే మానసికంగా వృద్ధులమయిపోయినాం. వాళ్ళు చూడు ఒక్కొక్కళ్లకే అరడజనుమంది పిల్లలన్నా ఉండి ఉంటారు. ఐనా వాళ్ళలో శారీరక దార్ఢ్యంగాని, మానసికమైన ఆరోగ్యంగాని ఏ మాత్రం సన్నగిల్లినట్లు లేవు' అన్నాడు కాంతారావు.

కళ్యాణి నిట్టూర్చింది. 'ఔను. వాళ్లు మనకంటే చాలా అదృష్టవంతులు. వాళ్ళు ఎంతో కష్టపడి సంపాదించే మాట నిజమే కాని, వాళ్లు సంపాదించినవాటిలో పొట్టకు పోగా యింకా మిగుల్చుకుని యిలా ఆనందించగలుగుతున్నారు. కాని మనం [illegible] డిగ్రీలు తెచ్చుకుని, యింత కష్టపడి చదువుకున్నాం కాని కనీసావసరాలను తీర్చే స్తోమతును కూడా యివ్వలేకపోతున్నాయ్ ఆ డిగ్రీలు. ఏమిటో యీ చిత్రం!' అంది కళ్యాణి. అంతటితో ఆమె ఆలోచనలు మరో వైపుకు మళ్లినయ్. మెదడుకు పని కలగడంవల్ల కాసేపు ఆమె నోరు మూత పడింది.

యూనివర్శిటీ అంతా చుట్టటం అయినాక పద్మావతీ కాలేజీకి వెళ్లేరు.

ఎదురు మదురుగా కొందరమ్మాయిలు కనిపించేరు. కాలేజీ బిల్డింగు చాలా అందంగా ఖరీదుగా కనిపిస్తోంది.

కొందరమ్మాయిలు పిల్లలను దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకుంటుంటే కళ్యాణి గర్వపడింది. 'ఫరవాలేదు. నా పిల్లలు యితర్లకు కూడా ముద్దు వస్తారు' అనుకుంది.

ఆ మాటే తిరిగి వచ్చేటప్పుడు భర్తతో అంటే 'నీ పిల్లల అందం చూసి కాదులే వాళ్లు ముద్దు పెట్టుకుంది. ఏదో చిన్న పిల్లలు. ఆ పసితనం చూస్తే ఎంత అందవికారంగా ఉన్నా ముద్దు పెట్టుకో బుద్ధి అవుతుంది ఎవరికైనా' అన్నాడు కాంతారావు.

దాంతో మూడో కన్ను తెరిచింది కళ్యాణి. కాంతారావు ఎంతోసేపు బతిమాలితే గాని ఆమె అలుక మానలేదు. చివరకు టాక్సీ వాళ్ళు ఉండే హోటలు దగ్గర ఆగేసరికి కళ్యాణి కోపమంతా మర్చిపోయి, భర్త వేసే జోకులకు కిల కిల నవ్వుతూ టాక్సీ దిగింది.

భోజనం చేసేక కాసేపు విశ్రమించేరు.

అలసిపోయిన పిల్లలు కడుపులు నిండగానే కంటినిండుగా నిద్రపోయేరు.

కళ్యాణి బడలికగా వళ్లు విరుచుకుంటూ 'యింక అలమేలుమంగ తాయారు గుడి చూసేమంటే రేపు ప్రొద్దునే తిరుపతి వదిలి వెళ్లవచ్చు' అంది.

'రేపు ఉదయం కాళహస్తి చూసి మధ్యాహ్నమే కంచి బస్సు ఎక్కాలి' ఉద్రేకంగా పక్కకు వత్తిగిల్లి ఎడమ చేతిని భార్య నడుం చుట్టూ వేసేడు కాంతారావు.

'అలివేలు గుడి క్రింద ఎందుకుందో! పైనే ఉంటే ఆ వెంకటేశ్వరస్వామితో పాటు ఆవిడను కూడా చూసేవాళ్లం కదా!' అంది కళ్యాణి.

'ఆవిడకు కూడా నీలాగానే ముక్కు మీద కోపం జాస్తిట. వో రోజు భర్త మీద అలిగి, కొండ దిగి ఛరున క్రిందకు దిగివచ్చేసి వేరింటి కాపురం పెట్టిందిట' అంటూ ఆమెను మరింత దగ్గరగా లాక్కున్నాడు కాంతారావు.

'పట్టపగలు ఏమిటా సరసాలు పొండి.' అంటూ అతనిని అవతలకు నెట్టివేసింది. 'ఆవిడ దేవతకాబట్టి సరిపోయింది మొగుడి మీద కోపంవచ్చి వేరేయింట్లో ఉన్నా ఎవరూ ఏమీఅనరు పైగా అదో గొప్ప విషయంగా భావించి ఆవిడను మరింత భక్తి శ్రద్ధలతో పూజిస్తున్నారు. మాలాటి మానవ కాంతలకు మొగుడిమీద ఎంత కోపం వచ్చినా చచ్చినట్లు ఆయనగారి పాదాలదగ్గరే పడిఉండాలి 'హుఁ' అంది విరక్తిగా కళ్యాణి.

'పాదాలదగ్గర ఎవరుపడి ఉండమన్నారోయ్ నిన్ను గుండెలో దాచుకుంటాను రా తల్లీ!' అంటున్నా యింకా గొణుగుతూనే ఉన్నావు నేనేం చేసేది?' అంటూ ఆమెను తన బాహువులతో బంధించి వేసేడు కాంతారావు.

'అయ్యోరామ! పట్టపగలు ... మీకెన్ని సార్లు చెప్పాలి? ఏం మగవాళ్లో! కాసేపు కోపం తెచ్చుకుని దూరంగా ఉందామన్నా ఉండనీయరు. వివాహబంధం బంగారు పంజరంలాంటిది స్త్రీకి...' అని పైకి గొణుగుతూనే ఆ బంగారు పంజరానికి మనస్ఫూర్తిగా తనని తాను అర్పించుకుంది కళ్యాణి.

* * *

అందరూ నిద్ర లేచేసరికి సాయంత్రం నాలుగు దాటింది. అప్పుడు స్నానంచేసి లైట్గా టిఫిను తీసుకుని చల్లబడేవేళ అలివేలు మంగతాయారు గుడి చేరుకున్నారు.

అక్కడ జనం ఎక్కువగా లేరు. పైగా చల్లని సాయంసమయం, అగరువత్తు

ధూప సువాసనలతో నిండిన వాతావరణం ఎంతో ఆహ్లాదకరంగా ఉంది.

గుళ్ళో పని అయినాక, బయటకు వచ్చి చాలాసేపు అక్కడనే మాట్లాడుకుంటూ కూర్చున్నారు — ఆ వాతావరణాన్నుండి త్వరగా వెళ్ళటం యిష్టంలేక.

ఐతే ఆ ప్రశాంతతకు భంగం కలిగిస్తూ పిల్లలు ఒక ఘాతుక కృత్యం చేసేరు. ఎలా వచ్చిందో అక్కడ-యింత ఆవుపేడ ఉంటే అందులో కాలువేసి జర్రున జారేడు బాబిగాడు.

నడుం నొప్పి పుట్టి వాడు ఏడుస్తుంటే వాడు బట్టలు, కాలి బూట్లు పాడుచేసుకున్నందుకు చిరాకుపడింది కళ్యాణి. ఎలాగో వాడి చొక్కాకి, లాగూకి అంటిన పేడను తుడిచి, నీళ్లతో కడిగి, తడిసిన చెప్పులను తొడుక్కోనని బాబిగాడు సత్యాగ్రహం చెయ్యటంవల్ల వాటిని చేతోనే పట్టుకుని విసుగు చెందిన మనసుతో తిరుగుప్రయాణం ప్రారంభించేరు ఆ దంపతులు.

'పాడు పేడ! ఎక్కణ్ణుంచి వచ్చిందో!' అంది కళ్యాణి విసురుగా.

'ఎక్కణ్ణుంచి వస్తుంది పేడ? పశువుల దగ్గరనుండి!' అంటూ లాపీగా సమాధానమిచ్చేడు కాంతారావు.

'సర్లే. మీ తెలివి తేటలకు సంతోషించేం. పేడ పశువులదేనని నాకూ తెలుసు. ఆ పశువులు అక్కడకు ఎలా వచ్చినాయని అంట!' అంటూ భర్తని గద్దించినట్లు అడిగింది కళ్యాణి.

'ఏమో. నన్నడిగితే నాకేం తెలుస్తుంది? ఈ రోజుల్లో మనుషులకు దేవుడి మీద భక్తి సన్నగిలేసరికి పశువులకే భక్తి పుట్టుకొస్తున్నట్లుగా ఉంది. బహుశా దేవి దర్శనంకోసం వచ్చిన భక్త పశువులలో ఎవరో ఆ పుణ్యం కట్టుకుని ఉంటారు.' అన్నాడు కాంతారావు.

కళ్యాణి పక పక నవ్వింది. 'ఫరవా లేదు. మీరు జోక్స్ బాగానే వేస్తారు' అంటూ సర్టిఫికేట్ యిచ్చేసింది భర్తకు.

'థాంక్స్' అంటూ ఆ సర్టిఫికేటును సవినయంగా అందుకున్నాడు కాంతారావు.

హోటలుకి తిరిగి వెళ్ళేక భోజనం చేసి త్వరగా నిద్రపోయేరు. మర్నాడు ఉదయం కాళహస్తి వెళ్ళవలసి ఉంది కనుక త్వరగా లేవాలి కదా అని త్వరగా నిద్రపోతే మంచి ఆడుకుంటున్న పిల్లలను బలవంతాన లేపింది కళ్యాణి.

పిల్లలతో ప్రేమయాత్ర

పగలు చాలాసేపు నిద్రపోవటంవల్ల పిల్లలకు త్వరగా నిద్ర రానేలేదు. వాళ్ళు నిద్రపోయేదాకా చేతో చిచ్చి కొట్టీ కొట్టీ ఆమె కుడిచెయ్యి కాస్తా నొప్పి పుట్టింది. వాళ్ళు నిద్రపోయేసరికి అరగంటకు పైగా పట్టింది.

'అమ్మయ్య! ఇప్పటికి నిద్రపోయేరు!' అనుకుంటూ నొప్పి పుడుతున్న చేతిని ఫ్రీగా వదిలేసి వెల్లికిలా పడుకుంది కళ్యాణి.

'పిల్లలనైతే నిద్రబుచ్చేవు. మరి నన్ను కూడా నిద్రపుచ్చవూ?' అంటూ కాంతారావు వచ్చి ఆమె గుండెమీద తలానించి పడుకున్నాడు.

అతని తల మీద ముద్దు పెట్టుకుని 'నిజం కాంతం! నువ్వు కూడా నా కంటికి చిన్న పిల్లడిలాగానే కనిపిస్తావు. నా పెద్ద కొడుకివి నువ్వే!' అంటూ కండ్లు ఆర్ద్రమవుతుండగా అతని తలని తన గుండెకు మరింత దగ్గరగా హత్తుకుంది కళ్యాణి.

కాంతారావు పసిపిల్లవాడిలా ఆమె శరీరపు ఒంపులలో వదిగిపోయేడు. మరో అరగంట గడచేసరికి వాళ్ళిద్దరూ కూడా గాఢ సుషుప్తిలోకి మునిగిపోయేరు.

తెల్లవారగానే స్నానాలు, టిఫిన్లు అన్నీ ముగించుకుని ఎనిమిది గంటలకు కాళహస్తి వెళ్ళే బస్సులో లగేజితోసహా వెళ్ళి కూర్చున్నారు కాంతారావు కుటుంబ సభ్యులంతా. ప్రయాణం ఆహ్లాదకరంగా, క్లుప్తంగా జరిగిపోయింది. వేసవికాలం అవటంవల్ల పదిగంటలకే ఎండ ఛ్రుమని కాచేస్తోంది.

దేవాలయంలోకి వెళ్ళాలంటే ముఖ ద్వారం నుండి మూడు ఫర్లాంగుల దూరం నడచి వెళ్ళాలి. ముఖద్వారం దగ్గర ఉన్న కొబ్బరికాయల దుకాణాల వాళ్ళు చెప్పులు అక్కడనే విడిచి వట్టి కాళ్ళతోనే లోపలికి పోవాలి అన్నారు. 'దేవుడిక్కడ లేదు కదయ్యా! దేవాలయం దగ్గరకు వెళ్ళేక అక్కడ విడుస్తాం. ఈ ఎండలో వట్టికాళ్ళతో ఎలా నడచేది?' అన్నాడు కాంతారావు.

'ఇదంతా దేవాలయానికి సంబంధించిన ప్రదేశమే! ఏమైనాసరే చెప్పులతో ఈ ప్రదేశంలో నడవటానికి వీల్లేదు' అంటూ ఖచ్చితంగా చెప్పేరు వాళ్ళు.

ఇక చేసేదిలేక చెప్పులు విడిచి కాళ్ళు బొబ్బలెక్కుతుండగా కళ్యాణి కళ్ళనీళ్లను బలవంతాన నిగ్రహించుకుంటూ గబగబ నడుస్తూ వెళ్ళింది. కాంతారావు బాబుని, కళ్యాణి పాపను ఎత్తుకుని వడివడిగా నడుస్తున్నారు.

కాంతారావు మనసు విలవిల లాడి పోతుంది. కళ్యాణి కాళ్ళు ఆ ఎండకు ఎలా కందిపోతాయో అతనికి బాగా తెలుసు. ఎండలో రెండు నిమిషాలపాటు నిల్చుంటేనే మనిషి మహా ఆయాసపడి పోతుంటుంది. అలాటిది ఈమూడు ఫర్లాంగుల దూరం పాపనెత్తుకుని కాళ్ళకు చెప్పులు లేకుండా బాగా కాలిన బండలమీద నడవాలంటే...

వాళ్ళముందు పరుగులుపెడుతూ నవ్వుకుంటూ పోతున్న గుండ్లను చూసి అంత బాధలోకూడా ఫక్కున నవ్వి 'వెంకట సుబ్బలక్ష్మి టూరిస్టు సర్వీసు వాళ్ళుకూడా వచ్చేరండోయ్. వీళ్ళుకూడా మనతోపాటే ప్రయాణం చేస్తున్నారు.' అంది భర్తతో.

'ఔను వాళ్ళుచూడు ఎంత అనాయాసంగా నడుస్తున్నారో! వాళ్ళకి ఎండ ఒక లెక్కా? అసలు వాళ్ళెప్పుడన్నా చెప్పులేసుకున్న వాళ్ళయితే కదా! ఇంత కన్న పెద్దఎండలో కూడా వాళ్ళు రోజూ చెప్పులు లేకుండా నడుస్తారు. అదృష్టవంతులు.' అన్నాడు కాంతారావు. భర్త

వంటలు

గోధుమ గారెలు

కావలసిన సామగ్రి:

గోధుమపిండి—1 పావు

బియ్యం పిండి—1 పావు

జీలకర్ర—1 స్పూన్

పచ్చిమిర్చి : 10 కాయలు

ఉప్పు—తగినంత

చేయువిధము:

2 కప్పులనీరు పొయ్యిమీదపెట్టి జీలకర్ర, మిరపకాయ ముక్కలు, ఉప్పు వేయాలి. ఈ నీరు బాగా మరుగునపుడు గోధుమ పిండిని బియ్యం పిండిని వేయాలి. పిండి ఉడికిన తరువాత చూసి దింపుకోవాలి. కావలసిన వారు ఈ ఉడికిన పిండికి ఇంగువకూడా వేసుకోవచ్చును. పిండి ఆరిన తరువాత చిన్న, చిన్న ఉండలుగా చేసుకొని, వాటిని మనము గారెలు తట్టేనట్టు తట్టి నూనెలో వేయించాలి. ఇవి కరకరలాడుతూ తినుటకు చాలా బాగా ఉంటాయి.


—ఎ. శైలజ.

అలా అనగానే కళ్యాణికి తన కాళ్ల మంటలు జ్ఞప్తికివచ్చి, చిందులువేస్తూ వడపోగింది.

చివరి కెలాగైతేనేం దేవాలయం వద్దకు నీడలోకి చేరుకున్నారు. అక్కడికి వెళ్ళ గానే పాపని అరుగుమీద కూలేసి కళ్యాణి కూడా చతికిలపడి మాటమంతీ లేకుండా పదినిమిషాలపాటు కూర్చుండి పోయింది.

కొన్ని మంచి నీళ్లిప్పించేడు భార్యకీ పిల్లలకు కాంతారావు. భక్తులందరితోకలిసి వాళ్లుకూడా దేవాలయంలోకి ప్రవేశించారు.

(ఇంకా ఉంది)



కళ్ళల్లో పెళ్ళిపందిరి



పి. పద్మశ్రీవాణి

పోర్టికోలో స్కూటరు స్టాండువేసి మెట్లెక్కి లోపలకు వెళ్ళబోతూన్న శ్రీనివాస్ క్షణకాలం ఆగిపోయేడు లోపల నుంచి బిగ్గరగా వినిపిస్తూన్న పద్మిని మాటలకి. మరోక్షణంలో బూట్లు గబగబా విప్పేసి పుస్తకాలు కుర్చీలో పడేసి లోపలకు పరుగెత్తేడు ఇరవైఏళ్ల శ్రీనివాస్ 'పద్మక్కా' అంటూ.

డైనింగ్ రూమ్‌లో తల్లి దగ్గర కూర్చుని కబుర్లు చెప్తూన్న పద్మిని ఎదురు వచ్చిందతనికి. 'అక్కా...ఎప్పుడొచ్చావ్...?'...!... సంతోషంగా అక్క చేతులు పట్టుకు అడిగేడు. చిరునవ్వు చిందింది పద్మిని పెదవులపై. తనకన్నా ఎత్తు ఎదిగిపోయిన తమ్ముడిని ఆప్యాయంగా చూసింది. పద్మిని చేతులకు అభిమానం కురిసే కళ్లతో చిన్న పిల్లాడిలా చూస్తూన్న శ్రీనివాస్‌ను చూస్తూ అప్పుడే అటుగా వచ్చిన జానకమ్మగారు నవ్వుకొన్నారు.

ప్రక్కగది గుమ్మంలోంచి కిల కిలా నవ్వు విన్పించిందతనికి. చివ్వున తల తిప్పేడు శ్రీనివాస్. అంతవరకూ గుమ్మంలో నిలబడే వాళ్లని చూసి నవ్వుతూన్న ఆ అమ్మాయి మెరుపులా తప్పుకు మాయమయింది. సిగ్గుగా అక్క చేతుల్ని వదిలేసేడు శ్రీనివాస్. అతడి చెంపలు ఎర్రగా అయిపోయాయి. తమ్ముడిని చూసి ముచ్చటగా నవ్వింది పద్మిని.

'అమ్మా వీడిలో ఇంకా ఆడపిల్లతనం పోలేదే' అంటూన్న పద్మిని నవ్వుతో శృతి కలిపేరు జానకమ్మగారు.

'అది ఎవరో...గుర్తు పట్టావురా...వాసూ...అమ్మా...హిమా ఇటురా తల్లీ...మావయ్య చూస్తాడు నిన్ను'...

'నేను రాను బాబూ' గదిలో ఓ మూలకి ఒదిగిన హిమ సిగ్గుగా అంది.

'బిందూ... ఇటురా'... తల్లి పిలుపుతో నెమ్మదిగావచ్చి తల దించుకొని నిలబడింది హిమబిందు. పన్నెండేళ్ల పిల్లగా ఆమెను చూసిన శ్రీనివాస్...పదిహేడేళ్ల వయసులో అపర రతీదేవిలావున్న ఆమెనుచూసి ఆశ్చర్యపోయేడు. 'ఆడపిల్లలు త్వరగా ఎదుగుతారంటారు నిజమే' అనుకొన్నాడు అంతరంగంలో. నెమ్మదిగా కళ్లెత్తింది హిమ. ఆమెచూపులు శ్రీనివాస్ కళ్ళతో ఒక్క క్షణం కలుసుకు మెరుపులా విడిపోయాయి. ఛప్పున లోపలకు వెళ్లిపోయింది హిమబిందు.

'చిన్నమావయ్యా...' తుళ్లిపడ్డాడు శ్రీనివాస్,

పద్మిని కొడుకు పదేళ్ళ విద్యాసాగర్ శ్రీనివాస్ కాళ్ళు చుట్టేశాడు.

'నో...విద్యా...' శ్రీనివాస్ వాడిని రెండుచేతులా పైకెత్తి ముద్దు పెట్టుకొన్నాడు.

'ఎప్పుడొచ్చారక్కా...అసలు ఈ మంత్ ఎండింగ్‌కి కాని రానన్నారుగా. బావగారు ఏరి...?'

'ఇప్పుడడుగుతున్నావురా...బావేరీ అని ...మేం ఇంటికి వచ్చేసరికి పదిగంటలయింది...నువ్వు తొమ్మిదికే కాలేజి కెళ్ళావని అమ్మ చెప్పింది...అసలు ఇప్పుడే వచ్చేంవాళ్ళం కాదుగానీ...వీసా అవి తొందరగానే వచ్చేశాయి. ఎప్పుడొచ్చి భారత భూభాగం చూస్తానా...అని కొట్టుకుపోయానురా నిజంగ ...మేం నాలుగురోజుల క్రిందటే వచ్చాంలే...మా మావగారింటికి వెళ్ళి నిన్న అక్కడ బయలుదేరి ఈరోజుకి ఇక్కడకి చేరుకున్నాం... మీ బావగారు బజారుకి వెళ్ళారు...చాలా వివరాలు...? ఇంతకీ నీ చదువెలా వుందిరా...వాసూ?...'

'నా చదువుకేం అక్కా...బాగానేవుంది' విద్య బుగ్గలు ముద్దు పెట్టుకుంటూ చిన్నగా నవ్వేడు శ్రీనివాసు.

'నువ్విలా బాగా చిక్కిపోయావేంరా... ఇంజనీర్‌వి నువ్వే ఈసురోమంటే...ఇంక దేశానికేం సేవ చేస్తావూ?...' చిలిపిగా నవ్వింది పద్మిని.

'నీ కొంటెతనం పోలేదక్కా...స్టేట్స్ కెళ్ళొచ్చినా'...ఆప్యాయంగా అక్క ముఖంలోకి చూసేడు.

ఇంతలో వచ్చిన రమణని చూస్తూ వాళ్ళ సంభాషణ ఆగిపోయింది.

'హలో... బావగారూ....నమస్కారం... రండి...అక్కని మీకోసం ఇప్పుడే అడుగుతున్నాను...'

చనువుగా వాసు చేయి అందుకు ఆప్యాయంగా నొక్కేరు రమణ చిరునవ్వుతో.

'ఇందాకే వచ్చాం వాసు...ఫైనలియర్ కదూ...బాగా చదువుతున్నావా?...'

'అవునండీ...బాగానే చదువుతున్నాను' వినయంగా చెప్పేడు శ్రీనివాస్.

'భోజనానికి రండమ్మా...రమణా కాళ్ళు కడుక్కో బాబూ'...జానకమ్మగారు అందరికీ చెప్పేరు. భోజనం ముగించుకొని కాలేజీ కెళ్ళడానికి పుస్తకాలకోసం తన గదికి వచ్చిన శ్రీనివాస్ ఆశ్చర్యంగా చూసేడు తన గది తలుపులు తెరచి వుండటం చూసి. లోపల పుస్తకాలు తిరగవేస్తూన్న హిమ వులిక్కిపడింది. వెనక్కి వచ్చి మెట్లమీద నిలబడి తల్లిని పిలిచేడు.

'ఎందుకురా' మెట్లు ఎక్కి వచ్చింది ఆవిడ.

'టేబిలుమీద నా పుస్తకాలున్నాయి పట్టుకురా అమ్మా.'

విస్మయంగా కొడుకుని చూస్తూ లోపలకు వెళ్ళిన ఆవిడ అర్థమైనట్లు చిరునవ్వుతో పుస్తకాలు తెచ్చి అందించింది. స్కూటరుమీద దూరం అవుతూన్న ఆతడి సుందరరూపం చూస్తుండిపోయింది బాల్కనీలో నిలబడ్డ హిమబిందు.

ఆ రాత్రి పండువెన్నెలలో టెర్రస్ మీద భోజనాలు ఏర్పాటుచేసేరు జానకమ్మ గారు.

మీల్సు టేబిలుమీద తెల్లని క్లాత్ పరవబడింది. వెండి కంచాల్లో అన్నం వడ్డించేడు వంటనాయర్. చల్లగాలి వీస్తూంది. పారాపెట్ మీదకి కుండీల్లోంచి పాకిన సన్నజాజి తీగ తెల్లని పూవులు విరగబూసి తీయని పరిమళం అంతటా వెదజల్లుతున్నాయి. ఎంతో ఆహ్లాదంగా వుంది ఆ వాతావరణం

'చూడండి బావగారూ ..మీరు విదేశ పర్యటన ముగించివచ్చిన సందర్భంలో మా మూన్ లైట్ డిన్నర్ బాగుందాండీ'... హాస్యంగా నవ్వుతూ అన్నాడు శ్రీనివాస్.

'నిజమేనోయ్ వాసూ...' రమణ పెదవులు చిరునవ్వుతో విచ్చుకొన్నాయి.

'మరి నీ పెళ్ళి ఎప్పుడురా వాసూ... అమ్మనింకా ఎంతకాలం శ్రమ పెడతావూ. ...నాన్న, అన్న, వదినా, పిల్లలు అక్కడా ...నువ్వు, అమ్మ ఇక్కడాను...ఈ సంవత్సరంతో చదువు అయిపోతుందిగా?...'... మధ్యలోనే ఆమె మాట అందుకొన్నాడు శ్రీనివాసు.

'ఏం కాదక్కా... నాన్నగారు హెల్త్ కోసం అక్కడకి వెళ్ళారు అంతే...మరో రెండు నెలల్లో వచ్చేస్తారు...'

'ఆ సంగతి నాకూ తెలుసులేవోయ్... అమ్మ వయసువాళ్ళు హాయిగా కోడళ్ళచేత సేవలు చేయించుకొంటున్నారు...నువ్వేమో పెళ్ళే వద్దని భీష్మించుక్కూర్చున్నావుట...?'

'అమ్మ చెప్పిందా ఏం...నీకు...?' అసహనంగా కుర్చీలోకదిలి ముఖం చిట్లించుకొన్నాడు పెళ్ళిమాట వినేసరికి.

'మా హిమని చేసుకోకూడదురా వాసూ ...దానికి నువ్వంటే ఇష్టం.'

'ఛీ...పోమ్మా'... హిమబిందు సిగ్గుతో ముడుచుకుపోయింది.

అప్రయత్నంగా తలెత్తి ఆ వైపు చూసిన శ్రీనివాస్ పరవశంగా చూసేడు ఒక్క క్షణం.

తెల్లగులాబి లాంటి హిమబిందు, తెల్లనిబట్టలు, జడలోంచి భుజంమీదుగా జారే సన్నజాజులు ముత్యాలనగలు శాంతి దేవతలా వున్న హిమ ఆ తెల్లని వెన్నెల్లో పాలరాతిబొమ్మలా మెరిసిపోతోంది. హిమ తెలుపుకు బావేగానీ...ఆ కళ్ళు, నవ్వు అంతా అక్కపోలికే... ఆ కళ్ళల్లో ఏం కాంతులూ...!...!...!...ఆ చిరునవ్వు అయస్కాంతంలా ఆకర్షించిందతడిని.

శ్రీనివాస్ హిమను తదేకంగా చూడటం గమనించి అంది పద్మిని.

'దాన్నేం చూస్తావు కానీ...ముందు మైసూరుపాక్ తిను...నీ కిష్టమని బొంబాయినుంచి తెచ్చాను...' వులికిపడి చూపులు తిప్పుకొన్నాడు. పద్మిని కళ్ళు కొంటెగా మెరుస్తూ పెదవులపై చిరునవ్వు తనని వెక్కిరిస్తున్నట్లుగా తోచిందతనికి. మౌనంగా మైసూరుపాక్ ముక్కలు చిదుపుతూ కూర్చున్నాడు. జానకమ్మగారు, రమణ తలవంచి నవ్వుకొంటే ...వంటనాయరు అన్నపళ్ళెం వెనక నవ్వు దాచుకొన్నాడు.

* *

మరో పదిరోజులు అందంగా కదలిపోయాయి. ఏలూరు నుంచి సత్యదేవ్ ఉత్తరం వ్రాసేడు. పద్మినిని, రమణని పిల్లలని రమ్మని ఆహ్వానిస్తూ. జానకమ్మగారి మరిదికొడుకు సత్యదేవ్. చిన్నప్పుడు చదువుకోసం [illegible] గారింట్లో రెండేళ్ళు వుంది టికి దేవ్ నాలుగునెలలు

కళ్ళల్లో పెళ్ళి పందిరి

చేతుల్లో పెరిగిన దేవ్ అంటే ప్రత్యేకాభిమానం పద్మినికి.

'అమ్మా ... దేవ్ లెటరు వ్రాసేడు... ఏలూరు వెళ్ళాలి···పిన్ని బాబాయ్ ఎలా వున్నారో...'

'చెప్పకుండా వెళ్ళిరా తల్లీ...నువ్వంటే వాళ్ళందరికీ ప్రాణం...వాడి పెళ్ళికి నువ్వు స్టేట్స్‌లో వున్నావు. వాడు ఒకటే గొడవ... 'అక్క లేదు పెద్దమ్మా...' అని'...

'మరదలు పిల్ల ఎల్లా వుందీ...నా తమ్ముడి సెలక్షన్ ఎంతబావుందీ చూడాలి' సంబరంగా అంది పద్మిని. ఎర్నాడే ప్రయాణం...ఆరోజు...

'తమ్ముడూ...చెప్పరా...ఇంతకీ హిమను చేసుకొంటావా ... లేదా? ...' నిలవేసిందతడిని. శ్రీనివాస్ ఇబ్బందిగా కదిలేడు...'ప్లీజ్···క్షమించక్కా...నాకు పెళ్ళిని గురించిన ఆలోచనేరాదు ... నా ఆదర్శాలు నీకుతెల్సు...పెళ్ళిలాంటి చెరసాలలో నేను తగుల్కోను ... నాదృష్టి ఎంతసేపూ డిగ్రీలు, డాన్సులూ...ఇదే నా ప్రపంచం' ఆవేశంగా అన్నాడు శ్రీనివాస్.

'ఊ... బాసున్నాయి ఆదర్శాలు... ఈ యువకర్తకపు వేడిలో ఉపన్యాసాలు దంచగానే సరిపోదు. ఇప్పుడేం అన్పించక పోవచ్చు కానీ...రక్తంలో వేడి చప్పగా చల్లారాక జీవితానికోతోడు కావాలని పిస్తుంది...అప్పుడు...చేతులుకాలాక ఆకులు పట్టుకొన్న చందమవుతుంది బ్రతుకు. అయినా ఇప్పుడు ఇల్లా ఉపన్యాసాలు ఇచ్చిన వాళ్లను చూశాగా ... ఎవరైనా వో లక్ష కట్నం ఇస్తామంటే ఎగిరి గంతేసి పిల్ల ఎలా వున్నాసరే మూడు ముళ్ళూ వేసేస్తారు...నేను ఏం తక్కువ చెయ్యను లేదా...నాశక్తి కొద్దీ...'

'అక్కా...' శ్రీనివాస్ గర్జనముందు పద్మిని గొంతులో మాట్లు ఆగిపోయాయి.

'కట్నంకోసం ఆశపడేంత నీచ మన [illegible] దయవల్ల నాకింకా రాలేదు ... [illegible] ఇట్లా మాట్లాడలేదు శ్రీని[illegible] కురుస్తున్నాయి. శరో[illegible] [illegible] రక్తం మరిగి వెచ్చగా ఆవిర్లు [illegible]సాగుకొచ్చింది. ఆతడి ముఖ [illegible]కిందుగా ఎర్రగా కంది [illegible]శమంతా చిదిమితే రక్తం [illegible]కారేంతగా అయిపోయింది.

పద్మిని మాటలకన్నా...ఆమె గొంతులో అవహేళన ... తన వ్యక్తిత్వాన్ని అల్పంగా అంచనావేసిన ఆ మనసు మరీ కలవర పరచాయతడిని. మరోమాటకి ఎదురు చూడకుండా చకచకా మెట్లుదిగి వెళ్ళిపోయేడు.

తొందరపాటుతో తను అనేసిన మాటలకి పశ్చాత్తాప పడింది పద్మిని. జానకమ్మగారు ఎటూ చెప్పకుండా మౌనంగా వుండిపోయారు. మనవరాలిని కోడలుగా తెచ్చుకోవాలనీ, పెళ్ళేవద్దని భీష్మించుక్కూర్చున్న చిన్నకొడుకు మనసు మారాలని ఆవిడ ఆకాంక్ష. ఆరోజంతా ఇంటికి రాలేదు శ్రీనివాస్. పద్మిని కళ్లల్లో నీళ్ళు ఇంక లేదు. రాత్రి పన్నెండుగంటల తర్వాత అలసిపోయిన ముఖంతో, కళ్లనిండా బాధతో ఇంట్లోకి అడుగుపెట్టిన తమ్ముడిని క్షమించమని అడిగే సాహసం లేకపోయింది ఆమెకు.

ఆమె వేదన గమనిస్తూన్న రమణ చిరాట్లువేసేడు·

'నీకసలు మతిపోతూందేం ... పద్మా... వాడుని అన్నిమాటలు అనడానికి నీకు మనసెలా తోచిందీ?...'నాకు పెళ్లొద్దు మొర్రో' అని అతనంటుంటే... హిమని చేసుకోనన్నాడనేగా నీకోపం...'

'మీరూ అల్లాగే అంటున్నారా'... ఆతడి కాళ్లవైపు మంచంమీద కూలబడిపోయి బావురుమంది పద్మిని. రమణ కరిగిపోయేడు అతను రెండుచేతులూ చాపి పద్మినిని గుండెల్లోకి తీసుకొంటూ అనునయంగా అన్నాడు.

'నీకు కోపంవచ్చినా...సంతోషం వచ్చినా పట్టలేం పద్మా...ఎప్పుడెలా మాట్లాడాలో కొంచెం ఆలోచించుకోవాలి...' భర్త గుండెల్లో అలసటగా కళ్ళు మూసుకుంది పద్మిని.

* * *

తెలిసో... తెలియకో తను వాడి మనసు నొప్పించింది. ఇప్పుడు క్షమించమని అడిగినా ఆ బాధ వాడు మరచిపోతాడా...? మనసులో మమత బదులు అసహ్యం నిలిపిందా తను. అందుకే అంటారు కాలు జారినా తీసుకోవచ్చుగాని నోరు జారితే లాభంలేదని. ఉదయం అయిదుగంటలకే లేవడం అలవాటు శ్రీనివాస్‌కి. పైకి వెళ్లింది పద్మిని. గదిలోలేడు శ్రీనివాస్. టెర్రస్‌మీద కూర్చుని శూన్యంలోకి దిగులుగా చూస్తున్నాడు అతను.

'అక్క తొందరపాటు తనకి తెలిసిందే... తనయినా అట్లా అనకుండా వుండాల్సింది ... అయిదేళ్ల తర్వాత తిరిగి ఈ గుమ్మంలోకి ఎంతో ప్రేమగా అడుగు పెట్టిన అక్కమనసు గాయపరిచాను'... అతని [illegible] అది.

అడుగుల చప్పుడుకు తలెత్తి చూసేడు. ఎదురుగా పద్మిని పారాపెట్ అంచు పట్టుకొని తలవంచుకు నిలబడివుంది.

'అక్కా...'

లేచి నిలబడ్డాడు శ్రీనివాస్.

'తమ్ముడూ ...నన్ను క్షమించరా... తొందరపడ్డాను నిన్న ... రియల్లీ వెరీ సారీ...'

'ఛ...ఏం మాటలక్కా?' ... ఆమె ముఖం వంకచూస్తూ 'అదేమిటక్కా... ఎక్కడికీ ప్రయాణమవుతున్నావే...'?

గులాబిరంగు పట్టుచీరమీద అదేరంగు బ్లవుజు...తలంటు పోసుకొన్న జుత్తు గాలికి వదులుగా ఎగురుతోంది. కుడిచేతో మాటి మాటికి ముఖంమీద పడ్తూన్న జుత్తుని పైకి తీసుకొంటూంటే చేతి గాజులు ఘల్లుమంటూ మృదువుగా శబ్దం చేస్తున్నాయి. నుదుట ఎర్రని కుంకుమ... నవ్వేకళ్ళు, సన్నని నడుముతో ముప్ఫయి అయిదేళ్ల పద్మిని ఇంకా పాతికేళ్ల పిల్లలా వుంటుంది. శ్రీనివాస్ మాటలకి కిలకిలా నవ్వింది పద్మిని.

'ఇంట్లో వుంటావుగాని...నీకేం పట్టుదురా...దేవ్ రమ్మని వ్రాసేడుగా...నేను, మీ బావగారు, విద్య వెళ్తున్నాం. అమ్మ చిరుమని కొన్నాళ్ళు వుండమంటూంది. ఏలూరు నుంచి మద్రాస్ వెళ్ళి నాన్నగార్ని వాళ్ళని చూసి వారంతర్వాత సాగర్ వెళ్తాం...డ్యూటీలో జాయిన్ కావాలిగా మీ బావగారు.'

తనవల్ల అక్క వెళ్ళటంలేదు... శ్రీనివాస్ సమాధానపడ్డాడు.

'మళ్ళీ ఎప్పుడు వస్తావే అక్కా...'

తమ్ముడంత ఆప్యాయంగా అడుగుతూంటే మనసులో వ్యధ దూదిపింజలా



కావాలనుకొనే వారు వివా
ఆరోగ్య పానీయపు తయారులో ఒక ఘనమైన సాధన—వివా!
వివా ప్రతి చెంచాలోను ప్రోటీనుయొక్క ఆరోగ్యము, కార్బొహైడ్రేటుయొక్క శక్తి, పాల మీగడ సారము మరియు మాల్ట్ యొక్క మంచి గుణము యిమిడి వున్నాయి.
వివా, ఆరోగ్యకరమైన తేలికగా జీర్ణమయే పోషణకు
వివా పగలంతా ఎంతో శక్తిని, రాత్రంతా సుఖమైన విశ్రాంతిని యిస్తుంది. త్వరగా కరిగే కార్బొహైడ్రేట్లు, సులభముగా జీర్ణమయే ప్రోటీన్లుగల వివా రోగులకు, రోగమునుండి కోలుకొంటున్న వారికి దివ్యమైన పుష్టికరమగు ఆహారము. మీ డాక్టరును అడగండి, ఆయన అదే సలహా యిస్తారు.
వివా
ViVA
The Double Action Health Drink
FORTIFIES YOU FOR THE DAY
RELAXES YOU FOR THE NIGHT
"వివా, మొట్టమొదటి గొప్ప రుచిగల ఆరోగ్య పానీయము."
Shilpi II 20C/71 TEL

విరిగిపోయింది. ఆ ఆత్మీయతకి ఆమెకళ్ళు తడిశాయి. ఒక్కసారిగా శ్రీనివాస్ కళ్ళవెంట నీళ్ళు తిరిగేయి.

'నడువు...నేనూ వస్తున్నాను...' పద్మినివెంట మెట్లు దిగుతూ

'అక్కా...నన్ను మన్నించు... నిన్ను బాధ పెట్టాను కదూ...' పద్మిని తల తిప్పలేదు. ఉబికి వస్తూన్న దుఃఖం వాసూ కంట పడకూడదనే. అందుకే ఆత్మీయతకి అంత విలువ.

గుమ్మంలో రిక్షా సిద్ధంగా వుంది. రమణ మెట్లు దిగుతూన్న వాసు చేయి అందుకొని స్నేహంగా నవ్వేడు. 'వెళ్ళొస్తాం ...వాసూ...బాగా...చదువు... విష్ యూ ఆల్ ది బెస్ట్...'

శ్రీనివాస్ అభిమానం కురిసే గొంతుతో అన్నాడు. 'మళ్ళీ తొందరలో ఒకసారి రావాలి మీరు బావగారూ...అసలు వచ్చి వెళ్ళే లేదు...'

రమణ రిక్షా ఎక్కి పద్మిని ప్రక్కగా కూర్చున్నాడు. తన చేతుల్లోకి వచ్చిన విద్య బుగ్గలు ముద్దు పెట్టుకొని రిక్షా ఎక్కించి వెనక్కి వచ్చి నిలబడ్డాడు శ్రీనివాస్. విద్య 'చిన్నమావయ్యా...గుడ్‌బై...' అంటూ చేయి వూపేడు.

జానకమ్మగారు మనవడి తల నిమిరి, కూతురికి జాగ్రత్తలు చెప్పారు. రిక్షా కదిలింది. ఎందుకో తలతిప్పి వెనక్కి చూసిన పద్మిని చిన్నగా నవ్వుకొంటూ రమణ భుజం కుదిపి వెనక్కి చూపిస్తోంది. రమణ పెదవులపై మందహాసం మెరిసింది.

'ఏమిటీ' ఆశ్చర్యంగా ప్రక్కకి చూసిన శ్రీనివాస్‌కి వాళ్ళ నవ్వుల అర్థం తెలిసింది. తను చూసుకోకుండా వచ్చి హిమ ప్రక్కనే నిలబడ్డాడు ... రిక్షా కనుమరుగయ్యేంత వరకూ చూసి ప్రక్కకి తిరిగిన హిమ ఉలికిపడింది శ్రీనివాస్‌ని చూసి.

[illegible]ం ప్రవేశించింది. ఎండలు, [illegible]తాపం అంటున్నాయి. [illegible] గడుస్తున్నాయో తెలియదు శ్రీనివాస్‌కి. పరీక్షలు వచ్చేస్తున్నాయి. ఎక్కడ చూసినా హడావుడి. ప్రిపరేషన్ హాలిడేస్‌లో రోజంతా చదువుతో గడచిపోతోంది. అతను ప్రతి సంవ

కళ్లల్లో పెళ్లి పందిరి

త్సరం ఫస్ట్‌క్లాస్ డిస్టింక్షన్‌లో పాసవుతూన్నా పరీక్షలంటే హడలిపోతూ వుంటాడు.

హిమ ఇంట్లో వుండటంవల్ల మేడ మీదే ఎక్కువభాగం గడుపుతున్నాడు. నౌకర్లు టిఫిన్‌లు కాఫీలు పైకి చేరవేస్తూంటే భోజనానికి మాత్రం మేడదిగి వస్తున్నాడు శ్రీనివాస్.

ఆ కాసేపట్లో హిమ కనిపిస్తే విసుగ్గా ముఖం చిట్లించుకొనేవాడు. అది గమనించే హిమ మనసు కష్టపడింది. ఎప్పుడూ ఆతడి కంటపడకుండా తప్పించుకు తిరిగేది. వీళ్లిద్దరినీ చూస్తూ గాఢంగా నిట్టూర్పు విడిచేది జానకమ్మగారు. 'వీడికి జన్మకి పెళ్లికాదు కాబోలు...నారాతకాకపోతే వీడికి బుద్దేమిటీ? ఎన్నో అనాలని అనుకొన్నా ... 'ఆకలి' అంటూ రెండేసి మెట్లచొప్పున దిగేసి డైనింగ్ టేబిల్‌ముందు కూర్చున్న శ్రీనివాస్‌ని చూస్తూ అన్నీ మర్చిపోతుంది ఆవిడ. రోజులు గడచిపోతున్నాయి.

*

టెలిగ్రాం...సార్...పోర్టికోలో స్తంభానికి కట్టివేసిన ఆల్సేషియన్ పెద్దగా మొరిగింది. చదువుకొంటున్న శ్రీనివాస్ మెట్లు దిగి వచ్చేసరికి ... ఆ ప్రక్కగదిలో నిద్రపోతూన్న హిమ బయటకు వచ్చింది. టెలిగ్రాం కవరుచించి చదివిన శ్రీనివాస్ కంగారుగా 'హిమా...అమ్మనిలేపు' అన్నాడు. అదే అతని తొలిపిలుపు. చేతిలో గులాబి రంగు కాగితంతో బాధనిండిన కళ్ళతో తనకు ఎదురువచ్చిన కొడుకుని చూస్తూ ఏదో కీడు శంకించింది జానకమ్మగారు. 'బాబాయ్‌కి జబ్బుగా వుందట ఏమీకాలేదు కదూ...'

'అమ్మా...తాతగారు...'

'ఏమయిందిరా తాతగార్కి...

'ఏమయిందిరా తాతగార్కి ...ఎట్లా వుంది?'...ఆత్రుతగా అడిగింది.

'ఏం లేదమ్మా...తాతగార్కి సీరియస్‌గా వుందట. నిన్ను రమ్మని టెలిగ్రాం ఇచ్చేరు.'

'అమ్మో ... బాబాయ్...' ఉప్పెనలా దుఃఖం ముంచుకువచ్చి కొంగు నోట్లో కుక్కుకు ఏడుపు ఆపుకొంటోంది ఆవిడ.

హిమ శ్రీనివాస్ చకచకా బట్టలు సర్దేరు.

'నడువమ్మా...రిక్షా వచ్చింది...'

రిక్షాలో ప్రక్కనే కూర్చున్న కొడుకు భుజానికి ఆనుకొంది జానకమ్మగారు. నిర్వేదనగా వుందామెకు.

'జాగ్రత్త... హిమా తల్లీ ... తాతగార్కి కొంచెం తగ్గగానే వస్తాను...' 'హిమ జాగ్రత్త బాబూ...' అంటూ ఇద్దరికీ జాగ్రత్తలు చెప్పింది ఆవిడ.

'ఫర్వాలేదమ్మమ్మా...జాగ్రత్తగానే వుంటాం ... నువ్వు వెళ్లగానే ఉత్తరం వ్రాయి...' కొంగుభుజం మీదుగా కప్పుకొని గేటుదాటి వచ్చింది హిమ.

తల్లిని బస్ ఎక్కించివచ్చి చదువుకొంటూ కూర్చున్నాడు శ్రీనివాస్.

అయిదుగంటలకు టీ త్రాగి స్కూటరు స్టార్టుచేస్తూ 'రాముడూ బీచ్ కెళ్తున్నానురా...' అన్నాడు గార్డెన్‌లోవున్న హిమకు కూడా వినిపించేలా నవుకరు నుద్దేశించి

మరోగంట తర్వాత గేటుముందు నల్ల ప్లిమత్ హారన్‌వింటూ గేటు తీసేడు రాముడు. ప్లిమత్ దూసుకువచ్చి పోర్టికోలో ఆగింది. డ్రైవర్ ప్రక్కనుంచి నల్లకోటుతో కారుదిగుతున్న ఆ వ్యక్తి సత్యదేవ్.

'తల్లీ... హిమబిందూ...' గట్టిగా పిలుస్తూ లోపలకు వెళ్ళేడు సత్యదేవ్.

'హాఁ... దేవ్ మామయ్యా ... నమస్కారం...'

'బావున్నావామ్మా...చాలా ఏళ్ళయిందిగా ...నిన్ను చూసి...' అందానికి తగ్గ వినయంతో తనముందు నిలబడ్డ హిమ శిరస్సు ఆదరంగా నిమిరేడు సత్యదేవ్.

ఛామనఛాయతో పెద్ద మీసాలతో నిండుగా...హుందాగా వున్న ఆతనిస్వభావం ఆ రూపానికి పూర్తిగా విరుద్ధం. అనుక్షణం తను నవ్వుతూ... ఎదుటివారిని నవ్విస్తూండే అతను అందరికీ ఆప్తుడు.

'అమ్మమ్మ ఏది తల్లీ...?

'లేదు మామయ్యా ... భీమవరంలో మీ తాతగార్కి సీరియస్‌గా వుందని టెలిగ్రాం వస్తే వెళ్ళింది... చిన్నమావయ్య ఇప్పుడే బీచ్‌కి వెళ్లేరు...' కాఫీ కప్పు అందిస్తూ అంది.

'భోజనానికి త్వరగా వచ్చెయ్యండి మావయ్యా...'

'లేదమ్మా...క్లయింట్స్‌తో కోర్టు పని మీద వచ్చేను...కారులో వచ్చాంలే...ఇప్పుడు వెళ్ళిపోవాలి... బీచ్‌కి వెళ్ళి వాసుని కలుసుని వెళ్ళిపోతాను. అమ్మమ్మ వచ్చాక నువ్వు ఏలూరు రా తల్లీ...అమ్మ, నాన్నగారు, విద్య నాలుగురోజుల్కితం మెడ్రాస్ వెళ్ళేరు. విద్య నాదగ్గర బాగా చను వయ్యాడు. రోజూ నాతో కోర్టుకు వస్తానేవాడు ... ఏలూరు వస్తావుగా ... అత్త నిన్ను చూడాలంటోంది...వెళ్తానమ్మా...' నల్లకోటుతో హుందాగా అడుగులు వేస్తూ వెళ్తున్న అతడిని చూస్తూ చిరునవ్వు చిందించింది హేమ [illegible] మీద.

* * *

బీచ్ దగ్గర కారుదిగి...మళ్ళీ ఒక గంటలో రమ్మని డ్రైవర్‌తో చెప్పి మెత్తని ఇసుకమీద అడుగులు వేసేడు సత్యదేవ్. పల్చని వెన్నెల చిరు వెలుగులో

కలిసి తమాషాగా మెరుస్తోంది. ప్రమి కుల హృదయంలా వుప్పొంగి పోతోంది సముద్రం. ఎగసిపడుతున్న కెరటాలు హోరు హెటు శబ్దం చేస్తున్నాయి.

ఎవ్వరూ లేనిచోట ఏకాంత ప్రదేశంలో ఇసుకలో మోచేతిమీద వెనక్కు వాలి కూర్చున్న తమ్ముడిని తేలికగానే గుర్తు పట్టగలిగేడు.

భుజంమీద స్పర్శకి ఉలికిపాటుతో చూసిన శ్రీనివాస్‌కి 'వాసు' అంటూ ఆత్మీయంగా నవ్వుతూన్న దేవ్ కన్పిం చేడు...

తన భుజంమీది అతడి చేతిని అలాగే తన చేతుల్లోకి తీసుకొని ప్రక్కగా కూర్చోబెట్టుకొంటూ అడిగేడు 'ఎప్పు డొచ్చావురా అన్నాయ్...ఇంటికి వెళ్దాం...'

'లేదురా వాసూ...ఇంటికి వెళ్ళేవచ్చాను ...హిమ నువ్వు బీచ్‌కెళ్ళావని చెప్పింది... క్లయింట్స్‌తో కోర్టు పనిమీద వచ్చేను... ఉదయం నుంచి ఎంత ప్రయత్నించినా... సాయంత్రానికి పని తెమిలింది ... మళ్ళీ ఇప్పుడే వెళ్ళిపోవాలి...పెద్దమ్మ ఫిమవరం వెళ్ళిందటగా...?'

'అవును తాతగార్కి సీరియస్‌గా వుందని టెలిగ్రాం వస్తే వెళ్ళింది...'

'హిమ ఒక్కతేవుంది...ఇంట్లో వుండ లేకపోయావ్'...

ముఖం చిట్లించుకున్నాడు శ్రీనివాస్. 'హిమ ఏమన్నా పసిపాపా?...ఒక్కతే వుండ లేకపోవడానికి...... నౌకర్లు వున్నారుగా లే పాయం...'

తమ్ముడికోపం తెలియందికాదు సత్య దేవ్‌కి. అతడు పెదవులపై చిరునవ్వు చిత్రంగా గంభీరతమాటుని దాచేసి అన్నాడు.

'మన ఇంటికి వచ్చిన ఆడపిల్లని ఎలా గౌరవించాలో నేర్చుకో వాసూ...నౌకర్లా...? దానికి సాయంవుండేది.? ఇలా ఈ సముద్రం ఒడ్డున ఏదో పెద్ద ఆలోచనలో పడక పోతే... హాయిగా ఇంట్లో కుర్చీమీద కూర్చుని ఆ పిల్లతో కబుర్లు చెప్పలేకపోయావ్...?'

[illegible] కళ్ళల్లో సున్నితంగా కదులుతున్న [illegible] తన్నాన్ని గమనించకపోలేదు శ్రీనివా

వుంటాయి...? అయినా
' తన చికాకునంతా
[illegible] పొడిగా అన్నాడు.

కళ్లల్లో పెళ్లి పందిరి

సత్యదేవ్ హాస్యంగా నవ్వేడు. 'ఏం మనిషివిరా...వాసూ ఆడపిల్లతో ఏం కబుర్లా?......అంటున్నావ్ ... కాబోయే అమ్మాయితో మాట్లాడేందుకు ఏం దొరకలా నీకు...?' తను చెప్పదలచుకొన్న దాన్ని సూటిగా...ఎదుటివాళ్లకి అట్టే 'షాక్'కొట్టకుండా బయటపెట్టే పోర్సు లాయర్‌గా అతనికి వుంది. అందుకే అతను ఏలూరులో పేరుమోసిన లాయర్‌గా చెలా మణీ అవుతున్నాడు.

'అన్నయ్యా...' శ్రీనివాస్ గొంతులో మాట వేయి మెగాటన్నుల బాంబులా పేలింది. తనకన్నా నాలుగేళ్ళ చిన్నవాడు శ్రీనివాస్. తమ్ముడి భుజంచుట్టూ ఆద రంగా చేయివేసేడు సత్యదేవ్.

'అక్క...నీ మొండిపట్టు [illegible] ంది వాసూ... పెళ్ళంటే...నీకు...[illegible] ఎందుకు కలిగిందో...అర్థం కావటంలేదు నాకు...'

'హో...అదా సంగతి...అక్క నిన్ను రాయబారం పంపిందా...? అదే నాకూ అర్థం కావటంలేదు...నేను తప్ప మరి మొగుడు దొరకడటనా...తనకూతురికి...?'

'తమ్ముడూ...పిచ్చిగా మాట్లాడకురా..'

దేవ్‌గొంతు ప్రశాంతంగా వుంది. చిన్న పిల్లాడి అమాయకత్వాన్ని చూసి నవ్వినట్లు చిన్నగా నవ్వి అన్నాడు.

'నేనొక సంఘటన చెప్తాను...? వింటావా...?

'హూఁ... ఏమిటదీ... నాకేదో కథ అల్లి చెప్తావు కాబోలు...అంతేనా'...? అసహ నంగా కదిలేడు శ్రీనివాస్.

'కథ...అంటూకొట్టిపడేయకువాసూ... ఇది కథలాంటి జీవితం కథ...' దేవ్ ముఖం గంభీరంగా అయిపోయి అతని కళ్లల్లో చిత్రమైన వేదన తరంగాలుగా ఎగసిపడుతోంది. 'నేను' బి. ఎల్...చదివే టప్పటిమాట...' కొద్దిగా తలవాల్చి దూరానికి చూస్తూ చెప్పసాగేడు సత్యదేవ్. గతంలో జరిగిన సంఘటన ఇప్పటికి అతడి మస్తిష్కంపై పొరలని చీల్చుకు బయటకు దూసుకు వస్తోంది.

'నేను... హైద్రాబాద్‌లో చదివేను... నీకు తెల్సుగా...మా 'హెడ్ ఆఫ్ ది డిపార్టు మెంట్' ప్రొఫెసర్ రంగనాధరావుగారు. ఆయన బ్రహ్మచారి. [illegible] అయిదేళ్ల వయసుతో తెల్లగా [illegible] వారు. విశాలమైన నుదుట [illegible] నామం [illegible] ...క్లాసులో అనర్గళంగా [illegible] చెప్పే ఆయన మూర్తి [illegible] నాకు... ఆయనలా పాఠంచెప్పే ప్ర[illegible] ఎవరూ లేరు మాకాలేజిలో. ఒకసారి ప్రొఫెసర్‌గారు క్లాసుకి రాలేదు...మాకు ఆయనక్లాసు ఒక్కటికూడా 'లూస్' చేసుకొందుకు ఇష్టం వుండేదికాదు... వరసగా వారం రోజులు ఆయన కాలేజికి రాకపోయేసరికి మాకు ఆశ్చర్యం వేసింది. హిమాయత్ నగర్‌లోవుండే ఆయన బంగ్లాకి వెళ్లేం. ప్రొఫెసర్‌గారు ఆశ్చర్యంగా చూసేరు మమ్మల్ని...మాకు ఆయన్నిచూసి గుండె చెరువయ్యింది. ప్రొఫెసర్‌గారు నీరసంగా మంచానికి అంటిపెట్టుకుపోయిన స్థితిలో వున్నారు ఆయనకు టైఫాయిడ్.

'అన్యాయం... మాకు తెలియకుండా ఎందుకు దాచారు సార్...' అని మేమంతా నిష్ఠురంగా అంటే...ఆయన ఆర్ద్రంగా నవ్వేరు. ఆయన వద్దంటున్నా వినక మేం నలుగురం పగలు నలుగురు రాత్రి వొప్పున డ్యూటీలు వేసుకొని ప్రొఫెసర్‌గారి అవస రాలు చూస్తూండే వాళ్ళం. రోజూ ప్రిన్సిపాల్ గారు వచ్చి చూసి వెళ్తూండేవారు. పది హేను రోజులకి ఫీవర్ బాగా కంట్రోల్ అయ్యింది.

'ఈ రోజు మీరు ఎవరూ వుండొద్దు బాబూ...' అంటూ మాకు నచ్చజెప్పి... ఒక్క ప్యూన్ను మాత్రం వుంచుకొన్నారు ...ఆ రాత్రి సంతృప్తిగా నిద్రపోయాం... కానీ...ఆ తెల్లవారుజాము అయిదుగంట లకు ప్యూను పరుగెత్తుకువచ్చి మా గుండెలు పగిలే వార్త చెప్పాడు. మేం ప్రాణప్రదంగా ఎంచుకొంటున్న మా ప్రియతమ ప్రొఫెసర్ మరి లేరు...మాకు షాక్ తిన్నట్లయింది. రాత్రి పన్నెండు తర్వాత మందు త్రాగి ప్రొఫెసర్‌గారు నిద్రపోయారట. ఎన్నో రాత్రులుగా నిద్ర లేని కారణంగా ప్యూను ఒళ్లెరగకుండా నిద్రపోయాడట.... మూడున్నరకి మెలకువ వచ్చి మందు త్రాగించేందుకు ప్రొఫెసర్ గారిని లేపబోతే ఆయన శరీరం చల్లగా

కష్టాలా తగిలిందట. డాక్టర్ వచ్చి ఆయన రెండుగంటల ప్రాంతంలో మరణించారనీ, విపరీతమైన గుండెపోటు రావడంవల్ల జ్వరానికి అతి నీరసంగా అయిపోయిన ఆయన ఆ పోటుకు తట్టుకోలేకపోయారనీ చెప్పేరు.

ఆయన మృతికి మా కాలేజీ అంతా విచారించారు. ఆ రోజంతా మా స్టూడెంట్స్ కళ్ళల్లో నీళ్ళు ఇంకలేదు... నాకప్పు డన్పించింది ... ఆయన పోయే టప్పుడు ఎంత బాధపడ్డారో...పాపం... అందరూ వుండి దిక్కులేని చావేమిటో అర్థం అయ్యింది నాకు. ఆఖరిసమయంలో తనకోసం బాధపడేవాళ్ళు లేక...గొంతులో మంచినీళ్ళుపోసే దిక్కులేక ఆయన ఎంతగా అల్లాడిపోయారో...ఆ సంఘటన ఇప్పటికి నన్ను విచలితుడ్ని చేస్తుంది. ఆయనకోసం మేం బాధపడ్డా...మావేదన వేరు...ఆయనకీ భార్యాబిడ్డలుంటే అలా దిక్కులేని చావు సంభవించేదా ఆయనకి...? వాళ్ళ ప్రతీ కన్నీటి బిందువూ ఆయనకోసమే... వాళ్ళ హృదయాల్ని చీల్చుకు వచ్చే ఆర్తి ఆయన కోసమే— 'రియల్లీ...ఇటీస్ ఎ సారోఫుల్ ఈవెంట్...బట్ ఐ కాంట్ ఫర్‌గెట్ ఇన్ మై లైఫ్...' భారంగా చెప్పటం పూర్తి చేసేడు సత్యదేవ్. ఆఖరిమాటలంటున్నప్పుడు అతడి కన్నీళ్ళు గొంతులో తమాషాగా శబ్దం పుట్టించేయి. మొదట అయిష్టంగా వింటూన్న శ్రీనివాస్ క్రమంగా ఆ సంఘటనలో లీనం అయిపోయేడు. ఆ కథ అతడి మనసులో తడిగా కదిలింది. పది నిమిషాలు నిశ్శబ్దంగా గడిచిపోయాయి ఎవరు ముందు మాట్లాడాలో...ఏం మాట్లాడాలో అర్థం కాని వాళ్ళల్లా వుండిపోయారు ఇద్దరూ. ముందుగా తేరుకొన్న సత్యదేవ్ అన్నాడు.

'ఇదంతా ఎందుకు చెప్పానంటే... జీవితంలో ప్రతి వాళ్ళకీ తోడుకావాలి వాసూ...నీకోసం ఓ మనసు ఎదురు చూస్తోందనీ...నీ నవ్వే తన ప్రాణంగా ఎంచుకొని...నీ కన్నీటికి కలతచెంది హృదయంలో దాచుకొని ఓదార్చే ఓ జీవిత భాగస్వామిని చాలా అవసరం వాసూ... జీవితంలో దేనిన్నైనా పొందవచ్చుకానీ... ప్రేమించిన వాళ్ళని పొందటం ఓ భాగ్యం తెల్సా...? ఎవరినో చేసుకోవాలి కనుక ఆ వ్యక్తి హిమ ఎందుకు కాకూడదూ...? అంటుంది అక్క. మేం నీ సుఖం కోరే వాళ్ళం...హిమ కాకుంటే మరో రమను చేసుకో... అంతేకానీ......పెళ్ళే వద్దనటం అంత భావ్యం కాదురా...'

'నన్ను మీరు సరిగా అర్థం చేసుకో లేదురా అన్నాయ్...అదే నా బాధ...నేను దేశసేవ చేయాలని అంతే...' కర్తవ్య విమూఢునిలా గబగబా అన్నాడు శ్రీనివాస్.

'పిచ్చి...ఇటుచూడు......' సత్యదేవ్ కొద్దిగా వంగి తమ్ముడి ముఖాన్ని రెండు చేతుల్లో ఇముడ్చుకొని మృదువుగా అన్నాడు. 'పెళ్ళికీ...దేశసేవకీ...సంబంధంలేదు... దేశసేవకు లందరికీ పెళ్ళాలు లేరూ...?' శ్రీనివాస్ మౌనంగా ముఖం దించుకొన్నాడు. దూరాన్నుంచి అలలు జంటలుగా పరుగెత్తుకువచ్చి తీరాన్ని బలంగా తాకి పేదవాని కోపంలా చివ్వున చితికిపోతున్నాయి. కెరటాలమీది తెల్లని నురుగు తుంపరలు చల్లగా వాళ్ళ ముఖాల్ని స్పృశిస్తున్నాయి.


సత్యదేవ్ కూడా ఏం సమాధానం ఆశించని వాడిలా మౌనంగా వుండిపోయాడు.

శ్రీనివాస్ ముఖ భంగిమ తన మాటల్ని ఆలోచిస్తున్నట్లుగా తలతిప్పి అతడివైపు చూడకుండానే గ్రహించిన సత్యదేవ్ సంతృప్తిగా నిట్టూర్చేడు.

కారు హారను వింటు త్రుళ్ళిపడి చూసేరు అన్నదమ్ము లిద్దరూ. డ్రైవరు నవ్వుతూ చేయి వూపేడు.

'వెళ్తాను వాసూ...నే చెప్పింది మర్చిపోవుగా...బాగా చదివి క్లాసు తెచ్చికోవాలి... వదిన నీకు దీవెనలు చెప్పమంది. పరీక్ష లయ్యాక ఏలూరు......రా.....మర్చిపోకు... వెళ్తాను...' విష్‌యూ ఆల్ ది బెస్ట్...' శ్రీనివాస్ చేయి అందుకు సున్నితంగా ముద్దుపెట్టుకొని వదిలేసేడు సత్యదేవ్.

* * *



'యుద్ధం అవదు ... యుద్ధం అవుతోంది ... యుద్ధం...!'

కళ్లల్లో పెళ్లి పందిరి

సత్యదేవ్ వెళ్లిపోయాక...వెనక్కి తిరిగి అడుగులు వేస్తున్న శ్రీనివాస్ 'హలో... వాసూ...' అనే పిలుపు వింటూ తలతిప్పి చూసేడు. దగ్గరగా వస్తూన్న ఆతడు శ్రీకాంత్. శ్రీహరి క్లాస్‌మేట్. ఆతడిని హరి అన్నయ్యలాగే 'అన్నయ్యా' అని పిలిచే పాటి చనువుంది తనకు.

'హలో కాంతి అన్నయ్యా ... ఎప్పుడు వచ్చేవ్...దా...కూర్చుందాం...'

'లేదురా వాసూ...అదిగోచూడు..అక్కడ కూర్చున్నది ఎవరో తెల్సా...? మీ వదిన... దా...అక్కడికే పోదాం...దూరంనించే నిన్ను చూసి గుర్తుపట్టాను...'

'పెళ్లెప్పుడు చేసుకొన్నావురా...... అన్నాయ్...' విస్మయంగా శ్రీకాంత్ వైపు చూసేడు.

శ్రీకాంత్ ఎప్పుడూ అనేవాడు. 'పెళ్లి చేసుకోకూడదురా వాసూ ... ఈ పెళ్లి సంకెళ్లు లాంటిది. ఆ చెరసాలనుంచీ బతుకులో మరి బయటపడలేం...హాయిగా బ్రహ్మచారిలా ఉండటం...వీలైనంత దేశ సేవ చేయడం...ఇవే నా ఆదర్శాలు' అంటూ ఒకనాడు ఉపన్యాసాలు దంచిన కాంతి అన్నయ్యేనా...నువ్వు...?'

'నిజమే...ఏం చేసేది చెప్పు......ఈ అమ్మాయి మా అత్త కూతురు...నాకోసమే పుట్టిందట ... పెళ్లి వద్దన్నా నని మావాళ్ళంతా వేటాడేశారు నన్ను...చివరికి మా అమ్మ నూతిలో దూకుతానని నూతి గట్టు ఎక్కిందికూడా...కానీ...నీకు తెలియదురా వాసూ...నేను అనుకొన్నట్లు పెళ్లికీ దేశసేవకి సంబంధం లేదు. తెలివైన భార్య ఏన్నడూ భర్తకి అడ్డురాదు. పైపెచ్చు అతడికి అన్నివిధాలా చేయూతనిస్తుంది. లాభంలేదు వాసూ...మాతృప్రేమ తర్వాత ఇల్లాలి ప్రేమ...మనం స్వతంత్రులం కాలేం...స్త్రీ అండని నిలవవలసిందే...'

'ఇప్పటిదాకా విన్నబోరే ఇది'...మనసులో అనుకొన్నాడు శ్రీనివాస్.

'హరి ఎక్కడ వున్నాడూ...?'

అన్నయ్య మైదానులో గవర్నమెంటు ...లులో అసిస్టెంటు సర్జన్ చేస్తు... వాడికి ముగ్గురు వంశోద్ధారకులు... ...రు హెల్త్‌కోసం అక్కడికి వెళ్లారు. ... బావగారు మొన్ననే స్టేట్స్ ...చ్చారు... వివరాలు చెప్పేడు

...దిరా—' శ్రీకాంత్ సంతృప్తిగా తలూగించేడు.

'ఈ ...డుతో చదువు అయిపోతుందను ...ంటాను...మరి పెళ్లి ఎప్పుడూ...?' నవ్వుతూ అడిగేడు.

'ఛీ...ఇంతకన్నా మంచిప్రశ్న దొరకలేదు కాబోలు...' మనసులో అనుకొని 'ఎప్పుడో ఒకప్పుడులే' అన్నాడు.

'చూడు హరితా...నీకు చెప్తూంటూనే శ్రీనివాస్ అని ఈతడే'—

హరిత నిలబడి 'నమస్కారమండీ'అంది.

'నమస్కారం వదినా...లేచారెందుకూ... కూర్చోండి...'

శ్రీకాంత్, శ్రీనివాస్ తమ చిన్నప్పటి ముచ్చటలు చెప్తూంటే ఆసక్తిగా వింటోంది హరిత.

'అబ్బా'...హఠాత్తుగా నుదురు మీద చేయి వత్తుకున్నాడు శ్రీకాంత్.

'ఏమైంది' ... ? ... హరిత ఆత్రంగా చూసింది.

శ్రీకాంత్ చేతిని వత్తిగించింది. ఆతడి చేతిని ఎర్రని రక్తం. నుదుటివెంట రక్తపు ధార. ఎవడో తుంటరి కుర్రాడు విసిరిన రాయి శ్రీకాంత్ నుదుటిని బలంగా గాయ పరచింది. ఏం చెయ్యాలో తోచలేదామెకి. కళ్ళల్లో నీళ్లు సుళ్లు తిరుగుతూంటే ఛప్పున చీర చెంగు చించి ఆతడి నుదిటికి కట్టు కట్టింది రక్తంతో ఆతడి షర్టు కొంచెం తడిసింది. హరిత కంట్లో నీళ్లు ప్రయత్నం లేకుండా జల జలా రాలిపోయాయి. వణుకుతూన్న గొంతుతో అంది. 'ప్లీజు... వాసూ టాక్సీ కేకేయండి...' కర్తవ్యవిమూఢుడైన శ్రీనివాస్ పరుగెత్తేడు. టాక్సీలో కూర్చుంటూ తేలిగ్గా నవ్వేడు శ్రీకాంత్. 'నిన్ను అనవసరంగా శ్రమ పెట్టిందిరా తమ్ముడూ హరిత... థాంక్యూ...ఫర్ యువర్ హెల్ప్...'

'నెవర్‌మైండ్ ... డాక్టరు దగ్గరకి వెళ్తున్నయ్యా ముందు.'

'అలాగే...' టాక్సీ ముందుకు పరుగెత్తింది. వెనక్కి వచ్చి మళ్ళీ ఇసుకలో కూలబడ్డాడు శ్రీనివాసు. హరిత ముఖంలో ఆత్రుత...ఆమె కంటినీరు ఆతడిలో కలవరం రేకెత్తించేయి. శ్రీకాంత్ నుదుటి చిన్న దెబ్బకి ఆమె ఎంతగా కలత చెందిందో...!!!...వివాహ బంధం అంతటి తీయనిదా...?...

క్రొత్త చీర అని సందేహించకుండా హరిత పమిట చించి ఆతడికి కట్టు కట్టింది. మనిషికి మరో మనిషి తోడు అంత అవసరమా...?...

నిండు పున్నమి వెలుగుల్లో సముద్రం వుప్పొంగుతోంది. ఎగిరిపడే అలల్లా ఆతడి మనసులో ఆలోచనలు ఎగసి పడుతున్నాయి. ఆలోచించి ... ఆలోచించి అలసిపోయేడు. ఎప్పటికో లేచి నెమ్మదిగా అడుగులు వేసుకొంటూ వచ్చి స్కూటరు స్టార్టు చేసేడు. శరీరం కంపించిపోసాగింది. వేయి సుత్తులతో ఒకేసారి మోదుతున్నట్లు తలనొప్పి ...మనసులో చిత్రమైన ఆవేదన... మంటల్లో చిక్కుకున్నట్లు అనుభూతి... మెట్లెక్కి బెడ్‌మీద వాలిపోవటంవరకే తెలుసతనికి. ఎంతసేపు గడిచిందో ... నుదుటిమీది చల్లని హస్త స్పర్శకి కళ్లు విప్పేడు శ్రీనివాస్. గోడకున్న బిగ్‌బెన్ మూడు గంటలు కొట్టింది. కళ్లు తెరవగానే ఎదురుగా హిమబిందు కన్పించింది. ఆమె కళ్ళల్లో సన్నని నీటి పొర. 'హార్లిక్సు... త్రాగండి' తీవ్ర జ్వరతలో వణుకుతూంది దతని శరీరం. హిమ చేయి ఆసరాతో లేచి కూర్చున్నాడు. ఒక్క క్షణం సందేహించి ఆతడి పెదవుల దగ్గరగా గ్లాసు వుంచింది. ఒకచేయి తన భుజం చుట్టూ వేసి మరొక చేతితో తనకి సమీపంగా వంగి హార్లిక్సు త్రాగిస్తూన్న హిమని చూస్తూంటే ఆతడికి హఠాత్తుగా హరిత గుర్తు వచ్చింది. హరిత కళ్ళల్లో అనురాగం ... శ్రీకాంత్ నవ్వినప్పుడామె తేలిగ్గా ఫీలవ్వటం...ఇవన్నీ తెరమీది బొమ్మల్లా కదలాడసాగేయి ఆతడి మనోనేత్రంలో.

గ్లాసు ప్రక్కన పెట్టేసి తలగడలు సవరించి జాగ్రత్తగా ఆతడిని పడుకోబెట్టి దుప్పటి కప్పింది హిమబిందు. మంచం ప్రక్కగా కుర్చీలో కూర్చుని పుస్తకం చేతుల్లోకి తీసుకొంది. సంతృప్తి ...మగత నిద్రలోకి జారిపోయేడు శ్రీనివాస్. మధ్యలో ఒకసారి అతను వులికిపడి కళ్ళు విప్పి చూస్తే బెడ్‌లైటు వెలుగులో మెలకువగా బయటకు చూస్తున్న హిమబిందును చూస్తూ కఠినమైనపొర ఏదో మనసులోంచి జారిపోయినట్లయిందతనికి.

* * *

భీమవరంలో మునలాయన మరణించేరు. మరో పది రోజులవరకూ రానని ఉత్తరం వ్రాసేరు జానకమ్మగారు. తల్లిపోయిందని


బాలయ్య B.E.
సమర్పించు
అమృతా ఫిలిమ్సు వారి
చెల్లెలి కాపురం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: కె. విశ్వనాథ్ బి.కాం.
రాధ
కవిత్వం చదివి కవిని
ఆరాధించింది-
ప్రేమించింది! కానీ
అసలు కవికి బదులు
నకిలీ కవి ఎదురయాడు!
కాకికీ-కోకిలకీ తేడా గుర్తించి
హంసలాగా అసలు కవిని
నకిలీ కవిని వేరుచేసి
సంగీతం
కె.వి.మహదేవన్
ఛాయ
యస్.యస్.లాల్
నిర్మాతలు
బి.కృష్ణస్వామి & ఎ.సూర్యనారాయణ
శ్రీ ఫిలింస్

టెర్మ్ గాం వస్తే వెళ్ళిపోయేవాడు వంట వాయన. పగలు ఇంటిపని చూసుకొని రాత్రి తెల్లవార్లు మెలకువగా వుండి ప్రకారం శ్రీనివాస్‌కి మందులు ఇస్తూ పది రోజులు గడిపిన హిమ పూర్తిగా చిక్కిపోయింది. ఆమె అలా అవటం చూసి విలవిల లాడ్డింది శ్రీనివాస్ మనసు. కానీ—ఆతడు తన కృతజ్ఞతని వెల్లడించుకొనేందుకు ఏమాత్రం అవకాశం వుండేదికాదు. తనకు మందు అందించి గబగబా వెళ్ళిపోయే హిమనుచూస్తూ నిస్సహాయంగా నిట్టూర్చేవాడు అతను. ఆ రోజు— డాక్టర్ శశిభూషణ్ సిరెంజిలోకి మందుఎక్కిస్తూ అన్నాడు.

'అనవసరంగా బాగా ఆలోచిస్తావు శ్రీనివాస్ నువ్వు...అందుకే ఇలా జ్వరం తెచ్చుకొన్నావు...పూర్తిగా మెంటల్ వర్రీ వల్ల వచ్చిందిది తెల్సా...? ఆలోచనలు మానేయ్...చూడు...నా తల్లి హిమ నిన్ను బ్రతికించుకొంది సేవలుచేసి — అపుసులే మరి ఎంతయినా కాబోయేకదూ...'— హేమలి నొక్కాడు. శశిభూషణ్ మాటలు ఆపి వాత్సల్యంగా చూసేడు హిమవైపు. హిమ భయంగా చూసింది శ్రీనివాస్‌వైపు.. ఈ మాటలతో అతడికి ఏక్కడ కోపం వస్తుందో అని...డాక్టర్‌ని సాగనంపేందుకు మెట్లుదిగి వెళ్ళింది హిమబిందు. అలసటగా కళ్ళు మూసుకొని వెనక్కి వాలిన శ్రీనివాస్ మదిలో ఎవరో కదులుతున్నారు,

ఎవరో ఏందుకయ్యాయూ...? సొక్కుతూ హిమబిందు...

తనవైపు అనురాగంగా ... ఆర్ద్రంగా చూస్తున్న హిమబిందు.

తను అవమానించినా సన్నించి తనకి సేవలుచేసి బ్రతికించిన హిమబిందు.

అతడితో ఎవరో అంటున్నారు... 'లాభంలేదు శ్రీనివాస్ ప్రకృతికి లొంగాలి నువ్వు.—

'శసేవలో నీకు అన పవరాలే అవు హిమబిందు...దేశసేవకి పెళ్ళి ం కాదు... పెళ్ళంటే పెంటసాలకాదు.. బంధం— స్త్రీ పురుషుల నిర్ధారిస్ ంలో మునివేసే పవిత్రబంధం.. [illegible]నే హిందూ నాగరికతకే ప్రతి [illegible] జీవితంలో దేనినైనా ఎప్పుడైన మ్మకానీ... ప్రేమించిన వాళ్ళు అన్ని దొరకరు నె వా[illegible]...' సత్యదేవ్ [illegible] వదే వదే [illegible] అంతరంగంలో ప్రతిధ్వనించసాగాయి. శ్రీనివాస్ కళ్ళ నుండి రెండు వెచ్చని అశ్రువులు జారాయి.

హిమని పిలిచి ఆమెఒడిలో తలపెట్టుకొన్నాడు. 'నన్ను క్షమించు బిందూ. పెళ్లి చేసుకోకుండా దేశసేవ చేయాలనీ... దేశసేవకి పెళ్లి ఆటంకం అవుతుందనీ... పిచ్చిగా...ఏమేమో అనుకొన్నాను...నాకళ్ళు తెరిపించేవు ... నీ స్నేహంతో జీవితానికి నీతోడు ఎంత అవసరమో తెలుసుకొన్నాను నీ అనురాగంతో మనసులమధ్య మమత ఏమిటో తెలియ చెప్పావు నువ్వు...'

'నేను...ఒకటి అడుగుతాను ... మీకు కోపం రాదుగా...?'

జాలిగా ముఖంపెట్టి తన ఒడిలో పసివాడిలా చూస్తున్న శ్రీనివాస్ మనసు తెలుసుకొందుకు కుతూహలంగా అడిగింది.

ఎన్నో చెప్పాలని అనుకొన్నా...మాటలు దొరకనివాడిలా హిమచేతి గాజుల్ని సవరిస్తున్న శ్రీనివాస్ తలఎత్తి ఆమెవైపు చూస్తూ ఆర్ద్రంగా అన్నాడు.

'ఏం...అలా అంటున్నావు బిందూ... నేను పత్తి బూర్జ్వాసుడులా కన్పిస్తున్నానా? అదేంకాదు—నువ్వు మాట్లాడే ప్రతీమాట హృదయ పూర్వకంగా చెప్పు...నిజం'...

'అహా...ఏంలేదు...వద్దులెండి'

'చెప్పి తీరాల్సిందే లేకుంటే...పనిష్మెంట్ తెల్సా...' మెత్తని ఆ మాటల్లో తీయని మొండితనం.

హిమ చిన్నగానవ్వి వూరుకొంది.

'చెప్పు బిందూ... లేకపోతే ... నామీద ఒట్టు...'

'ఆ ఒట్టేమిటి' ... అనురాగం చిందే కళ్ళతో చూసింది హిమ.

'మరిచెప్పు ... ఏమిటది ...?! కుతూహలంగా చూసేడు.

'ఏంలేదు ... అసలు మీకు పెళ్ళంటే విముఖత ఎందుకూ... ?'

'హాహా...అదా...!!' నవ్వేశాడు శ్రీనివాసు.

'నాకు నో ఫ్రెండ్ వుండేవాడు బిందూ ... శ్యామ్‌సుందర్ అతని పేరు. నేను 'పి. యు. సి.' చదివేటప్పుడు అతను 'బి. ఇ.' ఫైనల్‌ఇయర్ చదివేవాడు. తనులాగా 'ఇంటెలిజెంట్...నీతికి నిజాయితీకి ప్రతిరూపం శ్యామే. తను యూనివర్శిటీ ఫస్ట్‌వచ్చేడు. సాగర్‌లో 'జె. ఇ.'గా చేసేవాడు. అతడిద్వారా తమ పనులు నెరవేరని కాంట్రాక్టర్లు శ్యామ్ భార్యని మెప్పించి అతను లేనప్పుడు ఖరీదైన వస్తువులు ఇంటికి చేరవేశేవారు. వాళ్ళు ఇచ్చేడబ్బుకు ఆశపడ్డ శ్యామ్‌భార్య కాంట్రాక్టర్లు చెప్పినట్లు నడువమనిభర్తను కోరేదిట. ఆఫీస్‌లో అందరి ఎదుట శ్యామ్ ఇంటికి వాళ్ళు చేరవేసిన వస్తువులు చెప్పే వారుట కంట్రాక్టర్లు. చివరికి శ్యామ్ నిజాయితీని ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకూడా అనుమానించాడట ... ఇం ట్లో పోరు... బయట అవహేళనలు ... అతి సున్నిత మనస్కుడయిన శ్యామ్ ఏ రాత్రి స్లీపింగ్ పిల్స్‌తిని ఈలోకం వదలిపోయాడు. ప్చ్...పాపం ... శ్యామ్‌లాంటి నిజాయితీ పరులకు అలాంటి భార్య దొరకడం అతని దురదృష్టం కదూ ... అప్పటి నుంచీ... నాకు పెళ్ళిఅంటే విముఖత కలిగింది. భార్య అంటే ఆమె భయంకర నా స్వప్నలిపిఫలంలో కదలి నా మనసంతా జుగుప్సతో నిండిపోయేది కాని... నా అంచనాలు తారుమారు చేసింది సారిత వదిన ... తర్వాత నీలో అనురాగాన్ని, ఆప్యాయతను, లాలసను చవిచూసిన నేను పూర్తిగా మారిపోయాను. అందరూ ఒక్కలా వుండరనీ, దేవతల్లాంటి ఇల్లాళ్ళు వుంటారనీ తెలుసుకొన్నాను ... నాకు ఇప్పుడు ఎవరూ ... మరెవరూ వద్దు బిందూ...నువ్వేకావాలి... నీ అభిప్రాయం చెప్పు బిందూ'...క్రమంగా మంద్రస్థాయికి దిగిన అతని గొంతు మధురంగా...గంభీరంగా... హృదయ నివేదనంగా వుంది. హిమ కళ్ళు ఆనందభాష్పాలతో నిండిపోయి ... తెగిన ముత్యాల్లా నీటి బిందువులు బుగ్గలమీంచి జారిపోతున్నాయి...గుండెల్లో ఏయని సంగీతంలాంటి భావమేదో ఆర్ద్రంగా ఎగసి కళ్ళల్లోంచి సెలయేరులాపారే ఆవేళ ఆమె ఏం జవాబు చెప్తుంది, ... మనసు ఆనందంతో నిండిపోయినవేళ కళ్ళల్లో నీళ్ళు వూరుతాయి... జీవితంలో అనుక్షణం తగిలే ఎదురు దెబ్బలకి బండబారిన నో హృదయాన్ని చీల్చుకు వచ్చే నవ్వు భయంకరంగా వుంటుంది నవ్వినా—ఏడ్చినా ... వాటిని ప్రతిబింబ గుర్తులు చిత్రంగా తారుమారవుతుంటాయి ఒకోసారి...

'నీ అభిప్రాయం చెప్పు బిందూ...' మరోసారి అడిగేడు శ్రీనివాస్. అతడికి

సమాధానంగా తన ఒడిలోని అతని చేతిని అలాగే ఎత్తి గుండెల కదుముకొంది హిమ ఒంటు... ఈ కన్నీళ్ళు ఎంతతీయగా వున్నాయో... జీవితంలో నో మధుర సన్నివేశం అయినా అనుభూతమయ్యే క్షణాలు ఎంత విలువైనవీ... నిజంగా... ఇలాంటి సంఘటనలు .. రెండు హృదయాల్ని ఒక్క కలిపే క్షణాలు ఎంత మధుర మైనవి...?!!!...కలకాలం... అపురూపంగా గుండెల్లో దాచుకోవాల్సిన గుర్తులివి... హిమ తడికళ్ళల్లో మెరుపులు ఇంద్ర ధనుసుని మరిపిస్తుంటే తన్మయంగా చూస్తుండిపోయేడు శ్రీనివాస్ దూరాన ఎక్కడినుంచో మైకుద్వారా వినిపిస్తోంది పాట:

'కళ్ళల్లో పెళ్ళిపందిరి కనపడసాగే...
పల్లకిలోన వూరేగే ముహూర్తం
మదిలో కదలాడే'...

కొంటె చిరునవ్వుతో తన కళ్ళల్లోకి చూస్తున్న శ్రీనివాస్‌ను చూస్తూ హిమ కళ్ళు సిగ్గుగా వాలిపోయాయి.



'శ్రీకృష్ణసత్య'లో యన్. టి. రామారావు. వై. విజయ.

సినిమా

విరుద్ధస్వభావాలుగల రెండు పాత్రలలో శోభన్ బాబు

ఉషశ్రీ నిర్మిస్తున్న సంచలనాత్మక చిత్రమే 'మానవుడు దానవుడు'. ఈ చిత్రంలో శోభన్ విభిన్న మనస్తత్వాలు, విరుద్ధ స్వభావాలు కలిగిన రెండు పాత్రలను పోషిస్తున్నాడు. 'పగబట్టిన పడుచు' చిత్రంలో అద్భుతంగా నటించిన శారదకి మరొక చక్కటిపాత్ర యీ చిత్రంలో లభించింది. సత్యనారాయణ నాయిక తండ్రిగా, నాయకునికి వైరిగా నటిస్తున్న 'మానవుడు దానవుడు' చిత్రంలో క్రిష్ణకుమారి ప్రేక్షకుల సానుభూతినందుకునే సాత్విక స్వభావురాలిగా కనిపిస్తుంది.

సినిమా డైరీ

● రవిరాజ్ ప్రొడక్షన్స్ వారి మొదటి సాంఘిక చిత్రం షూటింగు యీ నెల 7 నుండి 12 వరకు అరుణా స్టూడియోలో జరిగింది. దర్శకుడు డి. ఎస్. ప్రకాశరావు.

● జనవరిలో 'బుల్లెమ్మ—బుల్లోడు', 'భార్యాబిడ్డలు', 'అమ్మమాట', 'మొనగాడొస్తున్నాడు జాగ్రత్త' చిత్రాలు విడుదలవుతాయి.

● లక్ష్మి ఎంటర్‌ప్రైజెస్ వారి 'సంపూర్ణ రామాయణము' డిసెంబరు 19 నుండి 31 వరకు ఆంధ్రప్రాంతాల్లో అవుట్‌డోర్ జరుగుతుంది. బాపు దర్శకుడు.

● మహావిష్ణు ప్రొడక్షన్స్‌వారి 'ప్రియబాంధవి' షూటింగు డిశంబరు 16 నుండి 19 వరకు వాహినీలో జరిగింది. బి. ఎస్. నారాయణ దర్శకుడు.

● నందినీ ఫిలింస్‌వారి 'ఇల్లు—ఇల్లాలు' షూటింగు డిశంబరు 13 నుండి 17 వరకు విజయాలో జరిగింది. పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు.

● రవీంద్రా ఆర్ట్ పిక్చర్స్ 'ప్రొడక్షన్ నెం. 5' మూడవ షెడ్యూలు డిశంబరు 16 నుండి 21 వరకు మద్రాసు సమీపాన జరిగింది. టి. ఎల్. బాబు దర్శకుడు.

అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ 'ప్రొడక్షన్ నెం. 2' డిశంబరు 22న సారథిలో ప్రారంభమైంది. ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు.

పై చిత్రానికిగాను, యిటీవల ప్రసాద్ (రికార్డింగు) థియేటర్లో ఒక భావగర్భితమైన పాటని రికార్డు చేశారు. ఆ పాట యొక్క విశేషాలను నిర్మాత చిన్నపరెడ్డి వివరించారు.

కొత్త థియేటర్లో రికార్డు అయిన పాట

'ఎవరు వీరు, ఎవరు వీరు
దేశమాత పెదవిపైన మాసిన చిరునవ్వులు
మనసులేని పిడికిలిలో నలిగి పడిన పువ్వులు
ఎవరు వీరు, ఎవరు వీరు' —

ప్రసాద్ సౌండ్ థియేటర్లో ఇంజనీరు రామనాథంచేత రికార్డు చెయ్యబడిన మొదట పాట యిదే. బాలసుబ్రమణ్యం బ్రహ్మాండంగా పాడినపాట యిదే. కవి నారాయణరెడ్డి ప్రీతిపాత్రమైన పాటకూడా యిదే. సంగీత దర్శకుడు అశ్వత్థామకి పేరుతెచ్చే పాట యిదే. దర్శకుడు చంద్రశేఖరరెడ్డి చక్కగా సెల్యులాయిడ్ పైకి ఎక్కించిన పాట యిదే దర్శకుడికి ఛాయాగ్రహకుడు సుకదేవ్‌తోడై పాట చిత్రీకరణ ఆసక్తి జనకంగా కనిపించేట్టు చేసిన పాటకూడా యిదే నని చిన్నపరెడ్డి యింతగా పొగిడిన పాటని తెరపై ప్రేక్షకులు ఎలా రిసీవ్ చేసుకుంటారో? వేచి చూడాలి!

గీతాంజలి చిలిపిచేష్టలు!

డి. బి. ఎన్. ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న సముజ్వల సాంఘికం. ముళ్లపూడి కలం మాటలను వ్రాసింది. వాణిశ్రీ. కృష్ణ నాయకీనాయకులుగా నటిస్తున్న యీ చిత్రం ఆరురీళ్ళు తయారైంది. ఈ చిత్రంలో అల్లు రామలింగయ్యకి ఒక పేకాట పాట వుంది. కొసరాజు ఎంత హుషారుగా వ్రాసారో, రామలింగయ్య అంతకంత చలాకీగా ఆ పాటకి అభినయించారు. చిత్రంలో యీ పేకపాట హైలైటుగా వుంటుంది. ఉపపాత్రల్లో గీతాంజలి ధరించేది అతిక్లిష్టమైనది చిత్రం ఆద్యంతం కృష్ణని అబ్బాయిగారో, వాణిశ్రీని అమ్మాయిగారో అంటూ చిలిపిచేష్టలతో వుడికించేపాత్ర గీతాంజలిది. ఇతర ప్రధాన

పాత్రలను పద్మనాభం, పుష్పకుమారి, సాక్షి రంగారావు, గుమ్మడి (గెస్టు)ధరిస్తున్నారు. పి. బి. నారాయణ నిర్మిస్తున్న యీ చిత్రానికి మహదేవన్ సంగీతాన్ని, కృష్ణ ఛాయాగ్రహణాన్ని, జైహింద్ సత్యం స్టిల్స్ శాఖని నిర్వహిస్తున్నారు. దర్శకుడు వి. రామచంద్రరావు.

డి. బి. ఎన్. సంస్థ నిర్మించిన చిత్రాలన్నీ ప్రజాదరణ పొందిన విషయం మీకు బాగా తెలుసు. వీరి చిత్రాల్లో సంగీతం, హాస్యం ఎక్కువ పాళ్లలోవుండి, ప్రేక్షకులకి మానసోల్లాసాన్ని కల్గిస్తుంది. 'అమర సందేశం' దగ్గర్నుండి 'అన్నదమ్ములు' వరకు పరికిస్తే, డి. బి. ఎన్. 'టేస్టు' యేమిటో అర్థమవుతుంది. 'అబ్బాయిగారు అమ్మాయిగారు' చిత్రాన్ని సర్వజనరంజకంగా వుండేవిధంగా దర్శకుడు వి. రామచంద్రరావు కృషి చేస్తున్నారు.

ఉత్సాహంలేని పుట్టినరోజు

మిల్లు యజమాని రాజారావుగారి ఏకైక పుత్రిక రాధకు పుట్టినరోజు పండుగ వచ్చింది. ఆనాటి సాయంత్రం అతిథులందరూ వచ్చి రాధకు 'హ్యాపీ బర్త్‌డే' చెప్పారు. కానీ ఆమెలో యిసుమంత వుత్సాహంకూడా కనిపించలేదు. రాధను అల్లారుముద్దుగా పెంచిన ఆమె తల్లి అకాలమరణం చెందడం ఒక్కపక్క, ఆషాక్‌తో రాధకు కాళ్లుపడిపోవడం మరొక ప్రక్క, ఆమెతండ్రి రాజారావుని కృంగ తీసింది.

రాధ మేనత్తగారు వచ్చి ఆమె తల్లిని గుర్తుచేసింది. తల్లిమాట వినడమే తరువాయి రాధకు ఫిట్ వచ్చింది. అప్పుడు రాధ శరీరం నీలంగా మారింది. అలా జరిగినప్పుడు, రాధకు సంతోషం కలిగించకపోతే ప్రమాదమని డాక్టరు యిచ్చిన సలహా మోహన్‌కి గుర్తుకి వచ్చింది. రాధను సంతోష పరచడానికై మోహన్ ఒక చక్కని పాటపాడారు. ఏమని?

'అందమైన తీగెకు
పందిరుంటే చాలునూ
పైకి పైకి పాకుతుంది చినదానా
పరవశించి పాడుతుంది చినదానా'

అంటూ మోహన్ పాడుతూవుంటే, రాధ నవ్వులవర్షం కురిపించింది. 'కట్' అన్నారు



ఊహాలోకంలో నాయికానాయకులు 'భార్యాబిడ్డలు' చిత్రంలో, జయలలిత, నాగేశ్వరరావు.

దర్శకుడు తాతినేని రామారావు. ఈ రసవత్తరమైన ఘట్టం ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ వారి ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం 'భార్యా బిడ్డలు' చిత్రంలో కనిపిస్తుంది. రాధగా జయలలిత, మోహన్‌గా అక్కినేని నాగేశ్వరరావు నటించారు.

హంగులు వున్న రంగుల చిత్రం

చిక్కటి చక్కటి కథకి ఆచార్య ఆత్రేయ మాట పాటలను సమకూర్చగా, పాటల కనువయిన సంగీతపు బాణీలను మహదేవన్

అందించగా: చిత్రం ఆద్యంతం రమణీయంగా వుండేట్టు వెంకటరత్నం ఫోటోగ్రఫీ సహకరించగా, నాగేశ్వరరావు, జగ్గయ్య, గుమ్మడి, రాజబాబు, జయలలిత, కృష్ణకుమారి, సూర్యకాంతం, హేమలతగార్ల సహజ నటనాప్రాభవం చిత్రం రక్తి కట్టడానికి తోడ్పడింది. అనేక మంచి చిత్రాలను నిర్మించిన ఏ. వి. సుబ్బారావు తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్న మరొక వుత్తమ కానుకే 'భార్యాబిడ్డలు'

సినిమా

కర్షకునికి నిలువ నీడలేకుండా చేసిన అసూయాపరులు

అదొక కుగ్రామం, అక్కడ రాము అనబడే కర్షకుడు రాత్రింబవళ్లు చెమటోడ్చి పనిచేసి తన పొలంలో బంగారు పండించాడు. అతడు అభివృద్ధి చెందడం, ఆ వూరి ప్రజల్లో అసూయని, ద్వేషాన్ని వుత్పన్నం చేసాయి. రాముపై అపనిందలు, అనవసర నిష్ఠూరాలు వేసి, యువ హృదయంలో బాధని యేర్పరచి, అతని మనస్సుతో చెలగాట మాడారు. రాముపై లేని అప్పు కాగితాలను సృష్టించి, అతడి పొలాన్ని విక్రయానికి పెట్టారు. ఆత్మాభిమానం, స్వశక్తిపై నమ్మకం వున్న రాము తను బంగారం పండించిన పొలాన్ని అమ్మడానికి సంసిద్ధ మయ్యాడు. కానీ అతని మనస్సు కలవరపడింది. ఏం చేస్తాడు, పాపం! గత్యంతరంలేక తను వున్న గ్రామాన్ని, పొలాన్ని వదిలి వెళ్ల వలసి వచ్చింది. అతడిక్షోభ ఎలాంటిదో తెలుసుకుంటారా? పూలు అమ్మిన చోట కట్టెలు అమ్మడం రాముకి దుస్సాధ్యమైంది. మరి ఏం చేసాడు?

'నమ్ముకున్న నీ భూమిని అమ్ముకుని
నీడనిచ్చే నీ యింటిని ఒదులుకుని
ఎక్కడికని పోతున్నావు— ఏవూరని
వెళుతున్నావూ.'

అంటూ రాము పాడుకుంటూ శూన్య ఆకాశంలోకి చూస్తూ పయనించ సాగాడు. ఈ దృశ్యం నవభారత్ మూవీస్‌వారి 'రైతు కుటుంబం' చిత్రంలో కనిపిస్తుంది. తాతినేని రామారావు దర్శకత్వం నెరపిన యీ సముజ్వల సాంఘికంలో రాముగా నాగేశ్వరరావు సరికొత్త తరహా నటన్ను ప్రదర్శించారట. పి. వి. సుబ్బారావు, పి. ఎస్. ప్రకాశరావులు నిర్మించి, ఏ. పూర్ణచంద్రరావు నిర్వహణలో సర్వాంగ సుందరంగా తయారై విడుదల తేదీకై వురకలు వేస్తూంది.



'బుల్లెమ్మ బుల్లోడు'లో చలం.

భలే మోసగాడుగా కృష్ణ!

పద్మలక్ష్మి పిక్చర్స్ వారు నిర్మిస్తున్న క్రయిమ్ థ్రిల్లర్‌కి 'భలే మోసగాడు' అని పేరు పెట్టారు. ఈ చిత్రానికి 'అర్ధరాత్రి' ఫేమ్ పి సాంబశివరావు దర్శకుడు.

'జేమ్స్‌బాండ్ ఆఫ్ ఆంధ్రా' కృష్ణ తప్ప యింకెవ్వరు వుంటారో చెప్పండి. అందుకే క్రయిమ్ చిత్ర నిర్మాతలు కృష్ణని నాయకుడిగా పెట్టుకుంటున్నారు. ఆయన్ని బుక్ చెయ్యడమే తరువాయి తమిళం, హిందీ డబ్బింగు హక్కులను కొనేస్తున్నారు. తమకంటూ ఒక ప్రత్యేక స్టయిల్‌ని, మార్కెట్టును సృష్టించుకున్నారు కృష్ణ.

'భలే మోసగాడు' నాయకుడు కూడా కృష్ణే. నాయిక విజయనిర్మల. మిగతా హంగామాని పూర్తి చెయ్యడానికి జ్యోతిలక్ష్మి, జయకుమారి, లీలారాణి, వరలక్ష్మి, జగ్గారావు, కె. వి. చలం, పెమ్మసాని

వర్ధమాన నటుని పరిచయం



యమ్. ఏకలవ్య—రూప సంపద గల యువకుడు. విద్యాధికుడు!
నిండైన విగ్రహం, నాటకానుభవం వున్నది. అగ్రశ్రేణి తారాగణంతో ప్రతిభా మూవీస్‌వారు నిర్మిస్తున్న తాజాచిత్రం "ప్రతిభావంతుడు"లో మేలురకంపాత్రపోషణకు ప్రప్రథమంగా అవకాశ మిస్తున్నారు ఈ యువకునికి! పాత నటీనటులతో విసిగిపోతున్న ఈ రోజుల్లో యిలాంటి కొత్తవార్ని పరిచయం చేస్తున్న ఘనత ప్రతిభామూవీస్ వారికి దక్కుతోంది!

వున్నారు. కథ మాటలను విశ్వప్రసాద్, సంగీతాన్ని సత్యం, ఛాయను వి.యస్.ఆర్. స్వామి, కళను రామలింగం, కూర్పును గోపాలరావు, నిర్మాణ నిర్వహణని పి. శ్రీనివాసరావు నిర్వర్తించే యీ 'సోషియో క్రియేషన్స్'ని నిర్మాత గబ్బిట వెంకటరావు తరపున పి. వి. కె. దుర్గాప్రసాదరావు సమర్పిస్తున్నారు.

శ్రీకృష్ణ సత్య

ప్రముఖ దర్శకుడు కె. వి. రెడ్డి; నట రత్న ఎన్టీ రామారావు, ప్రపంచ ప్రఖ్యాతి బడసిన మార్కస్‌బారట్లేగార్ల కృషి ఫలితంగా ఆవిర్భవించిన మహోత్తర దృశ్య కావ్యమే 'శ్రీకృష్ణ సత్య.'

అనన్య ప్రతిభావంతుడు ఎన్టీఆర్ అని ప్రేక్షకులకు బాగా తెలుసు. కె. వి. రెడ్డి గారి శక్తి సామర్థ్యాలను గూర్చి అంతకన్నా బాగా తెలును. ఒక వుత్తమ నటుడు, ఒక వుత్తమ దర్శకుడు తమ అనన్య ప్రతిభా సంపత్తిని సద్వినియోగపరచి 'శ్రీకృష్ణ సత్య' చిత్రాన్ని తర తరాలకు, యుగ యుగాలకు సవాలుచేసే విధంగా సృష్టించారంటే అతిశయోక్తి కాదు.

రామ, రావణ, క్రిష్ణ పాత్రలను ఒకే చిత్రంలో ఒక నటుడు నటించడమంటే మాటలా? మూడు పాత్రలకీ వున్న విభిన్న స్వరూప స్వభావాల్ని ఎన్టీ రామారావు మనోజ్ఞంగా, మనోహరంగా పోషించారు. ప్రేక్షకులు వేయి కండ్లతో ఎదురు చూస్తున్నందుకు, పదింతలు సంతృప్తిని, సంతోషాన్ని యీ చిత్రం అందిస్తుంది. తెలుగు చిత్ర చరిత్రలో 'శ్రీకృష్ణ సత్య' ఒక మైలురాయిగా నిలబడి తీరుతుంది.

ఆర్. కె. బ్రదర్స్ సమర్పిస్తున్న 'శ్రీకృష్ణ సత్య' ఈస్ట్‌మన్ కలర్ చిత్రానికి స్వర్గీయ పింగళి సంభాషణలను పెండ్యాల సంగీతాన్ని, గోఖలే శిల్పాన్ని నిర్వహించారు. ఇతర ముఖ్య పాత్రలను ఎస్వీ

రంగారావు, కాంతారావు, పద్మనాభం, జయ లలిత, దేవిక ధరించారు. ఈ చిత్రం విజయ పిక్చర్స్ ద్వారా విడుదలవుతుంది.

శ్రీరాముడిగా శోభన్

కైకేయిగా జమున

శ్రీరామచంద్రుడిగా శోభన్ బాబు,

సినిమా

లంకేశ్వరుడిగా ఎస్వీరంగారావు, సీతగా చంద్రకళ, కైకేయిగా జమున నటిస్తున్న 'సంపూర్ణ రామాయణము' చిత్రంలోని సహాయ పాత్రలను గుమ్మడి, నాగయ్య, సత్యనారాయణ, చంద్రమోహన్, నాగ రాజు, తంబి, మిక్కిలినేని, పి. రామ కృష్ణ, మాధవపెద్ది, ముక్కామల, ధూళిపాళ, అర్జా జనార్దనరావు, జగ్గారావులు ధరిస్తున్నారు, స్త్రీ పాత్రలను కృష్ణకుమారి, హేమలత, శ్రీరంజని, ఛాయాదేవి, ఋష్యేంద్రమణి, నీలారాణి పోషిస్తున్నారు. లక్ష్మీ ఫిలింస్ విడుదల.

డిశంబరు నెల తారలు

చుక్కల్లో చంద్రుడు జగ్గయ్య

ఇదే నా మొదటి పుట్టిన రోజు – లక్ష్మి

డిసెంబరు నెలలో పుట్టిన తారలు ఎవరెవరో మీరు చెప్పుకోగలరా?.. కుక్కవ మంది ఉన్నారు గనుక, ఒక్కసారిగా మీరు అందర్నీ లెక్కించి చెప్పటం కష్టం. అందు కని నేనే చెప్పేస్తున్నాను. ఆ తారలు: సావిత్రి, జానకి, చంద్రకళ, లక్ష్మి, రాజశ్రీ, గీతాంజలి, అనిత.

సావిత్రి 6, రాజశ్రీ 7, అనిత 8, జానకి 12, లక్ష్మి 13, గీతాంజలి 24, చంద్ర కళ 25 పుట్టారు. ఈ చుక్కల మధ్య చంద్రుడు ఎవరో తెలుసా?..శ్రీ జగ్గయ్య. ఆయన 31న జన్మించారు



ఈ చుక్కల్లో ఒకచుక్క చంద్ర కళ తన పుట్టిన రోజు గురించి ఏమంటుందో వినండి: నాపుట్టిన రోజు ఆహ్వానాలు అచ్చు వేయించి హడావిడిచెయ్యను.

ఆరోజు సాయంత్రం నాస్నేహితుల్ని ఫామిలీ ఫ్రెండ్స్‌ని మాత్రమే పిలిచి ఇంట్లో పార్టీ ఎరేంజిచేస్తాను. ఆరోజుమా యింట్లో నన్ను ఎవరూ పల్లెత్తు మాట కూడా అనటానికి వీల్లేదు. ఇంట్లో ఏ పని ఉన్నా చెయ్యనన్న మాట! అవాళ నాదే మా యింట్లో అధికారం.

నేను పరిశ్రమకు వచ్చిందగ్గర్నుంచీ— అదృష్టవశాత్తూ ఇంతవరకు నా పుట్టిన రోజున ఏచిత్రం షూటింగ్‌లోనూ పాల్గొన లేదు. కానీ, ఈసారి మాత్రం ఊళ్లో ఉండటం లేదు. శ్రీ బాపు దర్శకత్వంలో తయా రవుతున్న 'సంపూర్ణ రామాయణం' అవుట్ డోర్ షూటింగ్‌కి రాజమండ్రికి సమీపాన గల రంపచోడవరం వెళుతున్నాను. బాపుగారు, రమణగారు, అక్కడ నా బర్త్‌డే ఎరేంజు చేస్తామన్నారు.

నా బర్త్‌డే నిజంగా వరల్డ్‌కే బర్త్‌డే! ప్రపంచమంతా ఎంతో ఉత్సాహంగా వేడుకలు జరుపుకునే క్రిస్మస్—డే! కలర్ ఫుల్ డే!!

ఇదే మొదటిదా?

ఈ చుక్కల్లో, మరొక చుక్క—లక్ష్మి తన పుట్టిన రోజు పండుగను ఈనెల 13న స్థానిక ఎగ్మూర్‌లో గల హోటల్ ఇంపీరి యల్ లాన్స్‌లో చేసుకున్నది. మద్రాసులో వున్న అన్నిభాషల సినిమా పత్రికా ప్రతి నిధులంతా దాదాపు వచ్చారు.

టీ పార్టీ ముగిసిన అనంతరం ఆమె దగ్గరికి వెళ్లి— నేను వెళుతున్నాననీ చెప్పే ముందు— ఇది మీకు ఎన్నో పుట్టిన రోజు! అని అడిగాను. అందుకు లక్ష్మి నవ్వుతూ ఇది మీ అందర్నీ పిలిచి చేసుకుంటున్న పుట్టిన రోజు గనుక— ఇదే నా మొదటి పుట్టిన రోజు. దిసీజు మై ఫస్ట్ బర్త్‌డే!! అన్నది, జోక్‌గా. అంటే తారల వయసు అడగకూడదనా? లేక, ఎప్పటికప్పుడు తారలు తమ వయసును తెలియనివ్వకుండా జాగ్రత్త పడుతూ ఉంటారనా? ఏమో, ఏదైనా కావచ్చు!

మోహన్‌కుమార్

ఉత్తమ గాయనిగా ఎస్. జానకి

మనకున్న ఉత్తమ గాయనీమణుల్లో ఎస్. జానకి ఒకరు. ఈమె పాడిన 'సింగార వేలనే దేవా' పాట యావద్భార తంలో బహుళ ప్రజాదరణ పొందింది. వివిధ భాషల్లో యీమె సుమారు 3,500 పాటలుపాడి, ఆయా భాషా ప్రముఖుల ప్రశంశలను అందుకుంది. ఈమెను గాయ నిగా పరిచయం చేసిన ఘనత ఏ. వి. ఎం. సంస్థకి దక్కుతుంది. జానకికి 1970లో మూడు అవార్డులు రావడం ఒక విశేషం. కేరళ ప్రభుత్వ అవార్డును అచ్యుతమీనన్, తమిళ ప్రభుత్వ అవార్డును కరుణానిధి అందచేశారు. మద్రాస్ ఫిలిం ఫ్యాన్స్ అసోసియేషన్ ఎస్. జానకిని 1970 సంవత్సరపు ఉత్తమ గాయనిగా ఎన్నుకుని సత్కరించారు.

లక్ష్మి పుట్టిన రోజు విందు!

'సుపుత్రుడు' కథానాయిక లక్ష్మికి పెండ్లి అయిన తర్వాత, గతం కన్నా చిత్రాల్లో నటించే అవకాశాలు వస్తున్నాయి. ఒక బిడ్డకి తల్లి అయిన తర్వాత లక్ష్మి మరింత అందంగా కనిపిస్తూవుంది. ఆమె భర్త భాస్కర్. 'ఆయన అంగీకారంతోనే మళ్లీ నటించడానికి పునప్రక్రమించాను,' అంది లక్ష్మి యిటీవల ఆమె యిచ్చిన తేనీటివిందు సందర్భంలో.

'మీ పుట్టిన రోజా' అని అడిగాను. 'అవుననుకోండి. కానీ మిమ్మల్ని ఆహ్వా నించింది పరస్పరం కుశలం విచారించడానికి మాత్రమేనండీ' అని లక్ష్మి జవాబిచ్చింది. డిసెంబరు 13న హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన తేనీటి విందుకి ఆంగ్ల తమిళ, ఆంధ్ర సినిమా జర్నలిస్టులందరూ వచ్చారు.

—శ్రీనివాస్

...and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty, Madras-1 and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada-3



ఫిజీ దీవులనించి ఇంగ్లండ్ వచ్చిన ఈ అమ్మాయిపేరు స్నేసిప్. ఇంగ్లండ్‌లో క్రిస్మస్‌పండ
గను జరుపుకొనే తీరు ఈమెకి చాలా నిరుత్సాహాన్ని కల్గించిందట. ఫిజీదీవులలో క్రిస్మస్ నాడు కని
పించే ఉత్సాహం, ఆనందం ఇంగ్లండ్‌లో లేనేలేవు అంటుంది ఈమె. ఈ క్రిస్మస్‌కి తనకి తెలిసిన
వారందరి యిళ్లకీ వెళ్లి శుభాకాంక్షలు తెలియజేయడమే కాకుండా ఇంగ్లీషువారిని మా ఫిజ...

ANDHRA SACHITRA VARA PATRIKA

